
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:207 హైదరాబాద్, బుధవారం, 19 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసుల ముందంజ: సీఎం రేవంత్

హైదరాబాద్: సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన 'షీల్డ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడారు.

"తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారు. ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి.. మన సొమ్ము దొంగిలిస్తున్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలి " అని అన్నారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. "సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది" అని మంత్రి అన్నారు.



14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. "సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం" అని వివరించారు.

## నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ గా జ్ఞానేశ్ కుమార్ నియామకం రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, భారత నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ కుమార్ నియమితు లయ్యారు ఎన్నికల కమిషనర్ ఈసీ, గా వివేక్ జోషిని ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని త్రిసభ్య సెలక్షన్ కమిటీ ఖరారు చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఈసీ, ఎన్నికల కమిషనర్ ఈసీ, పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఈ నోటిఫికేషన్లలో వెల్లడించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ప్రతిపాదించిన ఐదుగురు అభ్యర్థుల జాబితాలో జ్ఞానేశ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఎంపిక చేశారు.

దీంతో సెలక్షన్ కమిటీ ఖరారు చేసిన నూతన సీఈసీని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం సోమవారం రాత్రి భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.

19న జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఈ పదవిలో 2029 జనవరి 26 దాకా కొనసాగుతారు.

జ్ఞానేశ కుమార్ కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈయన 2024 మార్చిలో ఎన్నికల కమిషనర్ ఈసీ,గా నియమితులయ్యారు. కొత్త సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పర్యవేక్షణలోనే బిహార్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జ్ఞానేశ్ కుమార్ కేంద్ర హోంశాఖలో పని చేస్తున్న సమయంలో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లు రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

## బీసీల జనాభా ఎందుకు తగ్గిందో రేవంత్ చెప్పాలి: ఈటల రాజేందర్

%హైదరాబాద్: రాష్ట్రాల వారీగా కులగణనకు భాజపా అనుకూలమని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా ఎందుకు తగ్గిందో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఈటల మీడియాతో మాట్లాడారు.



''కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగానే నిధులు ఇచ్చింది. రామగుండం ఎరువుల పరిశ్రమకు రూ.6,300 కోట్లు మంజూరు చేసింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తోంది. మేడిన్ ఇండియాకు ప్రాధాన్యం ఇస్తోంది. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రూ.వేలకోట్ల రుణాలు మంజూరు చేస్తోంది. బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయొచ్చు కదా?ప్రజలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమ పెట్టొచ్చు కదా?" అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

## కృష్ణాజలాలను ఏపీ అక్రమంగా తరలిస్తోంది.. కేంద్రం అడ్డుకోవాలి: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని.. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ.4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ.6వేల కోట్లు ఇవ్వాలని కోరారు.

కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్.. పాలమూరు – రంగారెడ్డి, సమ్మక్క–సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ హైకోర్టులో న్యాయవాదికి గుండెపోటు

%హైదరాబాద్, ఫిబ్రవరి 18: తెలంగాణ హైకోర్టులో విషాదం నెలకొంది. హైకోర్టులో సీనియర్ న్యాయవాది వేణుగోపాల్‌రావు గుండెపోటుకు గురయ్యారు. హైకోర్టులో కేసును వాదిస్తున్న సమయంలో న్యాయవాది ఒక్కసారిగా కుప్పకూలారు. వెంటనే ఆస్పత్రికి తరలించే లోపే మార్గ మధ్యలోనే వేణుగోపాల్ రావు మృతి చెందారు. న్యాయవాది మృతికి సంతాపంగా హైకోర్టులో అన్ని బెంచ్‌లలో జడ్జిలు విచారణను నిలిపివేశారు. అన్ని కోర్టులో విచారణలు రేపటికి వాయిదా వేశారు న్యాయమూర్తులు.



హైకోర్టులో ఈరోజు (మంగళవారం) మధ్యాహ్నం లంచ్ విరామం తర్వాత ఓ కేసు విషయంలో వేణుగోపాల్ తన వాదనలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాదనలు వినిపిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే స్పందించిన తోటి న్యాయవాదులు సీపీఆర్ చేసినప్పటికీ కూడా లాయర్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. దీంతో ఆయనను స్థానిక ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించగా మార్గ మధ్యలోనే వేణుగోపాల్ రావు ప్రాణాలు కోల్పోయారు. కేసు వాదిస్తూ పడిపోయిన సమయంలో కళ్లు తిరిగి పడిపోయారని అంతా భావించారు. వెంటనే ఆస్పత్రిక తరలించగా గుండెపోటుతో న్యాయవాది మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. న్యాయవాది మృతి పట్ల న్యాయమూర్తులు విచారం వ్యక్తం చేస్తూ అన్ని విచారణలను వాయిదా వేశారు. సీనియర్ న్యాయవాది మృతితో తోటి లాయర్లు ఆవేదన వ్యక్తం చేశారు.




## అంకుర సంస్థల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందం

హైదరాబాద్: అంకుర సంస్థల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్‌తో టీహబ్ ఎంవోయూ కుదుర్చుకుంది. ఏఐ, అగ్రిటెక్, ఐటీ, హెల్త్‌కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పరం సహకరించుకునేలా ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా రాష్ట్రానికి చెందిన స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో, బ్రెజిల్‌కు చెందిన స్టార్టప్‌లకు హైదరాబాద్‌లో అవకాశాలు లభించనున్నాయి.

## ఆ ఆరోపణల్ని నిరూపిస్తే రాజీనామా చేస్తా: భాజపా ఎమ్మెల్యేలకు దీదీ సవాల్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌అసెంబ్లీ వేదికగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ భాజపా ఎమ్మెల్యేలకు సవాల్ విసిరారు. బంగ్లాదేశ్ ఛాందసవాదులతో తనకు సంబంధం ఉందని నిరూపిస్తే.. తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. బంగ్లాదేశ్ ఛాందసవాదులతో చేతులు కలిపారంటూ భాజపా ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో దీదీ మాట్లాడుతూ.. భాజపా తీరుపై విరుచుకుపడ్డారు.

"అసెంబ్లీలో మాట్లాడటానికి అనుమతించడంలేదని భాజపా ఎమ్మెల్యేలు దుష్ప్రచారం చేస్తున్నారు. విద్వేషాలను వ్యాప్తి చేయడానికి, ప్రజల్ని విభజించడానికి వారికి వాక్ స్వాతంత్ర్యం అనుమతించదు. భాజపా మతాన్ని తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోంది. నేను జాతీయ భద్రత లేదా విదేశాంగ విధానం వంటి అంశాల జోలికి వెళ్లను.. కానీ, అమెరికా నుంచి అక్రమవలసదారుల్ని గొలుసులతో బంధించి వెనక్కి పంపించడం సిగ్గుచేటు.

# బలప్రదర్శనకు జనసేన...



కాకినాడ, ఫిబ్రవరి 18 : జనసేన ఆవిర్భావ వేడుకలు పిఠాపురంలో జరగనున్నాయి. మార్చి 14న పెద్ద ఎత్తున ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్దమవుతున్నారు. ఈ సంధర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా జనసేన అధినాయకత్వం ప్రణాళిక రూపొందించింది. ఎన్నికల్లో విజయం తర్వాత నిర్వహించనున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇంతకు ఈ సభ బలనిరూపణ కోసమా? వాస్తవంగా ఆవిర్భావ సభనే అంటూ రాజకీయ విశ్లేషకులు పెద్ద స్థాయిలో చర్చ సాగిస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంలో జనసేన కీలకంగా వ్యవహరించిందన్నది బహిరంగ రహస్యమే. వెంటిలేటర్ పై ఉన్న టీడీపీకి బీజేపీతో జతచేయించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఊపిరి అందించారని పలువురి అభిప్రాయం. ఇదే మాటను పలుమార్లు టీడీపీ అధినేత చంద్రబాబు కూడా చెప్పకనే చెప్పారు. అయితే కూటమి ఏకంగా 164 సీట్లలో విజయఢంకా మోగించింది. ఆ తర్వాత సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ లు భాధ్యతలు చేపట్టారు. ఈ ప్రభుత్వం ఇప్పటికే 8 నెలల పాలనా కాలాన్ని పూర్తి చేసుకుంది.అయితే ప్రభుత్వం వరకు ఓకే గానీ, కూటమిలోని పార్టీలు మాత్రం ఎవరి బలాన్ని వారు పెంచుకొనే పనిలో పడ్డారని చెప్పవచ్చు. ఇటీవల టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించగా, ఊహించని స్థాయిలో కోటికి పైగా సభ్యత్వ నమోదు సాగింది. అలాగే వైసీపీ నుండి వచ్చిన పలువురు నాయకులకు టీడీపీ వెల్ కమ్ చెప్పింది. పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ఏమాత్రం వెనక్కు తగ్గినా ఊరుకొనే ప్రసక్తే లేదని ఇప్పటికే పలుమార్లు తమ ఎమ్మెల్యేలకు చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు. మొత్తం మీద టీడీపీని మరింత బలోపేతం చేసేలా ఓ వైపు చంద్రబాబు, మరోవైపు నారా లోకేష్ తమ రాజకీయ పావులు కదుపుతున్నారు.ఇక కూటమిలో రెండో పార్టీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీ జనసేన. ఇప్పటి వరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ పాలనా పరమైన అంశాలపై దృష్టి సారించారు. అలాగే జనసేనలో నెంబర్ ? 2 గా గల నాదెండ్ల మనోహర్ కూడా మంత్రి వర్గంలో ఉండడంతో పార్టీ క్యాడర్ కు అంతగా అందుబాటులో లేరని ప్రచారం. మరో జనసేన కీలక నేత, పవన్ సోదరుడు నాగబాబు పార్టీ వ్యవహారాలను చూస్తూ వస్తున్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో పార్టీలో చేరికల నేపథ్యంలో నాగబాబు హాజరై, పార్టీలోకి వారిని సాదరంగా స్వాగతించారు. ఈ దశలోనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మరికొందరు నేతలకు జనసేన కూడా స్వాగతం పలికింది. ఓ వైపు కోటికి పైగా సభ్యత్వ నమోదు పూర్తి చేసుకొని టీడీపీ క్యాడర్ హుషారుగా ఉండగా, ప్రస్తుతం జనసేన బలాన్ని కూడా పెంచుకోవాలన్న లక్ష్యం పార్టీ అగ్ర నాయకత్వంలో కనిపిస్తోంది.ఈ సందర్భంగానే పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో మార్చి 14న పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పవన్ సిద్దమయ్యారు. ఎన్నికల్లో తమ పార్టీ వందశాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందుకున్న తర్వాత నిర్వహిస్తున్న తొలి పార్టీ సమావేశం ఇది. ఈ భారీ బహిరంగ సభ ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసుకొనేలా పవన్ ప్లాన్ చేసినట్లు టాక్ నడుస్తోంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఇప్పటి నుండే ఆయా జిల్లాల పార్టీ నాయకులకు తగు సూచనలు చేసినట్లు సమాచారం.ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసి, మళ్ళీ యావత్ దేశం దృష్టి ఆకర్షించేలా చేయాలన్నది పవన్ అభిమతమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా విస్తృతం చేసి, పార్టీ క్యాడర్ కు ఇప్పటి నుండి అందుబాటులో ఉండాలని పవన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికల సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా జనసేనకు ప్రతి గ్రామంలో క్యాడర్ ఉండాలన్నది పవన్ అభిమతమట. మొత్తం మీద పిఠాపురం జనసేన ఆవిర్భావ సభ.. బల నిరూపణ సభ కానుందని రాజకీయ విశ్లేషకుల మధ్య తీవ్రస్థాయిలో చర్చ సాగుతోంది.

# టీడీపీ టార్గెట్ లో మరో ఇద్దరు వైసీపీ నేతలు

విజయవాడ, ఫిబ్రవరి 18, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఎనిమిది నెలల తర్వాత వైసీపీ కీలక నేతల అరెస్ట్ లు ప్రారంభమయ్యాయి. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ఒక మర్డర్ కేసులో జైలుకు పంపారు. అదే సమయంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సయితం నెల్లూరు జైలు లో కొద్ది రోజులు ఉండి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో తర్వాత గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిని అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జోరుగా జరుగుతుంది. కొడాలి నాని ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని అంటున్నారు. తాజాగా మరో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేరు కూడా అదే స్థాయిలో వినపడుతుండటం విశేషం.వెల్లంపల్లి శ్రీనివాస్ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేసి కూటమి ప్రభుత్వం ఆగ్రహానికి గురయ్యారు. దీంతో పాటు ఆయనపై అనేక కేసులు నమోదు కావడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిసింది. మంత్రిగా ఉన్న సమయంలోనూ, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుర్గగుడి లో జరిగిన అవినీతిపై అనేక ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించిన ఫిర్యాదుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే వెల్లంపల్లి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసే అవకాశముంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించడంలో ఒక బృందం బిజీగా ఉందని చెబుతున్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ పై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సిద్ధం చేస్తున్నారు.వెల్లంపల్లి శ్రీనివాస్ అనేక పార్టీలు మారారు. తొలుత ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009 లో ఆయన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలిచారు. అనంతరం కాంగ్రెస్ లో ప్రజారాజ్యం విలీనం చేయడంతో వెల్లంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరిపోయారు. తర్వాత బీజేపీలో చేరారు. అనంతరం వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత జగన్ కేబినెట్ లో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన వెల్లంపల్లి శ్రీనివాస్ అధికారంలోకి రాగానే పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేశారు. పవన్ కల్యాణ్ పై వ్యక్తిగతంగా విమర్శలకు దిగడంతో జనసైనికుల ఆగ్రహానికి గురయ్యారు. జగన్ ప్రాపకం సంపాదించడం కోసమే వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ రకమైన వ్యాఖ్యలు చేశారన్న టాక్ ఉంది.గన్నవరం తర్వాత గుడివాడ.. ఆ తర్వాత విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ను ప్రభుత్వం టార్గెట్ చేస్తుందన్న ప్రచారం ఉంది. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంత్రి హోదాలో కనకదుర్గ దేవాలయంలో పాల్పడిన అవకతవకలు ఆయనకు ఉచ్చు బిగియనున్నాయి. టిక్కెట్ల విషయంలోనూ, చీరల అమ్మకాల్లోనూ అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వెల్లంపల్లి శ్రీనివాస్ పై వరసగా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయని బెజవాడలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దీనిని ప్రచారంగా మాత్రమే కొట్టిపారేయాల్సిన అవసరం లేదని, త్వరలోనే మరికొందరు నేతలు జైలు పాలు కాక తప్పదన్న టీడీపీ నేతల హెచ్చరికలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

# హామీల అమలు కోసం క్యాలెండర్

విజయవాడ, ఫిబ్రవరి 18, ( ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. వరసగా హామీలను అమలు చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఇక సూపర్ సిక్స్ హామీల అమలు నెలకొకటి అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి పెరిగింది. కేవలం రాజధాని నిర్మాణాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, తమ గోడును పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక నేతల వద్ద కూడా ప్రజలు ఇదేరకమైన అభిప్రాయాన్ని వెళ్ల గక్కుతుండటంతో ఇక వరసగా హామీలు అమలు చేయాలని నిర్ణయించారు.ముందుగా మార్చి నెల నుంచి అంటే ఉగాది నాటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో అనుసరించే పద్ధతులను అధ్యయనం చేసి వచ్చిన మంత్రుల కమిటీ కూడా ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే జిల్లాల వరకే ఉచిత బస్సు ప్రయాణాన్ని పరిమితం చేస్తే పెద్దగా భారం పడదని నివేదికలో పేర్కొనడంతో ఆ దిశగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉగాది రోజు చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నా వారికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం మొదలయ్యే అవకాశాలున్నాయి. అయితే లబ్దిదారుల ఎంపిక ఏ విధంగా ఉండాలన్న దానిపై కూడా ఇప్పటికే క్లారిటీకి వచ్చారు. ఆధార్ కార్డుతో పాటు తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్న వారికి ఈ పథకం అమలు చేయనున్నారని తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన లబ్దిదారుల జాబితాను తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ఎంత మంది ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పడంతో అది మరింత భారం కాకుండా కొన్ని నిబంధనలు రూపొందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.. ఈ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి పార్టీల మ్యానిఫెస్టోలో కూడా పెట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం తరహాలోనే మూడు విడతలుగా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. తొలి విడత నిధులను మే నెలలో ఇచ్చేందుకు అవసరమయిన నిధులను సిద్ధంచేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. దీంతో వరసగా మార్చి, ఏప్రిల్ మే నెలల్లో తాము ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుంది. బడ్జెట్ లో కూడా వీటికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయి.

## పేరుపాలెం బీచ్ లో యువకుడి ఆత్మహత్య

నర్సాపురం ఆన్లైన్ బెట్టింగ్ లో సర్వం కోల్పోయి. ఒక యువకుడు సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో చోటుచేసుకుంది. కొవ్వూరు రూరల్ మండలం వాడపల్లి గ్రామము బంగారు పేటకు చెందిన యర్రంశెట్టి సతీష్ (35) ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ముందుగానే సెల్ఫీ వీడియో రికార్డింగ్ చేసి తన స్నేహితులకు పంపి పేరుపాలెం బీచ్ లో ఆత్మహత్య చేసుకున్నాడు.

# భారత శక్తి

VOICE OF INDIAN

## ఆర్టిఫిషియల్ సన్ సాధ్యమేనా

టెక్నాలజీ పరంగా భారత్ అగ్రదేశాలకు పోటీగా నిలబడింది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే, అంతర్జాతీయ సహకార కార్యక్రమాల్లో భారత్ భాగస్వామ్యం కోసం అగ్రదేశాలన్నీ ఎదురుచూస్తున్నాయి. అందుకే, అమెరికాలో కొత్త ప్రెసిడెంట్ వచ్చీ రాగానే భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి ఆహ్వానం పలికారు. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇన్విటేషన్‌తో.. అమెరికా వయా ఫ్రాన్స్ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకున్న భారత్ ప్రధాని? ఫ్రాన్స్‌లో ఒక చారిత్రక కార్యక్రమాన్ని కూడా సందర్శించారు. అదే ఇప్పుడు దేశవ్యాప్తంగా కీలకమైన అంశాన్ని చర్చకు పెట్టింది.ఈ జర్నీలో మోడీ ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి.. దక్షిణ ఫ్రాన్స్‌లోని అంతర్జాతీయ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్-ఐటీఈఆర్ ప్రాజెక్టును సందర్శించారు. "ది వే" అని పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.. భూమిపైన 'మినీ సూర్యుణ్ని' సృష్టిస్తున్నారు. అవును, నిజం. అంతరిక్షంలో భగ భగ మండే సూర్యుడి శక్తి లాంటి అత్యున్నత శక్తిని ఇక్కడ సృష్టిస్తున్నారు. న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియ ద్వారా పారిశ్రామిక స్థాయిలో న్యూక్లియర్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. అందుకే, ఈ ప్రాజెక్ట్‌తో.. భూమిపై మొట్టమొదటి "మినీ సన్" అభివృద్ధి జరుగుతోందనేది ఆసక్తిని రేపుతోంది. ఈ ప్రదేశాన్ని ప్రధాని మోడీ సందర్శించిన తర్వాత ఈ 'కృత్రిమ మినీ సూర్యుడి'పై మరింత చర్చ జరుగుతోంది.నిజానికి, సూర్యుడు, నక్షత్రాలకు శక్తినిచ్చే న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని ఉపయోగించడమే ఐటీఈఆర్ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా స్థిరమైన, కార్బన్-ఉద్గారరహిత క్లీన్ ఎనర్జీని సృష్టించాలని ఎంతో కాలంగా ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, ఫ్రాన్స్ నేలపై తలపెట్టిన ఈ ప్రపంచ ప్రాజెక్ట్‌లో భారత్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ భారీ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చులో 10% వాటా.. అంటే, రూ.17 వేల 500 కోట్లు భారతదేశం ఖర్చు చేస్తోంది. ఇది మాత్రమే కాదు.. ఈ ప్రత్యేకమైన రియాక్టర్‌లోని అతిపెద్ద భాగమైన రిఫ్రిజిరేటర్‌ను కూడా భారతదేశమే అందిస్తోంది. అంటే, ఈ ప్రాజెక్ట్‌లోని కీలక, ప్రధాన మిషిన్‌పై 'మేడ్ ఇన్ ఇండియా' స్టాంప్ కనిపిస్తుంది.

ఈ ఐటీఈఆర్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని కాడరాచే ప్రాంతంలో నిర్మాణ స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ ద్వారా మొదటి ప్లాస్మాను సృష్టించాలని భావిస్తున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యి, పనిచేయడం ప్రారంభించగానే..ఐటీఈఆర్ దాని ఫ్యూజన్ ప్రతిచర్యను మొదలుపెట్టడానికి, ఎక్కువ ఎనర్జీని ఉత్పత్తి చేసే మొదటి భారీ-స్థాయి ఫ్యూజన్ రియాక్టర్ కావాల్సి ఉంది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద టోకామాక్ అనే అయస్కాంత ఫ్యూజన్ పరికరాన్ని అసెంబుల్ చేయడంతో సహా, మండుతున్న ప్లాస్మాను సృష్టించి, దాన్ని నియంత్రించి, చివరికి 500 మెగా వాట్ల న్యూక్లియర్ ఫ్యూజన్ శక్తిని ఉత్పత్తి చేసే అయస్కాంత ఫ్యూజన్ పరికరం పని ఇప్పటికే పూర్తయ్యింది.దాదాపు 200 మంది భారతీయ శాస్త్రవేత్తలు, సహచరులు ప్రముఖ పరిశ్రమలఐటీఈఆర్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నాయి. 1985లోనే ఈ అంతర్జాతీయ ఉమ్మడి ప్రయోగం అనే ఆలోచన మొదలయ్యిందిప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఐటీఈఆర్ ప్రాజెక్ట్ 2034లో శాస్త్రీయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. అలాగే, 2036లో డ్యూటెరియం ప్లాస్మాలపై, పూర్తి అయస్కాంత శక్తితో పని మొదలౌతుందని అనుకుంటున్నారు. నిజానికి, ఈ ప్రాజెక్ట్ అసలు ప్లాన్‌తో పోలిస్తే ఇది మూడు సంవత్సరాల ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ, దీని సంబంధిత ఫ్యూజన్ ఇంధనం డ్యూటెరియం-ట్రిటియంతో ఆపరేషన్ 2039లో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే, భారత్, ఫ్రాన్స్‌లు అధునాతన అణు రియాక్టర్లపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక అణు సాంకేతికతపై ఇండో-ఫ్రెంచ్ సహకారానికి పెద్ద ప్రోత్సాహకంగా, ప్రధాని మోడీ తాజా పర్యటనలో సంతకం చేసిన మూడు అణు ఒప్పందాలలో ఇది ఒకటి. ఇందులో భాగంగా.. రెండు దేశాలు సంయుక్తంగా కొత్త తరం అధునాతన అణు రియాక్టర్లను అభివృద్ధి చేయడానికి అంగీకరించాయి.ప్రపంచానికి అపరిమితమైన క్లీన్ ఎనర్జీ సరఫరాను అందించడానికి ఈ ప్రాజెక్ట్ ప్రయత్నిస్తుంది. దీని మొత్తం ఖర్చు దాదాపు 22 బిలియన్ యూరోలకు పైగా ఉంటుంది. అయితే, ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత భారత్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని 100% పొందునుంది. నిజానికి, ఈ ప్రాజెక్ట్.. భారత్ పాల్గొంటున్న అత్యంత ఖరీదైన మెగా-సైన్స్ ప్రాజెక్ట్. అలాగే, ప్రపంచవ్యాప్తంగా, ఐటీఈఆర్ అనేది భూమిపైన 21వ శతాబ్దంలో చేపట్టబోయే అత్యంత ఖరీదైన సైన్స్ ప్రాజెక్ట్‌గా కూడా గుర్తింపు పొందింది. ఇంత భారీ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన రియాక్టర్‌ను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద రిఫ్రిజిరేటర్‌ను భారత్ తయారుచేయడం గర్వించాల్సిన అంశం.ఈ రిఫ్రిజిరేటర్‌ను గుజరాత్‌లోని లార్సెన్ ఙ టూబ్రో రూపొందించింది. దీని బరువు ఏకంగా 3 వేల 800 టన్నులకు పైగా ఉంటుంది. అంటే, కుతుబ్ మినార్ ఎత్తులో దాదాపు సగం అనమాట. కాగా, ఈ భారీ ప్రాజెక్ట్ కోసం, భారతదేశం "ఇన్-కన్డ్" మెటీరియల్‌ను కూడా అందించింది. ఇక, ఈ మొత్తం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయంలో 45% యూరోపియన్ యూనియన్ భరిస్తుండగా.. మిగిలిన సభ్య దేశాలు 9.1% ఖర్చును పంచుకుంటున్నాయి. అలాగే, 45 కి పైగా దేశాల నుండి పది లక్షలకు పైగా విభిన్న భాగాలను సేకరిస్తున్నారు.ఒకటి కేంద్రక విచ్ఛిత్తి.. మరొకటి, కేంద్రక సంలీనం. కేంద్రక విచ్ఛిత్తి అంటే ఒక అణువును రెండుగా విడగొట్టడం. న్యూక్లియర్ ఫ్యూజన్ అంటే రెండు అణువులను కలిపి ఒక అణువును తయారు చేయడం. ఈ రెండు పద్ధతుల్లోనూ అమితమైన శక్తి విడుదలౌతుంది. ఈ ప్రక్రియ ప్రకృతి సిద్ధంగా కూడా జరుగుతుంది.

## జాతీయ రహదారి విస్తరణ పనులు గంటలకొద్ది ట్రాఫిక్ జాములు

సంగారెడ్డి ఫిబ్రవరి 18

సంగారెడ్డి జిల్లా మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు ఉన్న ముంబయి నేషనల్ హైవే 165 నంబర్ రోడ్డును 30 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రుద్రారంలో వంద ఫీట్ల నేషనల్ హైవే విస్తరణ కోసం కాంట్రాక్టర్లు లు కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిగా పనులు చేపడుతున్నారు. పాత హైవే రోడ్డును తవ్వడం, ట్రాఫిక్ ను మళ్లించే చర్యలను అధికారులు చేపట్టకపోవడంతో వందలాది వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం సాయంత్రం సంగారెడ్డి నుంచి పటాన్ చెరు వైపు వెళ్లే ప్రధాన రహదారిపై కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. గంటల తరబడి వాహనాలు రాత్రి వరకు నిలిచిపోయాయి. కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి హైదరాబాద్ కు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. హైదరాబాద్ లోని ఆస్పత్రులకు వెళ్లాల్సిన అంబులెన్స్ లు సైతం చిక్కుకుపోయాయి.

## అనాధాశ్రమంలో అగ్ని ప్రమాదం ఆరుగురికి గాయాలు

గన్నవరం ఫిబ్రవరి 18

గన్నవరంలోని లిటిల్ లైట్స్ అనాధాశ్రమంలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఘటనలో ఆరుగురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. వారిని 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనాధాశ్రమంలో 140 మంది విద్యార్థులు వున్నారు. రాత్రివేళ ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దాంతో విద్యార్దులు భయంతో పరుగులు పెట్టారు. ఆరుగురు విద్యార్థులు ఆశ్రమంలోనే ఉండిపోవడంతో స్థానికులు తలుపులు పగలగొట్టి బయటికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేసారు.

## భాకరాపేట పోలీసు స్టేషన్ ముందు మంచు మనోజ్ బైఠాయింపు

తిరుపతి ఫిబ్రవరి 18

తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పోలీస్ స్టేషన్ కు సోమవారం రాత్రి నటుడు మంచు మనోజ్ వెళ్లారు. రాత్రి 11.15 గంటల సమయంలో వచ్చి ఆయన అర్ధరాత్రి వరకు అక్కడే బైఠాయించారు. తాను తన సిబ్బందితో కనుమ రహదారిలోని లేక్ వ్యాలీ రెస్టారెంట్లో బసచేయగా పోలీసులు తమ సిబ్బందిని ఇక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారని, తాము మంచు మనోజ్తో ఉన్నామని చెప్పగా పోలీసులు స్టేషన్కు పిలిచారన్నారు. తాను స్టేషన్కు వచ్చేసరికి ఎస్సై లేరని విమర్శించారు. ఎక్కడికెళ్లినా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారంటూ అక్కడే బైఠాయించారు. అనంతరం సీఐ ఇమ్రాన్ భాషాతో ఫోన్లో మాట్లాడారు. తాను ఎంబీయూ విద్యార్థుల కోసం పోరాడుతుంటే ఇలా ఇబ్బందులు పెట్టడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ వివాదంలోమోహన్ బాబు చేసిన ఫిర్యాదు ఆధారంగానే అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

## ఆర్కే బీచ్ రోడ్డులో లారీ బీభత్సం

విశాఖపట్నం

విశాఖలోని ఆర్కే బీచ్లో ఓ ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో బీచ్ రోడ్డులోని డివైడర్ను ఢీకొట్టి చిల్డ్రన్ పార్కు లోకి దూసుకెళ్లింది. సమయంలో అక్కడ వాకర్స్ ఎవరూ లేకపోవ డంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ , క్లీనర్ , మరొకరికి గాయా లయ్యాయి. ఈ ఘటనకు సంబం ధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ క్రమంలో లారీ బ్రేక్ ఫెయిల్ కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. గతంలో ఇదే ప్రాంతంలో రెండు సార్లు ప్రమాదా లు జరిగినట్లు సమాచారం.

## చలో తుని కార్యక్రమాన్ని అడ్డుకున్న పిఠాపురం పోలీసులు

పిఠాపురం

కాకినాడ నుంచి పిఠాపురం వెళ్తున్న వైకాపా మాజీ మంత్రి కన్నబాబు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ అనంత బాబు ని తుని వెళ్లకుండా పిఠాపురం టోల్గేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు.తెలుగుదేశం నాయకులకి అనుమతులు ఇచ్చి మాకెందుకు అనుమతులు ఇవ్వడం లేదంటూ పోలీసులపై వైకాపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. డిపికి ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అంటూ పోలీసులను నిలదీసారు. పోలీసులతో మాజీ మంత్రి కన్న బాబు, ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ అనంత బాబు ఘర్షణకు దిగారు. జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలతో టోల్గేట్ ప్రాంతం మారుమోగింది. పిఠాపురం టోల్గేట్ వద్దకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకున్నారు.

## తాబేల సంరక్షణకు కేంద్రం

నరసాపురం ఫిబ్రవరి 18,

అంతరించిపోతున్న తాబేలు సంరక్షించేందుకు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం చిన్న మైనవానిలంక గ్రామంలో తాబేల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ నాగరాణి చెప్పారు . ఇటీవల కొన్ని తాబేలు ఒడ్డుకు వచ్చి మృత్యువాత పడటంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సాధారణంగా ఈ మాసంలో తాబేలు గుడ్లు ఎక్కువగా పెడతా యన్నారు. వాటిని సంరక్షిస్తే సంపద పెరుగుతుందన్నారు. ఇప్పుడు వరకు గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 41 తాబేలు సుమారు 4465 గుడ్లు పెట్టేయన్నారు. పిల్లలుగా పొదిగిన తర్వాత వాటిని సముద్రంలో విడిచిపెడతామన్నారు . ఈ ఏడాది ఏప్రిల్ వరకు ఈ కేంద్రం కొనసాగుతుందన్నారు. అటవీ, మత్స్య, పశువర్ధక , రెవిన్యూ ,మెరైన్ , పోలీస్ శాఖల పరిరక్షణలో ఈ కేంద్రం నిర్వహణ కొనసాగుతుందన్నారు. ఇంతకుముందు వివిధ శాఖల అధికారులతో కలిసి తాబేళ్ల సంరక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు.

## విశాఖలో పోలీసుల రికవరీ మేళా

విశాఖపట్నం ఫిబ్రవరి 18,

విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రికవరీ మేళా వివరాలను సీపీ శంఖ బ్రాత బాగ్చి వెల్లడించారు.జనవరి నెలలో 106 చోరీ కేసులో నమోదు కాగా 66 కేసులను చేదించారు.66 కేసులలో 74 నిందుతులను అరెస్ట్ చేశారు.నిందితుల నుంచి 47 లక్షల విలువ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నామని సీపీ తెలిపారు.జనవరి నెలలో 45 లక్షల విలువ కలిగిన 300 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని,క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇప్పటి వరకు 12 మందిని అరెస్ట్ చేసామని,ఐపీఎల్ మ్యాచ్ లు నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో నిఘా పెంచామని,బీచ్ రోడ్డు లో లారీ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించామని,భవిష్యత్ లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చేతులు ఏత్తిసిన చిట్టిల వ్యాపారి..?

### లబోదిబో అంటున్న బాధితులు

### పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టిన చిట్టి దారులు

### చిట్టిల విలువ దాదాపు కోటి రూపాయలు పైనే

ఒంగోలు ఫిబ్రవరి 18,

ప్రకాశం జిల్లా పొదిలిలో చిట్టిల వ్యాపారి చేతులు ఎత్తేసి సంఘటన జరిగింది. నిర్వహకురాలు ప్రభుత్వ ఉద్యోగి భార్య కావడం విశేషం. మధ్యతరగతి కుటుంబికులు వారి వారి అవసరాల కొసం చిట్టిలు వేసి సమయం ముగిసిన నగదు తిరిగి ఇవ్వక పొవడంతో నిర్వహకురాలి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా ప్రతీ రొజు ఇవాళ ఇస్తాను రేపు ఇస్తాను అని మాయ మాటలు చెప్పి తిరా ఉడాయించడానికి సిద్దమైందని అనుమానం రావడంతో ఒక్క సారిగా అందరు నిలదీయడంతో నిర్వహకురాలు చేతిలెత్తేసింది, దింతో పలువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిర్వహకురాలు భర్త ప్రభుత్వ ఉద్యోగి కావడంతో ఆ మహిళను నమ్మి చిట్టిలు వేశామని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు చిట్టిలు వేశి ఒక్క సారిగా నిర్వహకురాలు చేతులు ఏత్తేయడంతో బాధితులు దిక్కొతొచని పరిస్థితిలో ఉన్నారు. బాదితులు కొద్దిమంది మాత్రమే పొలీసులను సప్రదించగా ఇంకా కొంతమంది ఫిర్యాదు చేయవలసి ఉందని వారు తెలిపారు. చిట్టిల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేశి చేతులు దులుపుకున్న మహిళపై కఠిన చర్యలు తీసుకొవాలని బాధితులు కొరుతున్నారు

## నేను వస్తున్నా మీరు రండి: అసెంబ్లీ కి కేసీఆర్

హైదరాబాద్ డ్జైట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టాలని టార్గెట్ గా పెట్టుకుంది బిఆర్ ఎస్. కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పదేపదే రెచ్చగొడుతూ వస్తున్నారు. అయినా సరే కేసీఆర్ సమావేశాలకు దూరంగానే ఉంటున్నారు.

ఆరోగ్య కారణాలతో ఆయన సమావేశాలకు రావడం లేదని కొంతమంది, ఇక రేవంత్ ను సీఎం హోదాలో చూడటం ఇష్టం లేక రావటం లేదని మరి కొంతమంది అంటున్నారు. అయితే కేసీఆర్ రాకపోతే గులాబీ పార్టీ శాసనసభలో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని, కేటీఆర్, హరీష్ రావు వంటి వాళ్ళు ఎంత మాట్లాడిన మీడియాలో హడావుడి జరగదని, కాబట్టి కెసిఆర్ సభకు హాజరై ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని గులాబీ పార్టీ కార్యకర్తలు కూడా కోరుకుంటున్నారు.

అయితే కేసీఆర్ మాత్రం ఇన్నాళ్లు మౌనంగానే ఉండిపోయారు. కనీసం మీడియా సమావేశాలు కూడా కేసీఆర్ నుంచి పెద్దగా రాలేదు. ఇక ఇప్పుడిప్పుడే ఆయన మీడియాలో కనబడుతున్నారు. ఆరోగ్యంగా కాస్త కెసిఆర్ కోలుకోవడంతో అటు గులాబీ పార్టీ శ్రేణులు కూడా సంబరాలు చేసుకుంటున్నాయి. కేసీఆర్ మీడియాలో మాట్లాడితే కచ్చితంగా హడావుడి వేరే స్థాయిలో ఉంటుంది.

అవసరమైతే జాతీయ మీడియాను కూడా తన వైపుకు తిప్పుకునే సత్తా కేసీఆర్ లో ఉంది. ఇప్పుడు బీజేపీ తెలంగాణలో బలపడే ప్రయత్నం చేయడం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కూడా లాక్కునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టడంతో కేసీఆర్ జాగ్రత్త పడుతున్నట్టుగానే కనబడుతుంది. ఇక తమ పార్టీ మాజీ మంత్రులకు కూడా ఇప్పటికే కేసీఆర్ స్వయంగా ఫోన్లు చేసి సభకు రావాలని, ఎమ్మెల్యేలు కాని వారు మీడియా సమావేశాలు పెట్టి నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విధంగా ప్రసంగాలు చేయాలని కెసిఆర్ సూచించినట్లు వార్తలు వస్తున్నాయి.

# భయపెడుతున్న జీబీఎస్...

గుంటూరు, ఫిబ్రవరి 18, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ అనే వృద్ధురాలు జీబీఎస్‌తో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. 13 రోజుల పాటు చికిత్స పొందిన బాధితురాలు.. పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. మరో బాధితురాలు ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు జీబీఎస్ లక్షణాలతో శ్రీకాకుళం జిల్లా గోదాయవలసకు చెందిన యువంత్ అనే బాలుడు.. విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఆ గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి..అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే జీబీఎస్ అంటు వ్యాధి కాదని..ఇన్ఫెక్షన్ల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని సూచిస్తున్నారు.అరుదుగా లక్షమందిలో ఒకరిద్దరికే వచ్చే జీబీఎస్ అనే నరాల సంబంధిత వ్యాధి కేసులు ఏపీలో ఇటీవల ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి ఈ నెల 11న ఒక్కరోజే ఏడు కేసులు వచ్చాయి. వారిలో ఇద్దరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఇదే వ్యాధితో కాకినాడలో ఇటీవల ఇద్దరు చేరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఈ వ్యాధితో 17 మంది చికిత్స పొందుతున్నారు. రాష్ట్రంలో ఒక్కసారిగా జీబీఎస్ కేసులు పెరగడంతో ప్రభుత్వం అప్రమత్తమయింది. జీబీఎస్ కేసులపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..ప్రభుత్వ యంత్రాంగం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.ఏపీ వ్యాప్తంగా గత ఏడాది 301 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఇప్పటివరకూ 43 కేసులను గుర్తించినట్టు చెప్పారు..మంత్రి సత్యకుమార్. ప్రస్తుతం 17 మంది బాధితులు చికిత్స పొందుతున్నారని వివరించారు. 85 శాతం మందికి చికిత్స అవసరం లేకుండానే ఈ వ్యాధి తగ్గుతుందని..కేవలం 15 శాతం మందికి మాత్రమే చికిత్స అవసరమవుతుందని చెప్పారు..సత్యకుమార్. ఈ వ్యాధికి అవసరమైన చికిత్స సదుపాయాలతో పాటు వ్యాక్సిన్లు కూడా సరిపడా ఉన్నాయని..ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోందని స్పష్టం చేశారు. కరోనాలో జీబీఎస్ అంటు వ్యాధి కాదని.. జెనెటికల్ కూడా కాదని స్పష్టం చేశారు..ఏపీ హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు. వ్యాధికి కచ్చితమైన కారకాలపై ఎలాంటి నిర్ధారణ లేదని..ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జీబీఎస్ ఉందన్నారు. లక్షల్లో ఒకరికి మాత్రమే జీబీఎస్ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని..వచ్చిన వారిలో కూడా 5 నుంచి 7 శాతం మాత్రమే మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ఒక్కసారిగా కాళు చచ్చుబడినట్టు అనిపిస్తే..వెంటనే వైద్యులను సంప్రదించాలి..వ్యాధిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని వివరించారు.గులియన్ బారే సిండ్రోమ్ అంటువ్యాధి కాకపోయినా.. అప్రమత్తంగా ఉండాల్సిదే. అయితే గతంలో పెద్దవారిలో మాత్రమే కనిపించే ఈ వ్యాధి.. ఇప్పుడు పిల్లలు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది. నూటికి 95 శాతం మంది వ్యాధిగ్రస్తుల్లో ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా..సకాలంలో చికిత్స అందించకపోతే ప్రమాదం. ఇది ఒకరకంగా పక్షవాతం లాంటిదే. చాలావరకు ఇతరత్రా ఇన్‌ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుంది. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయి. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చు. వేళ్లు, మడమలు, మణికట్టు వంటి చోట్ల సూదులతో పొడుస్తున్నట్లు అనిపించడం.. కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరించడం, కాళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది అవుతుంది. వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందించాల్సి ఉంటుంది. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎస్ఎఫ్, ఎంఆర్ఐ వంటి పరీక్షలతో.. వ్యాధిని నిర్ధారిస్తారు. వ్యాధి సోకిన తొలి దశలోనే ఆస్పత్రిలో చేరితే.. 4 వారాల్లో కోలుకునే ఛాన్స్ ఉంటుంది. వ్యాధి ముదిరితే..కోలుకోవడానికి దాదాపు 6 నెలలు పట్టొచ్చు. అత్యధిక శాతం మందిలో ఇన్‌ఫెక్షన్ మొదలైన ఒకట్రెండు వారాల తర్వాతే ఇది బయటపడుతుంది. ఇతర ఇన్‌ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం..కాచి, వడబోసిన నీళ్లను తాగడం..ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం వంటి చర్యలతో వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు.

20 వేల వరకు ఇంజెక్షన్

ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర రూ.20 వేల వరకూ ఉంటుందన్న మంత్రి.. జీబీఎస్ రోగులకు రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలా ఐదురోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. మరోవైపు జీబీఎస్ కారణంగా ఏపీలో తొలి మరణం ఆదివారం సంభవించింది. ప్రకాశం జిల్లాకు చెందిన మహిళ జీబీఎస్ వ్యాధితో బాధపడుతూ గుంటూరు ఆస్పత్రిలో ఆదివారం ప్రాణాలు కోల్పోయింది. అయితే లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే కోలుకోవచ్చని వైద్యులు చెప్తున్నారు. కాళ్ల తిమ్మిర్లు, పక్షవాతం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# క్లీన్ ఎనర్జి హబ్ గా ఆంధ్ర

రాజమండ్రి, ఫిబ్రవరి 18, ఏపీని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే గ్రీన్ పాలసీని తీసుకువచ్చారు. దీంతో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తిని చూపుతున్నాయి. మరోవైపు కాకినాడలో ఏఎం గ్రీన్ ఎనర్జీ సంస్థ.. ఇంటిగ్రేటెడ్ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణానికి సంకల్పించింది. కాకినాడలో రూ.12000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారు. తాజాగా నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. కాకినాడ గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి అయితే ఏడాదికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి అవుతుందని అంచనా.మరోవైపు కాకినాడలో ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రైవేట్ లిమిటెడ్ .. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జి పాలసీ 2024 కింద దీనికి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇప్పటికే జీవో కూడా జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జి పాలసీ 2024 కింద ఈ ప్రాజెక్టుకు అనేక ప్రోత్సాహకాలు కూడా ప్రభుత్వం ఇవ్వనుంది. ఎస్‌జీఎస్‌టీ రెవెన్యూలో వంద శాతం రీయింబర్స్‌మెంట్ ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే రాష్ట్రం పరిధిలో జరిపే గ్రీన్ అమ్మోనియా విక్రయాలకు మాత్రమే దీనిని ఐదేళ్ల పాటు అమలు చేయనున్నట్లు తెలిసింది.మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగానికి సంబంధించి ఏపీలో పలు ప్రాజెక్టులు నడుస్తున్నాయి. లక్షా 85 వేల కోట్ల పెట్టుబడితో అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ 1,200 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు .ఈ హబ్ ద్వారా 57 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. అలాగే ఈ ప్లాంట్ నుంచి 2028 నాటికల్లా గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలనేది అధికారుల ఆలోచన. మొత్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏపీని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ రంగాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలనే ప్రయత్నాల్లో ఉన్నాయి

# నాన్ వెజ్ ప్రియులకు కష్టాలు

ఏలూరు, ఫిబ్రవరి 18, ( తెలుగు రాష్ట్రాలలో ఇప్పుడు కొత్త జబ్బుల భయం పట్టుకుంది. ఓ వైపు గులియన్ బారే సిండ్రోమ్ భయాలు. మరోవైపు బర్డ్ ఫ్లూ వైరస్. అయితే బర్డ్ ఫ్లూ వైరస్ అనేది మనషులకు సోకకపోయినా.. ఈ వైరస్ కారణంగా లక్షల సంఖ్యలో కోళ్లు చనిపోవటం కలకలం రేపుతోంది. దీంతో చికెన్ వైపు చూడటానికి జనం ఆలోచిస్తున్నారు. ఆదివారం వస్తే ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారిస్తున్నారు. దీంతో మటన్, చేపల మార్కెట్ల వద్ద రద్దీ పెరిగింది. దీనికి తోడు డిమాండ్ పెరగటంతో వారు కూడా రేట్లు పెంచారు. అయితే చికెన్ పోతే పోయింది.. చేపలు అయినా తిందామనుకుంటే ఇప్పుడు మరో టెన్షన్ మొదలైంది. బర్డ్ ఫ్లూ వైరస్ సోకి చనిపోయిన కోళ్లను అక్కడక్కడా చేపలకు ఆహారంగా వేస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే బర్డ్ ఫ్లూ వైరస్ ఉభయ గోదావరి జిల్లాల్లో కనిపించింది. అయితే ఈ జిల్లాల్లోని చేపలకు ఆహారంగా బర్డ్ ఫ్లూ వైరస్‌తో చనిపోయిన కోళ్లను ఆహారంగా వేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లోని చేపల చెరువుల వద్ద కోళ్ల అవశేషాలు కనిపించడం కూడా ఈ ప్రచారాలకు బలం పెంచుతోంది. తూర్పుగోదావరి జిల్లాలోని కొన్ని మండలాల్లో బర్డ్ ఫ్లూ వైరస్‌తో చనిపోయిన కోళ్లను చేపలకు ఆహారంగా వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకోసం చనిపోయిన కోళ్లను మగ్గబెట్టి మరీ చేపలకు ఆహారం తయారు చేస్తున్నారని ఇక్కడి జనం చెప్తున్నారు. నిషేధించిన క్యాట్ ఫిష్ ఇతరత్రా చేపల చెరువుల్లో కూడా వీటి వినియోగం పెరిగిందంటున్నారు.అయితే బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి భయాలతో ఇప్పటికే ఇబ్బంది పడుతున్న ప్రజలకు.. ప్రత్యామ్నాయంగా చేపలు కనిపిస్తున్నాయి. మటన్ ధరలు అందుబాటులో లేకపోవటంతో మధ్యతరగతి జనం చేపలవైపే చూస్తున్నారు. అయితే, ప్రస్తుతం ఈ తరహా ప్రచారం జరుగుతూ ఉంటడంతో ఆందోళనలు




వ్యక్తమవుతున్నాయి. మరోవైపు చేపల చెరువు యజమానులు కొనసాగుతున్న ఈ దందాపై మత్స్యశాఖ, వెటర్నరీ అధికారులు దృష్టి సారించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరి ఈ ప్రచారం నిజమేనా.. నిజంగానే బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా చనిపోయిన కోళ్లను చేపలకు ఆహారంగా వేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది. ప్రభుత్వ అధికారులు ఈ ప్రచారంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయి

విజయవాడ రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారియోయాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్కు వల్లభనేని వంశీ అరెస్ట్ అద్దం పడుతోంది. వంశీపై ఎలాంటి తప్పు చేయలేదని టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధనే చెప్పారు. వంశీపై తప్పుడు కేసులు పెట్టారు.. పట్టాభి రెచ్చగొట్టడం వల్లే గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది.

## శంషాబాద్ విమానాశ్రయంలో పెద్దమొత్తంలో విదేశీ కరెన్సీ పట్టివేత

హైదరాబాద్ ఫిబ్రవరి 18,

హైదరాబాద్ నుంచి దుబాయ్కి వెళ్తున్న ఓ ప్రయాణికుడి కదలికల పై సీఐ ఎస్ఎఫ్ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో అతడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 22 లక్షల విలువైన విదేశీ కరెన్సీ లభించింది కరెన్సీని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ప్రయాణికుడిని అమీర్ అహ్మద్ గా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

## అప్రజాస్వామికంగా వ్యవరిస్తున్న టీడీపీ

కాకినాడ , ఫిబ్రవరి 18,

తునిలో 28 మంది వైసీపీ కౌన్సిలర్ల తో తమకు సంపూర్ణ మద్దతు ఉందని అయినప్పటికీ వైస్ చైర్మన్ ఎన్నికకు అప్రజాస్వామికంగా టిడిపి వ్యవహరిస్తుందని కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత ఆరోపించారు. ఛలో తునికి బయలుదేరిన ఆమెను, వైసిపి కార్యకర్తలను తునిలో పోలీసులు అడ్డుకున్నారు. తాము చైర్ పర్సన్ సుధను కలిసి వస్తామని కోరినప్పటికీ పోలీసులు ఒప్పుకోలేదని ఇది చాలా దారణమని వంగా గీత పోలీసుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు..

## శివరాత్రికి అదనపు బస్సులు

హైదరాబాద్ , ఫిబ్రవరి 18,

మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాస గృహంలో మహా శివరాత్రి సందర్భంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాట్ల పై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు అధికంగా వెళ్ళే వేములవాడ , శ్రీశైలం , ఏడుపాయల , కీసర, పాలకుర్తి దేవాలయాలకు వెళ్ళే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. గత సంవత్సరం కంటే భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు నడిపేలా ప్రణాళికలు వేయాలని అన్నారు. బస్ స్టాండ్ ల వద్ద అధిక రద్దీ ఉన్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ,ఈడి మునిశేఖర్ , సీటీఎం శ్రీధర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప తదితరులు పాల్గొన్నారు

## జైలుకు వచ్చే అన్ని రోడ్లను బ్లాక్ చేసిన పోలీసులు కొనసాగుతున్న ఇరు పార్టీల ఫ్లెక్సీ వార్

రంగారెడ్డి , ఫిబ్రవరి 18,

కూకట్ పల్లిలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల మధ్య ఫ్లెక్సీ ల వార్ కొనసాగుతుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫ్లెక్సీలను జిహెచ్ఎంసి అధికారులు తొలగించడం పట్ల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వాటిని తొలగించకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను పోస్టర్లను తొలగించడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దౌర్జన్యాలు చేస్తున్నారని రేపు వచ్చేది మాత్రం టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని హెచ్చరించారు రేపటి నుండి కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు రోడ్లపై ఉన్న వాటిని తీయకపోతే అధికారులకు బుద్ధి చెబుతామని మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## జవహర్ నగర్ లో కూల్చివేతలు

మేడ్చల్ , ఫిబ్రవరి 18,

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు మున్సిపల్, రెవెన్యూ, హూడా అధికారులు తొలగించారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను బారి పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు నిర్వహించారు. ఒకటవ డివిజన్ అరుంధతి నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూముల్లో యెవరైనా కబ్జాలకు పాల్పడ్డ మరియు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యా వ్యవస్థ ప్రక్షాళన

రామగుండం రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి నైపుణ్య గల శిక్షణ ఇచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టబద్దుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో కలిసి పెద్దపల్లి జిల్లాలో మంత్రి ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి గోదావరిఖనిలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు విజయ రమణారావు రాజ్ ఠాకూర్ తో కలిసి పార్టీ శ్రేణులకు పట్టభద్రులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో పూర్తి పారదర్శకంగా పోటీ పరీక్షలను నిర్వహించి 55 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు యంగ్ ఇండియా ద్వారా శిక్షణ ఇస్తున్నామని అదేవిధంగా సింగరేణి ప్రాంతంలో సైతం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్యోగులకు ఎలాంటి నష్టం జరగకుండా జీవో 317 ను పక్కాగా అమలు చేశామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## తుని పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

కాకినాడ ఫిబ్రవరి 18,

తుని పట్టణంలో మంగళవారం జరిగిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా వైసిపినేతలు తుని రావాలని దాడిశెట్టిరాజా పిలుపునిచ్చారు. కిర్లంపూడి నుంచి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు బయలుదేరారు. తునికి రైల్వే గేట్ దగ్గర పోలీసులు ముద్రగడ కాన్వైను అడ్డుకున్నారు. నోటీసు లేకుండా అరెస్ట్ ఏమిటని ముద్రగడ ప్రశ్నించారు. తిరిగి వెళ్ళిపోవాలని ముద్రగడను పోలీసులు కోరారు. దాంతో ముద్రగడ తుని నుంచి వెనుతిరిగి వెళ్లిపోయారు.

## దేశం సుభిక్షంగా వుండాలంటే బీజేపీతోనే సాధ్యం

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపి ఈటల

ఖమ్మం ఫిబ్రవరి 18,

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ టీచర్ ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడారు. పులి సరోత్తం రెడ్డి టీచర్ ఎంఎల్సీ ఎన్నికల్లో మా అభ్యర్థి. ప్రచారంలో తిరుగుతుంటే టీచర్లు ఒకటే చెప్తున్నారు.. 317 జీఓ తెచ్చి కెసిఆర్ టీచర్ల బ్రతుకుల్లో మట్టి కొట్టారు. అంత వేదనకు గురైన సందర్భం మరోటి లేదని టీచర్లు చెప్తున్నారు. దాన్ని తొలగిస్తానని చెప్పిన రేవంత్ కూడా మోసం చేశారు. ఐదు డీయేలు లు పెండింగ్ ఉన్నాయి. పిఆర్సీ అమలు కాలేదు. సీపీఎస్ పెన్షన్ వద్దు అనుకుంటే రాష్ట్రాలు ఆప్షన్ తీసుకోవచ్చు అని కేంద్రం చెపితే కెసిఆర్ తీసివేయలేదు. ఇప్పటివరకు దానిపై రేవంత్ పాలసీ ప్రకటించలేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 15 నెలలుగా రాని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండు దగా, మోసం చేశాయి వారి వాసన లేనివారికి మేము ఓటు వేస్తామని టీచర్లు లెక్షరర్లు బాజాప్తా చెప్తున్నారని అన్నారు.

యూటీఎఫ్ ని గెలిపిస్తే వారు ఒరగబెట్టింది ఏమీ లేదు. నరోత్తం రెడ్డి కి అపారమైన అనుభవం ఉంది. 317 జీఓ కి వ్యతిరేకంగా కొట్లాడింది బీజేపీ. ఇన్కమ్ టాక్స్ 12 లక్షల 75 వేల వరకు రాయితీ ఇచ్చి మధ్య తరగతి వారికి అండగా ఉంది మోడీ ప్రభుత్వం. బీజేపీ చేస్తే మేలు చేసింది తప్ప హాని చేయలేదు ప్రాక్టికల్ గా ఉంది. మీరంతా మేధావులు, విజ్ఞులు. సంఘాలుగా కాకుండా దేశం గురించి ఆలోచించండి. దేశం సుభిక్షం ఉండాలంటే, నిరుద్యోగం సమస్య పరిష్కారానికి కృషి జరగాలంటే అది బీజేపీతోనే సాధ్యం. 2024-25 బడ్జెట్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి 4 లక్షల కోట్లు పెట్టారు. ఈ బడ్జెట్ లో ఉపాధి కోసం గొప్ప నిర్ణయాలు తీసుకున్నారు. 2014 లోపు జాతీయ రహదారుల, ఎయిర్పోర్ట్, రైల్వే పరిస్థితి - ఇప్పటి పరిస్థితి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. కోల్ స్కాం, బోఫోర్స్ స్కాం, 2ఉ స్కాములు మంత్రులు జైలుకు పోవుడు అప్పుడు ఉంటే.. ఇప్పుడు ఒక్క మచ్చ లేకుండా గొప్పగా జాతి తలెత్తుకునేలా పాలన సాగుతుందని అన్నారు.

ఒకప్పుడు భారత దేశం థర్డ్ వరల్డ్ కంట్రీ. ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు అప్పులతో బ్రతికేది. ఇప్పుడు భరోసాగా పాలన సాగుతోంది. అమెరికా ప్రెసిడెంట్ మన మోదీ గారికి కుర్చీ జరిపే పరిస్థితి వచ్చింది. భారత మాత ముద్దు బిడ్డలుగా నేను ఇండియన్ అని గర్వంగా చెప్పుకునే స్థాయి వచ్చింది. సంస్కృతి సంప్రదాయాలు కలగలిపి తీసుకుపోతున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం. ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ బంగ్లాదేశ్ దుస్థితి చూస్తున్నాం.. సిరియా ఇరాన్ ఇరాక్ ధ్వంసం అవుతున్నాయి. కానీ ఇంత పెద్ద దేశం ప్రజాస్వామ్య మూలాలతో ఐక్యంగా ముందుకు సాగడం మోదీ గారి పటిష్ట నాయకత్వం వల్లనే. దాని ఫలితమే డిల్లీ గెలుపు. మోదీ చేతుల్లో దేశం పురోగమనం చెందుతుంది. టీచర్లారా ఎందుకు బీజేపీకి ఓటు వేయాలని డిబేట్ పెట్టండి. కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసింది. ఇది చాలా కీలక సందర్భం. సరోత్తం రెడ్డి ఒకటో నెంబర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి. టీచర్లారా మేము మీకు అండగా ఉంటాం. మా చరిత్ర మీకు తెలుసని అన్నారు.

## నిబంధనలు అతిక్రమించిన 98 ఆటోలు సీజ్

కాకినాడ ఫిబ్రవరి 18,

నిబంధనలు అతిక్రమించిన ఆటోలపై కాకినాడ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 98 ఆటోలను సీజ్ చేసి కేసులు నమోదుచేశారు. ఓవర్లోడ్ పాసింజర్స్, ఓవర్లోడ్ స్కూల్ చిల్డ్రన్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్స్యూరెన్స్ లేని ఆటోలు,ర్యాష్ డ్రైవింగ్,నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి స్కూల్ పిల్లలను,పాసింజర్లను ఎక్కించరాదన్నారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు... ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిఐలు. రమేష్,రామారావు సిబ్బంది పాల్గొన్నారు....

## వీరరాఘవ రెడ్డికి పోలీసు కస్టడి

రంగారెడ్డి రంగరాజన్ పై దాడి చేసిన రామరాజ్యం వీర రాఘవరెడ్డినిపోలీస్ కస్టడీకి అప్పగించారు. మూడు రోజులపాటు కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. మంగళవారం నుంచి మూడు రోజులపాటు వీర రాఘవరెడ్డిని పోలీసులు విచారించ నున్నారు. మొయినబాద్ పోలీస్ స్టేషన్లలో విచారణ చేయనున్నారు. సీన్ రికన్స్ట్రక్షన్ కోసం వీర రాఘవ రెడ్డిని చిలుకూరు కి తీసుకెళ్లనునట్లు సమాచారం.. రంగరాజన్ పై దాడి కేసులో నిందితుడు వీర రాఘవ రెడ్డిని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు.

# వీరరాఘవరెడ్డికి క్లీన్ సర్టిఫికెట్

కాకినాడ, ఫిబ్రవరి 18, చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవ రెడ్డి అలియాస్ రామరాజ్యం వీర రాఘవ రెడ్డి గురించి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చ అయితే జరుగుతోంది.. రామరాజ్య స్థాపనకు అవసరమైతే ప్రాణాలివ్వడం, ప్రాణాలు తీయడం అనే నినాదంతో సైన్యాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పుకుంటున్న వీరరాఘవ రెడ్డి సోషల్ మీడియా వేదికగా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇంతకీ వీరరాఘవ రెడ్డిది అసలు ఏ ఊరు.. ఆయన స్వస్థలం ఎక్కడ అనే చర్చ జరుగుతోంది. వీరరాఘవ రెడ్డి స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి నియోజకవర్గం కొప్పవరం. ఈ గ్రామంలో వీర రాఘవరెడ్డి గురించి తెలుసుకునేందుకు ఆ గ్రామ ప్రజలతో మాట్లాడి చాలా విషయాలు తెలుసుకుంది. అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో వీరరాఘవ రెడ్డి ఇల్లు ప్రస్తుతం తాళం వేసి ఉంది. ఆయన తల్లిదండ్రులు చిన్న కుమారుడు వద్ద నూజివీడులో ఉంటున్నారని చుట్టుపక్కల వాళ్లు చెప్పారు. వీరరాఘవరెడ్డి చాలా కాలంగా ఆ గ్రామంలో ఉండడం లేదట. గ్రామంలో ఎవ్వరిని కదిపినా వీరాఘవరెడ్డి మంచివాడనే చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వీరరావువ రెడ్డి చిన్నతనమంతా కొప్పవరంలోనే గడిపాడు. సుమారు 25 సంవత్సరాల క్రితం గ్రామం నుంచి హైదరబాద్ వెళ్లిపోయారని ఆ గ్రామ సర్పంచ్ బులిమోహన్ రెడ్డి తెలిపారు. వీరరాఘవ రెడ్డి కుటుంబం చాలా పద్ధతైన కుటుంబం అని అంటున్నారు. తండ్రి సత్తిరెడ్డి వ్యవసాయదారుడని, తల్లి తల్లి మహాలక్ష్మి హోమ్‌మేకరని వివరించారు. చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకునిపై దాడి అనేది జరిగిందో లేదో తెలీదని అన్నారు. అంతరించిపోతున్న హిందూ ధర్మాన్ని పరిరక్షించాలన్నట్టు వీరరాఘవ రెడ్డి వీడియోలను బట్టి అర్ధమవుతుందన్నారు కొప్పవరంవాసులు. గ్రామంలోకి ఆయన ఎప్పుడూ రాడని, అయితే ఎవ్వరైనా ఎదైనా సమస్యల్లో ఉన్నట్టు తెలిస్తే మాత్రం సాయం చేసేవాడట. రామరాజ్యం వీరరాఘవ రెడ్డికి చట్టాలపై అవగాహన ఎక్కువగా ఉందని ఆ గ్రామ సర్పంచ్ బులిమోహన్ రెడ్డి తెలిపారు. తను చదువుకున్నది పదోతరగతి వరకేనని తెలుసని, అయితే అక్కడికి వెళ్లాక ఎంత చదువుకున్నాడో తెలియదన్నారు. గ్రామంలో వీరరాఘవ రెడ్డి అనుచరులుగా ఉన్నారా అన్న ప్రశ్నకు ఎవ్వరూ తనతో అంతగా టచ్‌లో లేరన్నారు. తనతో కూడా అతను అందుబాటులో ఉండలేదన్నారు. తన పనేదో తను చూసుకోవడం తప్ప ఇంకేమీ తండ్రికి తెలియదని, తల్లి కూడా అంతే అన్నారు. ఇక సోదరుడు అయితే వ్యాపారం చేసుకుంటున్నాడని, తండ్రి ఐటీసీలో కార్మికునిగా రిటైర్ అయ్యాక ఇక్కడ ఉండడం లేదన్నారు. వీరరాఘవ రెడ్డి వ్యక్తిత్వం గురించి ఏం చెబుతారని ప్రశ్నించగా తనకు తెలిసినంత వరకు ఆయన మంచి వ్యక్తి అని సర్పంచ్ బులిమోహన్ రెడ్డి చెప్పకొచ్చారు.

## లడ్డూ వ్యవహారం.. ఇద్దరు కీలక నేతలకు నోటీసులు

తిరుమల, ఫిబ్రవరి 18, తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. ఇద్దరు టీటీడీ మాజీ ముఖ్యులకు నోటీసులు ఇవ్వాలనే ఆలోచనలో సిట్ ఉన్నట్లు తెలుస్తోంది. నెయ్యి టెండర్ ఖరారు బోలే బాబా డైరీకి సహకరించిన పాలక మండలి సభ్యులెవరు? అప్పటి ఈవో ఎవరు అనేదానిపై డీటేల్స్ సేకరించిందట. కొంతమంది కోసం ఉత్తరాఖండ్‌కు సిట్ సభ్యులు వెళ్లినట్టు సమాచారం. తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణలపై దర్యాప్తు వేగం పెంచింది సీబీఐ ఆధ్వర్యంలోని సిట్. గతంలో టీటీడీలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వైసీపీ హయాంలో టీటీడీలో పని చేసిన మాజీ ఈవో, గత పాలకమండలికి చెందిన ఓ వ్యక్తికి నోటీసులు జారీ కాబోతున్నాయట. కల్తీ నెయ్యి ఒప్పందాల్లో వీరిద్దరి పాత్రను సిట్ ప్రాథమికంగా నిర్ధారించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం నుంచి తప్పించుకునే వీలు లేకుండా ముందు జాగ్రత్తగా నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. టీటీడీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించిన పాలకమండలి సభ్యుడు, అప్పటి టీటీడీ ముఖ్య అధికారితో అత్యంత సన్నిహితంగా ఉన్నట్లు గుర్తించింది. ఆ వ్యక్తి నెయ్యి సరఫరాకు సంబంధించిన డెయిరీల తరపున టీటీడీతో ఒప్పందాలు కుదర్చడంలో కీలక పాత్ర పోషించినట్టు సిట్ భావిస్తోంది. ఆ దిశగా వారి ఖాతాలను, జరిగిన లావాదేవీలను పరిశీలన చేస్తోంది. డెయిరీల నిర్వాహకులు-మధ్యవర్తులు-టీటీడీకి చెందిన అధికారుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటాను సేకరించి విశ్లేషించే పనిలో పడింది సిట్. ఇదిలాఉండగా కేసు దర్యాప్తులో సిట్ అధికారులు ఆసక్తికరమైన విషయాన్ని గుర్తించారట. నెయ్యి నాణ్యం లేదని టీటీడీ ల్యాబ్ రిపోర్టు ఇచ్చినప్పటికీ, పాలకమండలికి చెందిన ఓ కీలక వ్యక్తి జోక్యం చేసుకున్నాడట. ఆ విభాగం



నిపుణులతో నెయ్యి నాణ్యత బాగుందంటూ లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్ ఇప్పించాడని తెలుస్తోంది. దాని ఆధారంగా వెనక్కి పంపిన ట్యాంకర్లను తిరిగి రప్పించి నెయ్యి తీసుకున్నట్టు నిర్ధారించారట. అయితే ఆ నెయ్యికి టీటీడీ నుంచీ బిల్లులు బ్యాంకు ద్వారా కాకుండా నగదు రూపంలో చెల్లింపులు చేసినట్టు తెలిసింది. సిట్‌లో ఓ టీమ్ ఉత్తరాఖండ్ వెళ్లింది. భోలేబాబా డెయిరీలో దర్యాప్తు చేస్తోంది. కల్తీ నెయ్యికి సంబంధించి డెయిరీ, కొందరు ఉద్యోగుల ఇళ్లలో సోదాలు చేసింది. వీటి ద్వారా కీలక సమాచారం గుర్తించారని వార్తలు వస్తున్నాయి. ఈ డెయిరీలో పని చేస్తున్న 9 మందిని నిందితులుగా గుర్తించారు. సిట్ విషయం తెలియగానే వారంతా పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. వారు పట్టుబడితే కేసు క్లయిమాక్స్ కు రావడం ఖాయమని అంటున్నారు. ఫిబ్రవరి 9న కల్తీ నెయ్యి కేసులో నలుగురు నిందితులు రాజశేఖరన్, పొమిల్ జైన్, విపిన్ జైన్, వినయ్‌కాంత్ చావడాను సిట్ అరెస్ట్ చేసింది. ఈనెల 14న శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు నిందితులను విచారించేందుకు సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు.

## ఆరుగురి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు జిల్లా కోర్టు సంచలన తీర్పు

నిజామాబాద్ ఫిబ్రవరి 18,

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్య చేసిన సీరియల్ కిల్లర్ ప్రశాంత్ కు జిల్లా జడ్జి జస్టిస్ సునీత కుంచాల జీవిత ఖైదు విధించారుర. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరుస హత్యల ఘటనపై తీర్పు వెలువడింది. ప్రధాన నిందితుడు ప్రశాంత్ తో పాటు సహకరించిన తల్లి కి సైతం యావజ్జీవ శిక్ష విధించారు.

## లింగమంతుల జాతరలో ఎమ్మెల్సీ కవిత

సూర్యాపేట ఫిబ్రవరి 18,

తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు. స్వామివారికి బోనం చెల్లించడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సమ్మక్క, సారక్క జాతర తరువాత రెండో అతి పెద్ద జాతర లింగమంతుల జాతర. తెలంగాణ రాష్ట్ర సంప్రదాయం, సంస్కృతులకు లింగమంతుల జాతర నిదర్శనం. -కేసీఆర్ హయాంలో జాతరకు 14 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాం. ఈ ప్రభుత్వం సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామని అన్నారు.

## ప్రశాంతి నిలయంలో విద్యార్థులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

రామడుగు ఫిబ్రవరి 18,

రామడుగు మండలం వెలిచాల గ్రామ శివారులో గల ప్రశాంతి నిలయం విద్యార్థులకు మ్యాక్స్ ఫౌండేషన్ సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారానికి సంబంధించిన వ్యక్తిగత వినియోగ వస్తువులు బ్రషులు కొబ్బరినూనె సబ్బుల వంటి వస్తువులను మంగళవారం పంపిణీ చేశామని రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు యువజన అవార్డు గ్రహీత గజ్జల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మ్యాక్స్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా పిల్లలకు 11 వేల రూపాయల విలువగల ఆరోగ్యకరమైన అల్పాహారం అందించడం వారి వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులను అందించడం మా లక్ష్యం అని వారు తెలిపారు. అనంతరం యువజన అవార్డు గ్రహీత గజ్జల అశోక్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు స్థానిక వ్యక్తులు దాతలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై పిల్లలకు సహాయంగా ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల మహేష్ సహాయ కార్యదర్శి గజ్జల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలసదారులను ఎలా గుర్తిస్తారంటే

వాషింగ్టన్, ఫిబ్రవరి 18, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను ఆ దేశం నుంచి పంపిస్తున్నారు. ఇందుకోసం దేశమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వందల మందిని తరలించారు. ఇటీవలే 312 మందితో భారత్‌కు కూడా ఓ విమానం వచ్చింది. ఇందులో గుజరాత్, హరియాణా, పంజాబ్‌లకు చెందిన అక్రమ వలసదారులు ఉన్నారు. వారంతా స్వదేశానికి వచ్చారు. అమెరికా ఎవరిని బహిష్కరిస్తుంది.. మళ్లీ వారు అక్కడకు వెళ్లొచ్చా అన్న సందేహాలు కూడా కలుగుతున్నాయి. అమెరికా నుంచి ఎవరిని బహిష్కరిస్తున్నారనే వివరాలను మైగ్రేషన్ పాలసీ రిపోర్టు కొన్ని వివరాలు వెల్లడించింది. అనధికారికంగా ఉంటున్నవారినే బహిష్కరిస్తారని చాలా మంది భావిస్తున్నారు. అయితే దేశంలో చట్టబద్ధంగా నివసిస్తూ సిటిజన్‌షిప్ పొందని వలసదారులు కూడా కొన్ని పరిస్థితుల్లో బహిష్కరణకు గురికావొచ్చు. అనధికారిక వలసదారులు, అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించినవారు, వీసా గడువు ముగిసినా దేశంలో ఉంటున్నవారిని వారి దేశాలకు పంపించవచ్చు. తాత్కాలిక వీసాపై అమెరికాకు వెళ్లి అక్కడే నిబంధనలకు విరుద్ధంగా ఉంటున్నవారిని కూడా బహిష్కరిస్తుంది. అక్రమ వలసదారులే కాకుండా అమెరికాలోని గ్రీన్‌కార్డు హోల్డర్లు, తాత్కాలిక వీసా హోల్డర్లు కూడా బహిష్కరణకు గురికావొచ్చు. అయితే ఈ కోవలోకి వచ్చే వక్తులు నేరాలకు పాల్పడినట్లు నిరూపణ కావాలి. ఈ నేరాలలో తాగి వాహనం నడపడం, అనుమతి లేకుండా ఆయుధాలతో దొరికిపోవడం, డ్రగ్స్ తీసుకోవడం, తిరగడం, హింసాత్మక నేరాలకు పాల్పడడం వంటివి ఉన్నాయిఅనైతిక చర్యలతో కూడిన నేరానికి పాల్పడిన వ్యక్తిని బహిష్కరించడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది అమెరికాలో నివసించిన మొదటి ఐదేళ్లలో అనైతికంగా భావించే నేరానికి పాల్పడడం, రెండోది వేర్వేరు కేసుల్లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ అనైతిక నేరాలకు పాల్పడడం, రెండోదానికి కాలపరిమితి లేదు. అయితే అనైతిక చర్యలతో కూడిన నేరం అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేదు. ఈ విషయంపై అమెరికా కోర్టులు ఎప్పటికప్పుడు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. వీటిలో మోసం, వ్యక్తులు లేదా ఆస్తికి హాని కలిగించే ఉద్దేశం, మరణ లేదా దోపిడీకి కారణమయ్యే వారు, భార్యాభర్తల మధ్య హింస మొదలైనవి. అమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ)కు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ (ఈఆర్వో) అధికారులు ఆ దేశంలో వలస చట్టాలను అమలు చేసే పనిలో ఉంటారు. ఈ అధికారులు నేషనల్ సెక్యూరిటీ వ్యవహారాలు చూస్తుంటారు. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. బహిష్కరణకు అర్హత ఉన్నవారి గుర్తింపు, అరెస్టు, నిర్బంధం, వారి దేశాలకు పంపిచే ప్రక్రియ తదితరాలు ఉంటాయి. ఇక బహిష్కరణకు అర్హులైన వ్యక్తులను గుర్తించడానికి లక్ష్య(టార్గెటెడ్), గూఢచార కార్యకలాపాలను ఈఆర్వో నిర్వహిస్తుంది. క్రిమినల్ అరెస్ట్ వారెంట్‌లను అమలుఏయడం, బహిష్కరణకు అర్హత ఉన్న వ్యక్తుల అరెస్టులతోపాటు ఇమ్మిగ్రేషన్ సంబంధిత క్రిమినల్ చర్యల కోసం ప్రాజిక్యూషన్ ప్రారంభించే అధికారం ఈఆర్వోకు ఉంది. ఈఆర్వో విభాగం అదుపులోకి తీసుకున్న వ్యక్తులను ప్రధానంగాఎండు వర్గాలుగా విభజిస్తారు. ఒకటి అమెరికా పౌరసత్వం ఉన్నవారు, రెండోది అమెరికాలో వారి నేర చరిత్ర ఆధారంగా నిర్ణయిస్తారు..

అమెరికాలో అమ్మకానికి ఇళ్లు

90 రోజుల్లో 1200 ఇళ్లు

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. జనవరి 20న ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే ఆయన ఎన్నికల హామీలు నెరవేర్చడంపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ నినాదంతో ముందుకు వెళ్తున్నారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రధానంగా అక్రమ వలసదారులను ఖైదీల్లా స్వదేశాలకు పంపుతున్నారు. జన్మతః సిటిజన్‌షిప్ రద్దు చేశారు. మరోవైపు కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించారు. స్టీల్, అల్యూమినియం దిగుమతిపైనా భారీగా పన్ను విధించారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచదేశాలతోపాటు అమెరికాలో ఉంటున్న విదేశీయులు ఇబ్బంది పడుతున్నారు. ఆ దేశ ప్రజలు కూడా భయపడుతున్నారు. దీంతో వాషింగ్టన్ డీసీలో రియల్ ఎస్టేట్ మార్కెట్ పతనం అవుతోంది. దీంతో వేల ఇళ్లను అమ్మకానికి ఉంచారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో 14 రోజుల్లో 4,271 కన్నా ఎక్కువ ఇళ్లను అమ్మకానికి ఉంచారు. ఈవిషయాన్ని ఒక ఎక్స్ యూజర్ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఎలుకలు పారిపోతున్నాయి. అని కాప్షన్ ఇచ్చాడు. నగరవాసులు తమ వసుత్వులు సర్దుకుని సామూహికంగా నగరం విడిచి వెళ్లిపోతున్నారని తెలిపారు. ఈ వలసలకు కారణం ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ అని స్థానికులు చెబుతున్నారు. నగరంలో, చుట్టుపక్కలక అమ్మకానికి ఉన్న 14,825 ఇళ్లను చూపించే ఫొటోలు కూడా సోషల్ మీడియాలో షేర్‌చేశారు. నగరంలో 500లకుపైగా ఇళ్లు, రూ.8 కోట్లకన్నా ఎక్కువ ధరకు అమ్మకానికి ఉన్నాయి వెల్లడించారు. అమెరికన్లను సురక్షితంగా ఉంచే విధానాలపై పనిచేసే థింక్ ట్యాంక్ అయిన సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీలో పనిచేస్తున్న సీనియర్ విశ్లేషకుడు తెలిపారు. ఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ అయిన జిల్లోలో అమ్మకానికి ఉన్న ఇళ్ల జాబితాను మరో ఎక్క్ యూజర్ షేర్ చేశాడు. ఏడు రోజుల్లో 201, 14 రోజుల్ల 378, 30 రోజుల్లో 706, 90 రోజుల్లో 1,198 కొత్త ఇళ్లు అమ్మకానికి వచ్చినట్లు వివరించాడు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ఎక్స్‌లో పోస్టు చేశాడు. అక్రమ వలసదారులను తరలిస్తుండడంతో వారంతా అప్పటికే కొనుగోలు చేసిన ఇళ్లను అమ్మకానికి పెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో ఇళ్ల అమ్మకాలు పెరుగుతున్నాయి.

## అధైర్య పడకు.. అండగా ఉంటా -న్యాయవాది ఇనుముల సతీష్ ను పరామర్శించిన ఐటి మంత్రి శ్రీధర్ బాబు

మంథనితండ్రి నీ కోల్పోయి దుఃఖంలో ఉన్న మంథని మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇనుముల సతీష్ ను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించ్చారు. అధైర్య పడకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇనుముల సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య గత ఆరు రోజుల క్రితం మృతి చెందగా సోమవారం రాత్రి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇనుముల సతీష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సతీష్ తండ్రి శంకరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, నాయకులు శశిభూషణ్ కాచే ఉప్పట్ల శ్రీనివాస్, ఆకుల కిరణ్, మూల పురుషోత్తం రెడ్డి, నాంపల్లి సతీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు/

# చేపలకు అహారంగా కోళ్ల వ్యర్థాలు చెరువు యజమానికి నోటీసులు

భద్రాద్రి ఫిబ్రవరి 18, (న్యూస్ పల్స్)

రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ లాంటి వైరస్ తో కోళ్లు మృత్యువాత పడుతుంటే... మరోపక్క తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించాలన్న ఉద్దేశంతో చేపల చెరువుల యజమానులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రాజాపురం గ్రామంలోని ఓ చేపల చెరువులో చనిపోయిన కోళ్లను వాటి వ్యర్థాలను చేపలకు ఆహారంగా వేస్తున్నారు దీంతో ఆ చెరువు నుండి తీవ్ర దుర్గంధం రావడంతో అక్కడి స్థానికులు మత్స్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేసారు. చేపల చెరువును పరిశీలించిన మత్స్యశాఖ అధికారులు కోడి వ్యర్థాలను చేపలకు వేయటం నేరమని భూగర్భ జలాలు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని చెరువు యజమానికి నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# మహేందర్ రెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ లో మహిళ మృతి

చేవెళ్ల ఫిబ్రవరి 18, (న్యూస్ పల్స్)

చేవెళ్ల మండలం పరిధిలోని పట్నం మహేందర్ రెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కో?యసం వచ్చిన మమత మృతి చెందింది. మృతురాలి సొంత గ్రామం వికారాబాద్ జిల్లా పూడూరు మండల అంగడి చిట్టెంపల్లి గ్రామం. మమత కి వేసిన ఇంజక్షన్ వికటించడం తో మృతి చెందింది అని బంధువుల ఆరోపణ. వైద్యురాలు కండిషన్ బాగాలేదని తెలుసుకొని డాక్టర్ల దగ్గర ఉండి మెహదీపట్నం ప్రీమియర్ హాస్పిటల్ కి తీసుకెళు ్తండగా మార్గమధ్యంలో మృతి చెందినట్టుగా వైద్యులు తెలియజేశారు.

# తెలుగు సినీ ఇండస్ట్రీ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు.తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లు స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు.. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి ఈయన మరణించారు.

# ప్రతిపక్షాల ఫ్లెక్సీలు మాత్రమే తొలగిస్తున్నారు

రంగారెడ్డి

కూకట్ పల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఫ్లెక్సీలను,బ్యానర్లను ఏర్పాటు చేస్తే దానిపై కూడా రేవంత్ రెడ్డి సర్కార్ రాజకీయం చేస్తుందని బీఆర్ఎస్ కార్పొరేటర్లు దుయ్యబట్టారు. గత 14 నెలలలో ఏ గల్లీలో చూసిన ఏ రోడ్డులో చూసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు కానీ జిహెచ్ఎంసి అధికారులు వాటిని చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు. ఎన్ని రోజులుగాలేని నిబంధనలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టినరోజులకి వర్తిస్తాయని అధికారులను కార్పొరేటర్లు ప్రశ్నించారు. కార్పొరేటర్లుగా ప్రజా సమస్యలను జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదు కానీ ప్రజా ప్రతినిధుల పుట్టినరోజు జరగకముందే ఫ్లెక్సీలను తొలగించడం ఎంతవరకు న్యాయమో జిహెచ్ఎంసి అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవాలి.ఇకనుండి ఏ పార్టీ వారైనా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన అదేవిధంగా చర్యలు తీసుకోవాలి కానీ కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఒక న్యాయం... బిఆర్ఎస్ పార్టీకి ఒక న్యాయమంటే బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు , కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వింత ప్రవర్తనతో బిఆర్ఎస్ నాయకులను ఇబ్బందులు పెట్టాలని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారులు చూస్తున్నారు కానీ రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమేనని అప్పుడు అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వడ్డీతో సహా ఖచ్చితంగా చెల్లిస్తామని కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు హెచ్చరించారు.

# ఆసియాను శాసిస్తున్న ఇండియన్ బిలీయనీర్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18,

ఆసియాలోని సంపద చార్టులలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కొన్నేళ్లుగా అగ్రస్థానంలో ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలో పలు భారతీ కుటుంబాలు కూడా చేరాయి.ప్రపంచంలో అత్యంత ధనవంతుడు టెస్లా, స్పేస్ ఎక్, ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్. ప్రస్తుతం డోస్ చైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నారు. కానీ, రెండేమూడేళ్లుగా మస్కే అగ్రస్థానంలో ఉ ంటున్నారు. ఇక ఆసియా ధనవంతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ టాప్ వన్‌లో ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నా.. అగ్రస్థానంలో అంబానీ కుటుంబమే ఉంది. తాజాగా బ్లూమ్‌బెర్గ్ ఆసియాలో అత్యంత సంపన్నులైన 20 జాబితా విడుదల చేసింది. ఇందులో ఆరుగురు భారతీయులు ఉన్నారుఅంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్ల సంపదతో బ్లూమ్‌బెర్గ్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఈ కుటుంబానికి చెందిన ప్రధాన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. దివంగత పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ కుమారుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలో ఈ సంస్థ ఉంది. అతని నివాసం, 27 అంతస్తుల భవనం, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసంగా పిలువబడుతుంది.జాబితాలో రెండోస్థానంలో థాయిలాండ్‌లోని చీరవనాంట్ కుటుంబం, మొత్తం సంపద 42.6 బిలియన్ డాలర్లు. ఇది అంబానీల సంపదలో సగం కంటే తక్కువ. ఈ కుటుంబం ఆహారం, రిటైల్ మరియు టెలికాం యూనిట్లను నిర్వహించే చారోయెన్ పోక్‌ఫాండ్ గ్రూప్‌ను కలిగి ఉంది. బ్యాంక్ సెంట్రల్ ఆసియాతో వారి విజయం, పొగాకు వ్యాపారంతో వారి ప్రారంభం కారణంగా ఇండోనేషియాకు చెందిన హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ల డాలర్ల సంపదతో తదుపరి స్థానంలో ఉంది. జాబితాలో నాల్గవ స్థానంలో భారతదేశానికి చెందిన మిస్త్రీ కుటుంబం ఉంది, ఈ కుటుంబం సంపద 37.5 బిలియన్ల డాలర్లు. ఈ కుటుంబానికి చెందిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఇంజనీరింగ్ నిర్మాణంతో సహా బహుళ రంగాలలో పనిచేస్తుంది. భారతదేశంలోని అతిపెద్ద సమ్మేళన సంస్థలలో ఒకటైన టాటా గ్రూప్‌లో ఈ కుటుంబం గణనీయమైన వాటాను కలిగి ఉంది.ఐదవ స్థానంలో హాంకాంగ్‌లోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన సన్ హంగ్ కై ప్రాపర్టీస్‌ను కలిగి ఉన్న హాంకాంగ్‌కు చెందిన క్వాక్ కుటుంబం ఉంది. ఈ కుటుంబ సంపద 35.6 బిలియన్ల డాలర్లుతైవాన్‌కు చెందిన త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ల డాలర్లతో ఆరవ స్థానంలో ఉంది. ఈ కుటుంబ సంపద ప్రధానంగా కాథే లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఫుబన్ ఇన్సూరెన్స్ నుండి వచ్చింది, అదే సమయంలో రియల్ ఎస్టేట్ మరియు టెలికాం వంటి ఇతర రంగాలలోకి కూడా విస్తరించింది.భారతదేశానికి చెందిన జిందాల్ కుటుంబం 28.1 బిలియన్ల డాలర్ల నికర విలువతో ఏడవ స్థానంలో ఉంది. ఇది ఉ క్కు, శక్తి, సిమెంట్ మరియు క్రీడలు వంటి రంగాలలో వ్యాపార ప్రయోజనాలను కలిగి ఉన్న ప్రసిద్ధ ??క జిందాల్ గ్రూప్‌ను కలిగి ఉంది.థాయ్‌లాండ్‌కు చెందిన యూవిధ్య కుటుంబం ఎనిమిదో స్థానంలో నిలిచింది, వీరికి టీసీపీ గ్రూప్ ఉంది. వీరి సంపద 25.7 బిలియన్ల డాలర్లు. ఈ గ్రూప్ రెడ్ బుల్ అనే ఎనర్జీ డ్రింక్‌ను ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేస్తుంది.బిర్లా కుటుంబం జాబితాలో తొమ్మిదవ స్థానంలో ఉంది. 23.0 బిలియన్ల డాలర్ల నికర విలువతో, ఆదిత్య బిర్లా గ్రూప్ ఆర్థిక సేవలు, మెటల్ మరియు రిటైల్ వంటి పరిశ్రమలలో ఆసక్తిని కలిగి ఉంది.శామ్‌సంగ్‌ను నడుపుతున్న దక్షిణ కొరియాకు చెందిన లీ కుటుంబం 22.7 బిలియన్ల డాలర్ల సంపదతో జాబితాలో పదవ స్థానంలో నిలిచింది.అలాగే, బజాజ్, హిందూజా కుటుంబాలు వరుసగా 20.1 బిలియన్లు 15.2 బిలియన్ల డాలర్ల నికర విలువతో ప్రపంచ వ్యాపార వేదికపై భారతదేశం ప్రభావాన్ని ప్రదర్శిస్తూ టాప్ 20లో ఉన్నాయి.

# ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్.

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ క్రీ.శ. ఫిబ్రవరి 19, 1630వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో శహాజీ, జిజాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ కున్బీ కులానికి చెందినవారు. జిజాబాయికి శంభాజీ తర్వాత పుట్టిన కొడుకులు అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై (పార్వతి) పేరు శివాజీకు పెట్టింది. శివాజీ తండ్రి షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా పనిచేస్తూ మొఘల్ రాజులకు వ్యతిరేకంగా అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. షాజహాన్ దండయాత్ర చేసిన సమయంలో కీలకపాత్ర పోషించాడు. తన సహచరుడిని నిజాంషాహీ ప్రభువు హత్యచేయించడంతో తిరుగుబాటు బావుటాను ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాడు. రాజ్య విస్తరణ కోసం చేసిన యుద్ధాలలో పరాజయాన్ని చవిచూశాడు. తండ్రి వద్ద యుద్ధవిద్యలు, రాజనీతి మెలుకువలు నేర్చుకున్న శివాజీ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనేక నూతన యుద్ధతంత్రాలను రూపొందించాడు. సకలవిద్యలను అవపోసన పట్టిన ఆయన మరాఠాసామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను రచించాడు. 17 సంవత్సరాల వయస్సులోనే సుల్తానులలో యుద్ధాలకు తలపడిన శివాజీ బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. యుద్ధ భయంకరుడుగా పేరుపొందిన అఫ్జల్‌ఖాన్ శివాజీ మెరుపు దాడులు, గెరిల్లా యుద్ధ పద్ధతులు తెలుసుకుని ఆయనను రెచ్చకొట్టేలా శివాజీకి ఇష్టదైవమైన భావానీదేవి ఆలయాన్ని కూల్చివేశాడు. అఫ్జల్ కుట్రలు తెలుసుకున్న శివాజీ ప్రతాప్‌ఘడ్ కోట లోసమావేశానికి అంగీకరిస్తాడు, ముందు జాగ్రత్తగా ఉక్కుకవచాన్ని ధరించి పిడిబాకును దాచుకుని చర్చలకు సిద్ధమవుతాడు. శివాజీ ని అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న అఫ్జల్ కత్తితో శివాజీపై దాడి చేస్తాడు, ఉక్కుకవచం కారణంగా రక్షించబడిన శివాజీ వెంటనే పిడిబాకులో దాడిచేస్తాడు, సైనికాధికారి చేతిలో అఫ్జల్ ఖాన్ మరణించగా మెరుపుదాడుల్లో సైనాన్ని మట్టికరిపిస్తాడు. ప్రతాప్ ఘడ్ యుద్ధంతో శివాజీ కీర్తిప్రతిష్టలు భారతదేశమంతటా వ్యాపిస్తాయి. ఎందరో హిందూ రాజులు ఆయన కు సంఘీభావం తెలియజేస్తారు. అఫ్జల్‌ఖాన్ మరణాన్ని సహించలేని బిజాపూర్ సుల్తాన్ పదివేలమంది అతిబలవంతులైన సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపిస్తాడు. ఐదు వేలమంది మరాఠాయోధులతో హరహరమహా దేవ అంటూ విజృంభించిన శివాజీ వారిని ఊచకోతకోశాడు. శివాజీ పరాక్రమాలను తెలుసుకున్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ముందుజాగ్రత్తగా అపారమైన సైనికశక్తిని, సిద్ది జోహార్ అనే సైనికాధ్యక్షుడిని కొల్హాపూర్‌లో మొహరిస్తాడు. సమీపంలోని పన్‌హాలా కోటలో వందలమంది అనుచరులతో ఉన్న శివాజీ విషయం తెలుసుకుని కోటనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ యుద్ధంలో అతిఎక్కువమంది సైనికులను కోల్పోయిన శివాజీ సంధికి అంగీకరిస్తాడు. ఈ సంధిలో భాగంగా శివాజీ సామ్రాజ్యం స్వతంత్ర్య రాజ్యంగా గుర్తింపు, సిద్ది జోహార్ విజయానికి బహుమతిగా పన్‌హాలా కోట దక్కింది. సుల్తానులతో శివాజీ చేసిన ఆఖరు పోరు పవన్ ఖండ్ యుద్ధం.శివాజీతో యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో ఔరంగజేబు తన మేనమామ షాయిస్తాఖాన్ వెంట లక్షకు పైగా సైన్యాన్ని, ఆయుధాలను ఇచ్చి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తాడు. అయితే మొగల్‌సేనల ముందు మరాఠి సేనలు నిలువలేక పోతారు. ఓటమిని అంగీకరించిన శివాజీ పూణే వదిలి వెళ్లిపోతాడు. శివాజీ నిర్మించిన లాలామహల్ లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పాటుచేసుకుని, శివాజీ దాడి నుంచి ముందస్తుజాగ్రత్తగా పూణే నగరమంతా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసుకుంటాడు. మారువేషంలో వచ్చిన శివాజీ షాయిస్తాఖాన్ గదిలోకి చేరి కత్తితో దాడి చేస్తాడు. గాయపడిన ఖాన్ సైనికుల సహాయంలో ప్రాణాలు దక్కించుని ఔరంగజేబు వద్దకు చేరుతాడు. తిరిగి తన కోటను స్వాధీనం చేసుకున్న శివాజీ సూరత్ నగరం పై దాడి చేసి అపారమైన ధనాన్ని, ఆయుధాలను దోచుకుని తన సైన్యాన్ని బలోపేతం చేసుకునిక్రమంగా మొఘలులు, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటాడు. మొఘల్ సర్దార్‌గా ఉండడానికి అంగీకరించి 23కోటలను, నాలుగు లక్షల రూపాయలను చెల్లిస్తాడు. ఔరంగజేబు తన పుట్టినరోజు సందర్భంగా శివాజీని , అతని ఆరేళ్ల కొడుకు శంభాజీని ఆహ్వానించి నిండుసభలో



అవమానపరుస్తాడు. మరాఠల తిరుగుబాటుకు భయపడి శివాజీని హతమర్చకుండా అతిధిగృహంలోనే బందీచేస్తాడు. చాకచాక్యంతో అక్కడినుంచి తప్పించుకున్న శివాజీ రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ 1674 నాటికీ లక్షమంది సుశిక్షితులైన సైన్యాన్ని, ఆయుధాలను, అశ్వాలను, గుఢాచారి వ్యవస్థను, నౌకావ్యవస్థను ఏర్పాటుచేసుకుంటాడు. శ్రీశైలం వచ్చి అక్కడ భవానీదేవిని ధ్యానిస్తాడు. ఆయన భక్తికి మెచ్చిన దేవి ప్రత్యేక్షమై ఖడ్గాన్ని ప్రసాదిస్తుంది.(ఇప్పటికీ ఆ ఖడ్గం మ్యూజియంలో ఉంది.) మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించాలన్న ఆకాంక్ష, దేవి ఆశీస్సులు ఉన్న ఖడ్గంతో శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నాడు. కొండ కోట ను స్వాధీనం చేసుకోవడానికి అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకున్న తానాజీని పురమాయిస్తాడు శివాజీ. కోట నిర్మాణాన్ని క్షుణ్ణంగాపరిశిలించిన తానాజీ యశ్వంతి అనే ఉడుముకు తాడు కట్టి కొండపైకి విసిరి, ఆ తాడు హాయంతో కోట లోకి ప్రవేశించి కోటను స్వాధీనం చేసుకుంటాడు. అయితే ఈ పోరులో తానాజీ మరణిస్తాడు. కోటను గెలిచాం కాని సింహాన్ని కోల్పోయామని ఆవేదన చెందిన శివాజీ ఆ కోటను సింహఘడ్ గా మార్చాడు. మరాఠాసామ్రాజ్యాన్ని వ్యాపించచేసిన శివాజీకి రాయఘడ్ కోటలో వేదపఠనాల మధ్య క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ఛత్రపతి బిరుదును ప్రదానం చేస్తారు. ఎన్నో కోటలపై దండయాత్రలు చేసిన శివాజీ ఏ మతానికి చెందిన పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. మొగలులకు, సుల్తాన్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొలువులో అనేకమంది ముస్లీంలు ఉండేవారు. సైన్యంలో మూడొంతులు ముస్లింలే. శివాజీకి సర్వసైన్యాధ్యక్షులుగాదౌలత్‌ఖాన్, సిద్ధిక, నావికాదళానికి ఇబ్రహీం ఖాన్, మందుగుండు విభాగానికి అధ్యక్షుడుగా సిద్ది ఇబ్రహీం బాధ్యతలు నిర్వహించేవారు. పరస్త్రీలను మాతృ సమానురాలుగా చూసిన గొప్ప వ్యక్తి శివాజీ. గెరిల్లా విధానంలో పోరాటం, కొత్త ఆయుధాలను కనుగొవడం శివాజీ అవలంభించిన యుద్ధవై?పుణఅయాలే. 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేస్తూ మూడువందల కోటలను తన ఆధీనంలో ఉంచుకుని, లక్షమంది సైన్యాన్ని తయారు చేసిన శివాజీ కొండలపై సాంకేతిక విలువలతో శత్రుదుర్భేధ్యమైన కోటలను నిర్మించడంలో ప్రపంచఖ్యాతిని సొంతం చేసుకున్నాడు. నాసిక నుంచి మద్రాసు వరకు 1200 కిలోమీటర్ల మధ్య 300 కోటలు నిర్మించాడు. తన సామ్రాజ్యంలో అన్ని మతాల వారిని సమానంగా చూసిన ఆయన అనేక దేవాలయాలతో పాటు మసీదులను కూడా నిర్మించాడు. మతసామరస్యానికి ప్రతీకగా సాగిన శివాజీ పరిపాలన ను ఉదాహరించవచ్చు. ఏప్రిల్ 3, 1680న శివాజీ మరణం తరువాత ఆయన కుమారుడు శంభాజీ రాజ్యాపాలన బాధ్యతలు చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా మొగల్‌లను ఎదుర్కొన్నారు. జనరంజకంగా పరిపాలన సాగించాడు.

# ఫ్లై ఓవర్లు కింద గేమింగ్ జోన్స్...

హైదరాబాద్, ఫిబ్రవరి 18, (న

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించిన సంగతి తెలిసిందే. చాలా ప్రాంతాల్లో కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించారు. కొన్ని ఏరియాల్లో అయితే కి.మీ పొడవునా వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లైఓవర్ల కింద చాలా విశాలమైన స్థలాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి నిరూపయోగంగా ఉండగా.. మల్టీ పర్పస్‌గా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఎక్కువ వెడల్పు ఉన్న పైవంతెనలను జీహెచ్ఎంసీ అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటికే షేక్‌పేట ఫ్లైఓవర్‌ను క్రీడా మైదానంలా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.ప్రస్తుతం చాలా కాలనీలకు పార్కులు, ఆట స్థలాల కొరత ఉండగా.. దాన్ని కొంత వరకైనా భర్తీ చేసేందుకు.. ఫ్లైఓవర్ల కింద ఉండే స్థలాన్ని ఉ పయోగించుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సీఎం సూచనల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని ఫ్లైఓవర్లపై అధ్యయనం చేస్తున్నారు. ఎక్కడైతే మల్టీపర్పస్‌గా వినియోగించుకోవటానికి వీలుటుందో వాటిపై అధ్యయనం చేస్తున్నారు. షేక్‌పేట పైవంతెన మొ?త్తం పొడవు 2.5కి.మీ కాగా, 24మీటర్ల వెడల్పుతో దీన్ని నిర్మించారు. 24 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ కింద ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించారు. సీఎం ఆదేశాల మేరకు అక్కడ పార్కు, గేమింగ్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.ఇక ఆరాంఘర్-జూపార్కు కొత్త ఫ్లైఓవర్, జేఎన్‌టీయూ నుంచి మలేషియన్ టౌన్‌షిప్ ఫ్లైఓవర్, కొత్తగూడ కూడలి ఫ్లైఓవర్, లాలాపేట, నాగోల్, కామినేని కూడళ్ల ఫ్లైఓవర్లు కూడా చాలా ఎక్కువ వెడల్పుతో నిర్మించారు. వాటి కింద క్రీడా వసతులు కల్పించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఒకటో పిల్లరు నుంచి రెండో పిల్లరు మధ్య పచ్చదనానికి పాధాన్యం ఇస్తూ మొక్కలు, వాటి చుట్టూ కుర్చీలు, నడక మార్గం ఏర్పాటు చేస్తారు. రెండు, మూడో పిల్లర్ల మధ్య కార్లు, బైకులకు పార్కింగ్ వసతి కల్పిస్తారు. మూడు, నాలుగో పిల్లర్ల మధ్య యోగా సెంటర్, పిల్లల పార్కు, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేయనున్నారు. నాలుగు, ఐదో పిల్లర్ల మధ్య స్కేటింగ్ రింగ్, ఐదు, ఆరో పిల్లర్ల మధ్య బ్యాడ్మింటన్ కోర్టు, సీటింగ్ ఏరియా ఏర్పాటు చేస్తారు. ఆరు, ఏడో పిల్లర్ల మధ్య బాక్స్ క్రికెట్. ఏడు, ఎనిమిదో పిల్లర్ల మధ్య మొక్కలు, కుర్చీలు. ఏర్పాటు చేస్తారు. ఒకటో పిల్లరు నుంచి ఎనిమిదో పిల్లరును కలుపుతూ అంచుల్లో వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తారు.

# న్యాయస్థానం ఆదేశాలను తక్షణమే అమలు చేయాలి -గురుకుల అభ్యర్థుల డిమాండ్

హైదరాబాద్

న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి తమకు న్యాయం చేయాలని గురుకుల అభ్యర్థులు ప్రజాభవన్ వద్ద బైఠాయించారు. భారీగా తరలివచ్చిన అభ్యర్థులు నేరుగా ప్రజాభవానికి చేరుకొని మెట్లపై కూర్చొని తమ నిరసనను తెలియజేస్తున్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెస్ హామిని నమ్మి అన్ని వర్గాల ప్రజలు అధికారంలోకి తీసుకొస్తే ఇలా వ్యవహరించడం ఏమిటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయస్థానం ఆదేశాలను అమలు చేసి గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

# కీసర ఆలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు అధికారుల సమీక్షా సమావేశం

మేడ్చల్

కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసరగుట్ట లో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 26 నుండి మార్చ 1 వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అధికారులు అందరూ కలిసి సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కావలసిన ఏర్పాట్లు అధికారులు చేయాలని సూచించారు. ఎండలు ఉండడం వలన భక్తుల కోసం చల్వ పందిర్లు , మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేయాలని అన్నారు. లైన్ లో వచ్చే సామాన్య ప్రజలకు సులువుగా దర్శనమయ్యే విధంగా కావలసిన బార్కెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆలయం చుట్టూ సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తు తో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఈవో, అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసం

హైదరాబాద్

హైదరాబాద్ లో ఉద్యోగాల పేరిట మోసం చేసిన ఘటన బయటపడింది. నియో సాఫ్ట్వేర్ కంపెనీ పేరుతో చింతల్ కు చెందిన కాళ్ల భార్గవ్ 35 లక్షల వరకు మోసం చేసాడు. బాధితుడు లాలాగూడ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు. దర్యాప్తు ప్రారంభించిన లాలాగూడ పోలీసులు భార్గవ్ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కాళ్ల భార్గవ్ గతంలో జీడిమెట్ల మాదాపూర్ కల్వకుర్తి పోలీస్ స్టేషన్లలో కేసులో నమోదయ్యాయని పోలీసులు తెలిపారు..

=====================

# పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 18,

బర్డ్ ఫ్లూ విజృంభిస్తున్నది. ఇప్పటికే ఏపీలో లక్షలాది కోళ్లు చనిపోయాయి. పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం వాటిల్లింది.. బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో చికెన్ తినొద్దని ప్రభుత్వాలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో ఓ వ్యక్తిలో బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడంతో.. రెండు తెలుగు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఆంధ్ర సరిహద్దుల్లో నుంచి కోళ్లను తెలంగాణలో కిరానివ్వకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. మొన్నటిదాకా కిలో చికెన్ ధర 230 నుంచి 250 వరకు పలకగా.. ఇప్పుడు అది 150 కి పడిపోయింది. దీంతో పౌల్ట్రీ సంస్థలు దారుణంగా నష్టపోతున్నాయి. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ కు డిమాండ్ అమాంతం పడిపోయింది. అయితే బర్డ్ ఫ్లూ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు హైదరాబాదులో దాడులు చేయడం మొదలుపెట్టారు. హైదరాబాదులోని రసూల్ పుర అన్నా నగర్ ప్రాంతంలో అధికారులు తనిఖీలు నిర్వహించగా దిమ్మ తిరిగిపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తనిఖీల్లో పాల్గొన్న అధికారులు ముక్కు మూసుకోవాల్సి వచ్చింది.హైదరాబాద్ నగరంలో విస్తారంగా రెస్టారెంట్లు, హోటళ్లు ఉంటాయి. వీటన్నింటికీ పాతబస్తీలోని కొన్ని ప్రాంతాల నుంచి చికెన్ సరఫరా అవుతున్నది. చికెన్ కు ప్రస్తుతం డిమాండ్ తగ్గడంతో.. దానిని క్యాష్ చేసుకోవడానికి చికెన్ సప్లయర్స్ సరికొత్త మార్గాన్ని అన్వేషించారు. తక్కువ ధరకు కోళ్లను కొని.. వాటి మాంసాన్ని నిలువ చేయడం మొదలుపెట్టారు. ఇలా నిల్వచేసిన మాంసాన్ని హైదరాబాద్ నగరంలోని వివిధ రెస్టారెంట్లకు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారు.. అయితే దీనిపై సమాచారం అందడంతో అధికారులు రసూల్ పుర ప్రాంతంలోని అన్నా నగర్ లో తనిఖీలు నిర్వహించారు. వారు తనిఖీలు నిర్వహించగా ఐదు క్వింటాళ్ల కుళ్ళిన చికెన్ కనిపించింది. పైగా ఆ చికెన్ తీవ్రమైన దుర్వాసన వస్తున్నది. దీంతో షాక్ కు గురికావడం అధికారుల వంతు అయింది. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చికెన్ తక్కువ ధరకు దొరుకుతున్న నేపథ్యంలో.. రెస్టారెంట్లకు పాత రేటుకే సప్లయర్స్ అమ్ముతున్నారు. పైగా తక్కువ ధరకు కోళ్లను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి.. వాటిని వధించి ఇలా చికెన్ నిల్వ చేస్తున్నారు. బ్రాయిలర్ చికెన్ ఎక్కువ కాలం నిల్వ ఉండదు. దానిని నిల్వ ఉంచాలంటే రసాయనాలు వాడాల్సి ఉంటుంది. అలాంటి పనిని కొంతమంది సప్లయర్స్ చేస్తున్నారు. అయితే వారి దుర్మార్గం ఇప్పుడు ఇలా అధికారులతో వెలుగులోకి వచ్చింది.. ఇప్పుడు మాత్రమే కాదు.. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలానే కుళ్ళిన చికెన్ నిలువ చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నాడు అధికారులు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ సప్లయర్స్ తమ ధోరణి మార్చుకోవడం లేదు. అడ్డగోలుగా దోచుకోవడానికి ఇలా కుళ్ళిన చికెన్ అమ్ముతూ.. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.

# 19న బీఆర్ఎస్ కీలక భేటీ

మెదక్, ఫిబ్రవరి 18

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్. ఆ తర్వాత ఫామ్ హౌస్‌కు ఆయన పరిమిత మయ్యారు. ఎవరైనా నేతలు, కార్యకర్తలు వస్తే వారితో కాసేపు ముచ్చటిస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా పార్టీ ఆఫీసుకు సైతం దూరమైన సందర్భాలు లేకపోలేదు. పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండడంతో కేసీఆర్ పనైపోయిందనే చర్చ జరుగుతోంది. కనీసం అసెంబ్లీకి కేసీఆర్ వచ్చి ప్రజా సమస్యలు ప్రస్తావించాలని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పినప్పటికీ బయటకు రాలేదు.ఫిబ్రవరి 19 నాటికి బీఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి కానుంది. ఈ క్రమంలో పార్టీ సిల్వర్ జూబ్లీవేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది ఆ పార్టీ. ఈ క్రమంలో అదే రోజు మాజీ సీఎం కేసీఆర్ సమావేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనికితోడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఏడాది పూర్తి అయ్యింది. రేవంత్ సర్కార్‌కు ఏడాది సమయం ఇవ్వాలని భావించారు కేసీఆర్. అన్నట్టుగానే ఆయన ఇచ్చిన డెడ్ లైన్ పూర్తి అయ్యింది. దీంతో కేసీఆర్ రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ సర్కార్ ఏడాది పాలనపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనిపై నేతలు తలో విధంగా చర్చించుకుంటున్నారు. అధికారం పోయిన తర్వాత కారు పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిపై వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా ఉంటుందని ఆ పార్టీ నేతలు లెక్కలు వేస్తున్నాయి. ఇక్కడే కొత్త సమస్య మొదలైంది. న్యాయస్థానం తీర్పు వచ్చేలోపు బీఆర్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అవకాశాలున్నట్లు మరోవైపు వార్తలు వస్తున్నాయి.ఆ విషయాన్ని కాసేపు పక్కనబెడదాం. ఫిబ్రవరి 19న పార్టీ సమావేశం వల్ల కొత్త పిక్చర్ వస్తుందని ఆ పార్టీ భావిస్తోంది. ఆ రోజు సమావేశానికి రాని నేతలు మిగతా పార్టీలకు వెళ్లిపోవడం ఖాయమని అంటున్నారు. కచ్చితంగా కీలక నేతలంతా 19న మీటింగ్ కు వస్తారని అంటున్నారు. వచ్చే నేతలెవరు? రాకుండా ఉండేదెవరు? తెలుసుకునేందుకు హైకమాండ్ ఈ స్కెచ్ వేసిందని అంటున్నారు.నేతల భేటీలో ఎవరికి ఏయే విభాగాలను అప్పగించాలనే దానిపై ఓ క్లారిటీ రావచ్చని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ నేరుగా బయటకు రాకపోయినా, పార్టీని నడిపించేందుకు సలహాలు, సూచనలు ఇస్తారన్నది కొందరి మాట. తొలుత స్థానిక సంస్థల ఎన్నికలు మార్చి సెకండ్ వీక్ లో ఉంటుందని ఆ పార్టీ భావించింది. ఏప్రిల్ తర్వాత అని చెప్పడంతో సభలను సైతం వాయిదా వేయాలని భావిస్తోంది. పై అంశాలపై బుధవారం జరగనున్న పార్టీ సమావేశంలో ఓ కొలిక్కి రావచ్చని అంటున్నారు.

# మోడీ, రాహుల్ కులాల కుంపట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 18, ( తెలంగాణ రాజకీయాల్లో కొద్ది రోజుల నుంచి టాపిక్ మారిపోయింది. రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ బీసీ కాదని ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని వాదిస్తున్నారు. వెంటనే బీజేపీ నేతలు రాహుల్ గాంధీ కులం, మతం ఏమిటని ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ వాదోపవాదాలు రెండు పార్టీల మధ్య హోరాహోరీగా సాగుతున్నాయి. ప్రతీ రోజూ ఎవరో ఒకరు ఈ అంశంపై చర్చ పెడుతున్నారు. దీంతో బీఆర్ఎస్ గురించి ఎవరూ మాట్లాడటం లేదు. ఆ పార్టీ నుంచి కూడా ఎవరూ ఈ టాపిక్ నుంచి మాట్లాడటం లేదు. బీజేపీ, కాంగ్రెస్ వ్యూహాత్మకంగానే ఈ టాపిక్ అందుకున్నాయని బీఆర్ఎస్ అనుమానిస్తోంది. ప్రధాని నరేంద్రమోదీది బీసీ కులం కాదని ఆయనది అగ్రకులమని అయినప్పటికీ తనను తాను బీసీగా చెప్పుకుని రాజకీయలబ్ధి పొందుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై వారు కాంగ్రెస్ పార్టీ నేతలు వరుసగా స్పందిస్తున్నారు. మోదీ కులాన్ని రాజకీయంగా చర్చకు పెడుతున్నారు. వీరు మోదీని విమర్శిస్తే బీజేపీ నేతలు ఊరకనే ఉండే అవకాశం లేదు. వారు కూడా ఘాటుగా స్పందిస్తున్నారు. రాహుల్ గాంధీని టార్గెట్ చేసి ఆయనది .. ఏ కులం, ఏ మతం అని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ గాంధీ కులమతాలపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేసి .. ఆ ఫాంతో రాహుల్ గాంధీ ఇంటికి వెళ్తే ఏ కులమో తెలుస్తుందని కొంత మంది నేతలు సెటైర్లు వేస్తున్నారు. జగ్గారెడ్డి అయితే నేరుగా స్పందిస్తున్నారు. రాహుల్ గాంధీ బ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తి అని.. హిందువు



అని చెబుతున్నారు. అయితే బీజేపీ మాత్రం రాహుల్ ఇల్లీగల్లీ కన్వెర్టడ్ గాంధీ అని విమర్శలు చేస్తోంది. ఈ రెండు పార్టీల మధ్య తమ అగ్రనేతల, కుల మతాలపై చర్చ మాత్రం తెగడం లేదు. ఈ కుల, మతాల చర్చలోకి భారత రాష్ట్ర సమితి రాలేదు. అయితే ఈ రెండు జాతీయ పార్టీలు కుట్రపూరితంగా కుమ్మక్కు రాజకీయాలు చేసి కుల, మతాలపై చర్చలు పెడుతున్నారని.. తెలంగాణ ప్రజా సమస్యలను చర్చకు రానివ్వడం లేదని ఆరోపిస్తున్నారు. రాహుల్, మోదీలది ఏ కులం, ఏ మతమయితే ఏంటని.. తెలంగాణలో అమలు చేయాల్సిన హామీలను మలు చేయాలని కవిత డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో ప్రజావ్యతిరేకత కాంగ్రెస్ పై పెరుగుతూంటే..దాన్ని చర్చకు రానివ్వకుండా బీజేపీ సహకరిస్తోందని బీఆర్ఎస్ అనుమానిస్తోంది. అందులో రాజకీయం ఉందో లేదో కానీ.. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే తెలంగాణ పొలిటికల్ వార్ ఫిక్సయింది.

# కాంగ్రెస్ ప్రచారం చేసుకోలేకపోతోందా

హైదరాబాద్, ఫిబ్రవరి 18, తెలంగాణలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. కేసీఆర్‌పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. అయితే ఇంకా చాలా హామీలు మిగిలే ఉన్నాయి. అమలు చేసినవాటికన్నా పెండింగ్‌లో ఉన్నవే ఎక్కువగా ఉన్నాయి. దీంతో హస్తం పార్టీకి ఆశించిన మైలేజీ రావడం లేదు. వాస్తవానికి రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు. కానీ, ప్రచారంలో పార్టీ నేతలే వెనుకబడుతున్నారు. అంతర్గత కుమ్ములాటలు, అలకల కారణంగా చేసిన పని చెప్పుకోలేకపోతున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కలిసి కట్టుగా ప్రభుత్వ చేసే పనులను ప్రజలకు చెప్పాలని పెద్దలు కోరుతున్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇదే పనిచేస్తున్నారు. అయినా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో నేతలు విఫలం అవుతున్నారు.మరోవైపు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్‌పై విపక్షాలు బలంగా వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ అనేక వియాల్లో కాంగ్రెస్ పాలనను తప్పు పడుతున్నాయి. హామీలు అమలు చేయలేదని ఎత్తి చూపుతున్నాయి.సీఎంఢిల్లీ నెలనెలా ఢిల్లీకి వెళ్లడాన్ని హైలెట్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్న భావనలోనే ఉంటున్నారు. ప్రతిపక్షాల సోషల్ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో హస్తం పార్టీ సోషల్ మీడియా విఫలమవుతోంది. మరోవైపు పథకాలను కూడా సోషల్ మీడియా వేదికగా పెద్దగా ప్రచారం చేసుకోవడం లేదు. మంచైనా, చెడైనా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే క్షేత్రస్థాయికిచేరుతుంది. దీనిని గుర్తించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. బలంగా గ్రౌండ్ లెవల్‌కు తీసుకెళ్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కొన్ని మంచి పనులు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ. ఇందులో ఫ్రీ బస్సు, రైతు రుణమాఫీ గేమ్ చేంజర్ పథకాలు. కానీ, వీటిని హస్తం నేతలు ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం నాయకత్వ లోపం, వ్యూహాత్మక తప్పిదం. ఉచిత ప్రయాణంతో నెలకు సుమారు రూ.3 కోట్ల రూపాయలు మహిళలకు మిగులుతున్నాయి. దీనిని ప్రచారం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లేదు. ఇక రుణమాఫీతో రైతులకు లక్షల మంది రైతులకు కోట్ల రూపాయల లబ్ధి కలిగింది. కానీ దీనిని కూడా సరిగా ప్రచారం చేసుకోలేకపోయింది. రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కారణంగా కూడా పేద, మధ్య తరగతి ప్రజలకు భారీగా లబ్ధి కలుగుతోంది. దీనిని లెక్కలతో సహా వివరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయింది.ఇదిలా ఉంటే టీపీసీసీ రాష్ట్రంలో క్యాడర్‌ను యాక్టివ్ చేయడంలో విఫలమవుతోంది. బీఆర్ఎస్ ఏ కార్యక్రమం చేసిన క్షేత్రస్థాయిలో సంబురాలు నిర్వహించేది. ఇప్పటికీ ప్రతిపక్షంగా కూడా అదే చేస్తోంది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఎమ్మెల్యేలు, టీపీసీసీ కూడా ఈమేరకు యాక్టివ్ చేయడం లేదు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం కూడా క్యాడర్‌లో నిస్తేజానికి కారణం. మరోవైపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా కూడా కేడర్ యాక్టివ్‌గా లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా టీపీసీసీ చీఫ్, సీఎం మైలేజీ రావడంలో ఎక్కడ లోపం జరుగుతుందో గుర్తిస్తారా లేదా అన్నది తదుపరి చర్యలతోనే తెలుస్తుంది.

==================

# పాపం... దేవేందర్ గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, (న్యూస్ పల్స్)

దేవేందర్‌గౌడ్ ఒకప్పుడు తెలుగు రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీసీ నేత. ఎన్టీఆర్ పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా సుదర్ఘీ రాజకీయ అనుభవం ఉంది. ఎన్టీఆర్ కేబినెట్‌లో బీసీ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్‌లో హోం మంత్రిపనిచేశారు. ఒక దశలో టీడీపీలో నంబర్ 2గా ఎదిగారు. కానీ ఓ తపుపడు నిర్ణయం అతడి రాజకీయ ప్రయాణానికి బ్రేక్ వేసింది. ఇక చంద్రబాబు నాయుకూడా దేవేందర్‌గౌడ్‌ను బాగా ఎంకరేజ్ చేశారు. 1988 నుంచి 2008 వరకు రాజకీయంగా ఎదురు లేకుండా ఉన్నారు. అయితే 2008లో దేవందర్‌గౌడ్ తీసుకున్న ఓ నిర్ణయం అతని రాజకీయ జీవితానికి శాపంగా మారింది. తెలంగాణ ఉద్యమం విషయంలో టీడీపీని వ్యతిరేకించి పార్టీకి రాజీనామా చేశారు.నవ తెలంగాణ పార్టీ స్థాపించారు. ఈ విషయంలో కేసీఆర్ దేవేందర్‌గౌడ్‌కు సారూప్యత ఉంది. కానీ, అది టీడీపీ నుంచి బయటకురావడం వరకే. కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతో ఉవ్వెత్తున ఎగిసారు. రాష్ట్రం సాధించి తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి కూడా అయ్యారు. దేవేందర్‌గౌడ్, కేసీఆర్ లక్ష్యం ఒకటే అయినా కేసీఆర్ బానం సరైన దిశగా పయనించింది. దేవేందర్‌గౌడ్ బానం గురి తప్పింది. నవ తెలంగాణ పార్టీ విఫలమైంది. తర్వాత దేవేందర్‌గౌడ్ మరో తప్పు చేశారు. ఆయన పార్టీని ప్రజారాజ్యంలో విలీనం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటుకు పోటీ చేసి ఓడిపోయారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా ప్రజల నాటి పట్టుకోవడంలో విఫలమయ్యారు. ఆ తర్వాత తన తప్పు అర్థమైంది. దీంతో తప్పు ఒప్పుకుని టీడీపీలో చేరి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. తర్వాత అనారోగ్యంతో క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యాడు.

ఇక చాలాకాలం తర్వాత దేవేందర్‌గౌడ్ మళ్లీ కనిపించారు. టీడీపీతో తన సహచరుడు అయిన రేవంత్‌రెడ్డిచేతుల మీదుగా తాను రాసిన విజయ తెలంగాణ బుక్ ఆవిష్కరింపచేశారు. తొందరపాటు నిర్ణయం కారణంగా రాజకీయాల్లో ఉత్థాన పథనాలకు దేవేందర్‌గౌడ్ ఒక ఉదాహరణ.ఇక నాడు టీడీపీలో దేవేందర్‌గౌడ్ నంబర్ 2గా ఉన్న సమయంలో అట్టడుగున ఉన్నవారు ఇప్పుడు మంత్రులు, ముఖ్యమత్రి అయ్యారు. రేవంత్‌రెడ్డి నాడు ఉనికిలోనే



లేరు. ఇక ఎర్రబెల్లి దయాకర్ ఎమ్మెల్యేగా ఉన్నా పెద్దగా ప్రాధాన్యం లేదు. తలసాని ఉన్నా ఆయనకు ప్రాధాన్యం లేదు. కానీ అనేక మంది టీడీపీ నేతలు టీఆర్ఎస్, అలియాస్ బీఆర్ఎస్‌లో చేరారు. తర్వాత మంత్రులు అయ్యారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరి సీఎం అయ్యారు. మొత్తంగా సరైన సమయంలో నిర్ణయం తీసుకున్న కేసీఆర్, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. దేవేందర్‌గౌడ్ పొలిటికల్ కెరీర్ మాత్రం ముగిసింది.

## కుల గణనకు సహకరించండి

హైదరాబాద్

రాష్ట్ర జనాభా కులగణనాల్లో బీసీల శాతం తక్కువగా ఉందని ప్రతిపక్షాలు విమర్శించడంతో తిరిగి సీఎం రేవంత్ రెడ్డి 10 రోజులపాటు కులగణనను చేపట్టనున్నట్లు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు అన్నారు. అంబర్పేట్ కాచిగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలోని కులగణనను చేపట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. మొన్న జరిగిన కులగనలలో కొంతమంది కుటుంబ సభ్యులు లేకపోవడంతో సమాచారం పూర్తిగా రానందున తిరిగి మళ్ళి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. బీసీల శాతం ఎక్కువగా ఉంటే రిజర్వేషన్ల శాతం ఎక్కువగా ఉండి బడ్జెట్ కూడా పెరుగుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకే సీఎం అధికారులకు కుల గణనపై ఆదేశించారని అన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణాలలో కుల గణనపై అధికారుల పర్యవేక్షణలో పూర్తి చేసి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ఇక ఆన్ లైన్ లో ఇసుక బుకింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 18,

తెలంగాణలో ఇసుక కొరతను తీర్చేందుకు రేవంత్ సర్కారు చర్యలు చేపట్టింది. 24 గంటలు ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఇదే సమయంలో.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) అధికారులు చర్యలు ప్రారంభించారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం చాలాచోట్ల టీజీఎండీసీ ఇసుక రీచ్‌లను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఆయా రీచ్‌ల నుంచి ఇసుక సరఫరా అవుతోంది.గతంలో ప్రభుత్వ రీచ్‌లు, డంపింగ్ యార్డుల్లోని ఇసుక నిల్వల వివరాలను రోజూ మధ్యాహ్నం 12 గంటలకు ఆన్‌లైన్‌లో ఉంచేవారు. 12 తర్వాతే ఇసుక బుకింగ్‌కు అవకాశమిచ్చేవారు.

ఈ విధానాన్ని మార్చుతూ.. 24 గంటల ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఒక లారీ నంబర్‌పై ఒకసారి ఆన్‌లైన్ బుకింగ్ చేసుకుంటే.. ఆ వాహనం అన్‌లోడ్ అయ్యాకే మళ్లీ డీడీ చెల్లించే సదుపాయం ఉండేది.ప్రస్తుతం ఒక లారీ నంబర్‌పై మూడు డీడీలు చెల్లించే అవకాశమిస్తున్నారు. కానీ.. 15 రోజుల్లోపే ఇసుక తీసుకెళ్లాలనే నిబంధన విధించారు.గోదావరి నది తీరం వెంట ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. గోదావరి నదితో పాటు కిన్నెరసాని, ముర్రేడు వంటి నదుల నుంచి ఇసుక యథేచ్ఛగా తరలుతోంది..స్థానికంగా ట్రాక్టర్ యజమానులు మాఫియాగా ఏర్పడుతున్నారు. నదులు, వాగుల నుంచి ఇసుకను డంప్‌లకు చేరవేస్తున్నారు. అక్కడ్నుంచి టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాలకు తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు..అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు సైలెంట్‌గా ఉండటంపై ఆరోపణలు వపిస్తున్నాయి. భవన నిర్మాణాలు ఊపందుకోవడంతో ఇసుకకు డిమాండ్ పెరుగుతోంది. ఇదే అదునుగా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 24 గంటలు ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.రీచ్‌ల్లో అక్రమ ఇసుక దందాకు అవకాశం లేకుండా.. పోలీస్, రెవెన్యూ, టీజీఎండీసీ అధికారులతో ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ టీమ్‌లు నిరంతరం రీచ్‌లను పర్యవేక్షిస్తాయి...ప్రభుత్వ తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో.. ఇసుక తగినంత అందుబాటులోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు. అటు ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని అంటున్నారు

# కవితక్క... కేరాఫ్ సిద్ధిపేట..

మెదక్, ఫిబ్రవరి 18, (

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న కవిత జైలు నుండి బెయిల్ పై బయటకు వచ్చారు. కొద్దిరోజులు పార్టీ స్థితిగతులు అంచనా వేసిన కవిత, ఆ తర్వాత స్పీడ్ పెంచారు. కవితకు బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ లో స్పెషల్ క్రేజ్ ఉంది. పార్టీ క్యాడర్ కూడా ఆమెకిచ్చే గౌరవంలో ఏమాత్రం తక్కువ చేయరు. ఉన్నది ఉన్నట్లు కుండబద్దలు కొట్టడంలో ఎవరైనా కవిత తర్వాతే అంటారు పార్టీ క్యాడర్. అయితే ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలను బట్టి కవిత.. కాస్త బీఆర్ఎస్ అధినాయకత్వానికి భిన్నంగా నడుచుకుంటున్నారని ప్రచారం సాగుతోంది. పలు విషయాలతో విభేదిస్తూ.. తన పని తాను కవిత చేసుకుపోతున్నారట.ఇటీవల శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వాకౌట్ చేసినప్పటికీ కవిత మాత్రం సభలో ఉండిపోయారు. అంతేకాదు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదు. కవిత మాత్రం సర్వేలో పాల్గొని తన వివరాలు అందజేశారు. దీనితో మంత్రులు కూడా కవిత సర్వేలో పాల్గొంది.. మీకేమైంది అంటూ కేటీఆర్, కేసీఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. ఇలా కొన్ని అంశాలలో కవిత తనకంటూ ప్రత్యేకత చాటుకుంటూ.. తనకు ఉన్న ఇమేజ్ ను పెంచుకుంటూ పోతున్నారని టాక్.కాగా ఇటీవల సిద్దిపేటపై కవిత ఫోకస్ పెట్టారని బీఆర్ఎస్ క్యాడర్ భావిస్తోంది. సిద్దిపేట నుండి మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. హరీష్ స్వయాన వరుసకు కవితకు బావ అవుతారు. కేసీఆర్ కుటుంబానికి సమీప బంధువైన హరీష్ రావుకు, కేటీఆర్, కవితలకు మనస్పర్థలు ఉన్నాయని పలుమార్లు వదంతులు వ్యాపించాయి.

ఇలాంటి తరుణంలో కవిత ఇటీవల స్పీడ్ పెంచి ఎక్కువగా సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. పార్టీలో తనకంటూ బ్రాండ్ ఇమేజ్ ఉన్న కవిత కన్ను సిద్దిపేటపై పడిందని, రానున్న ఎన్నికల్లో కవిత పోటీ ఇక్కడి నుండే అంటూ ప్రచారం సాగుతోంది.అలాగే జగిత్యాల నుండి పోటీ చేస్తారని కూడా మరో ప్రచారం సాగుతోంది. కానీ హరీష్ రావుకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే సిద్దిపేటలో కవిత తరచూ పర్యటిస్తున్నారని, రానున్న ఎన్నికలకు ఇప్పటినుండే రూట్ వేస్తున్నట్లు కొందరి అభిప్రాయం. అదే నిజమైతే హరీష్ రావు నెక్స్ట్ పోటీ ఎక్కడి నుండి సాగుతుందనే కోణంలో కూడా చర్చలు సాగుతున్నాయి. మొత్తం మీద మీడియా ముందు మేమంతా ఒకటే అనే నినాదం అంటూ వీరు ప్రచారం సాగిస్తున్నప్పటికీ, విభేదాలు ఉన్నాయ్.. అందుకే సిద్దిపేటపై కవిత ఫోకస్ అంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి ఈ ప్రచారంలో ఎంత మేరకు వాస్తవం ఉందో కానీ, మొత్తం మీద కవిత దెబ్బకు హరీష్ రావు అనుచరులు ఏ క్యాహై అనేస్తున్నారట.

# విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు సూచనలపై వీడియో, ఆడియో, గోడపత్రాలు మరియు కరపత్రాలు ఆవిష్కరణ : జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప ఫిబ్రవరి, 17(భారత శక్తి ):విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు సూచనలపై వీడియో, ఆడియో, గోడపత్రాలు మరియు కరపత్రాలను సోమవారం కడప, కలెక్టరేట్ సభా భవన్ లో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు.విద్యుత్ ప్రమాదాలను అరికట్టుటకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు వీడియో, ఆడియో, గోడ పత్రాలు మరియు కరపత్రాలు దోహదపడతాయని తెలియజేశారు. కేబుల్ నెట్వర్క్ టీవీల ద్వారా ప్రొజెక్టర్ల ద్వారా విద్యుత్ భద్రత నియమాల వీడియో ప్రదర్శించడం వలన ఆకర్షణీయంగా మరియు అర్థం చేసుకోవడానికి సులభంగా ఉంటుంది కాబట్టి విద్యుత్ ప్రమాదాల పై ప్రజలలో అవగాహన మరింత పెంచగలగి విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. ప్రతి ఇంటికి విధిగా ఎర్తింగ్, ప్రమాణాలు కలిగిన విద్యుత్ పరికరాలను ముఖ్యంగా వ్యవసాయ బోర్ల వద్ద భద్రత నియమాలు మరింత విధిగా పాటించాలని అతుకులు లేని వైర్లను ఉపయోగించాలని తెలియజేశారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయి, కావున ఒక్క క్షణం ఆలోచించి విద్యుత్ భద్రతా నియమాలు విధిగా పాటించి విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు.ఇటీవల కాలంలో జిల్లాలో జరిగిన విద్యుత్ ప్రమాదాలు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని మరియు బాధిత కుటుంబాలను శోకసంద్రంలో ముంచెత్తిందని తెలియజేస్తూ మన సమాజ భద్రత మరియు శ్రేయస్సు అత్యంత ముఖ్యమైనవని మరియు మన ఇల్లు మన పరిసరాలు విద్యుత్ ప్రమాదాల నుండి సురక్షితంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రాణం చాలా విలువైనదని ఒక ఇంటి పెద్దని కోల్పోతే ఆ కుటుంబ సభ్యులు పడే వేదన ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇలా ప్రతిదానిపై ప్రభావం చూపుతుందని గుర్తించి ప్రమాదాల నివారణ లక్ష్యంగా విద్యుత్ భద్రత నియమాలు పాటించి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.విద్యుత్ భద్రతా నియమాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమము లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్ రమణ మరియు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్, ఎపిటీఎస్ ఎస్ ఐ ఎస్.లు మధుసూదన్ రెడ్డి, హుస్సేన్ బాషా, అసిస్టెంట్ ఇంజనీర్ నీరజ, శ్రీధర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 18 : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 66 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్ తెలిపారు . అందులోని విద్యార్థులకు పూర్తి పరీక్షలు నిర్వహించి, తదుపరి పరీక్షల కై కొంతమంది విద్యార్థులను హైదరాబాదులోని సరోజినీ హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సంగారెడ్డి జిల్లా పోలీస్ సూపరిండెంట్ సూచనలు మేరకు నేడు సుమారు 32 మంది ఆర్మీ రిజర్వ్ పోలీస్ వారికి నేత్ర పరీక్షలు నిర్వహించామని అన్నారు. అలాగే మొత్తం 250 మందికి అనగా ప్రతిరోజు 30 మంది పోలీసుల చొప్పున వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికే బీసీల ఓట్లు

## బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యం

## జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్




కరీంనగర్, ఫిబ్రవరి 18(భారత శక్తి):కాంగ్రెస్ పార్టీ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డికే బీసీలు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానికి నిదర్శనమే కులగన సర్వేను తిరిగి చేపట్టిందనీ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తూ గడిచిన సంవత్సర కాలంలోనే కనీవిని ఎరుగని రీతిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగ కొలువులను ఇచ్చి మాట నిలబెట్టుకున్నదనీ గుర్తుచేశారు. మంగళవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించినటువంటి దద్దమ్మ ప్రభుత్వం దానికి తోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కాలం వెళ్లదీసి మరోసారి రెండు పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం కుట్రలు కుతంత్రాలు చేస్తుంది దీనికి నిదర్శనమే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం జరిగిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం బిఆర్ఎస్ బిజెపి ఒక్కటై చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలకు పూనుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే మరింత ఉత్సాహంతో నిరుద్యోగ యువతీ యువకులకు చేయూతనందిస్తుందనీ చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే బీసీ కులగణన చేపట్టి దేశంలోనే చారిత్రక నిర్ణయాన్ని లిఖించిందన్నారు.రాబోయే రోజుల్లో బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకంత అనే నినాదాన్ని రాహుల్ గాంధీ పిలుపుమేరకు రేవంత్ రెడ్డి, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ముందుకెళ్తుందని తెలిపారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు పట్టించుకోకుండా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి తిరుపతి రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, నాయకులు కొలగాని అనీల్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సంజయ్ నిధులు తెస్తారా లేక రాజీనామ చేస్తారా?

## కేంద్ర బడ్జెట్ లో కరీంనగర్ కు తీవ్ర అన్యాయం


## బడ్జెట్ ను సవరించాలని వామపక్షాల నిరసన




కరీంనగర్, ఫిబ్రవరి 18(భారత శక్తి):కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందనీ, జిల్లాకు చెందిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులు తీసుకువస్తారా లేక రాజీనామా చేస్తారా అని వామపక్షాలు నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందని సీపీఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శులు మిల్కూరి వాసుదేవ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జూపాక శ్రీనివాస్ లు విమర్శించారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా వామపక్ష పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని,.కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. రైతులకు, కార్మికులతోపాటు పేద ప్రజానికానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రయివేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందన్నారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలని బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ సంస్థల నుంచి రూ. 47వేల కోట్ల వాటాలను ఉపసంహరించుకున్నారని, బీమా రంగాన్ని 100 శాతం ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. రైతులకు, ఆహార రంగాలకు ఇచ్చే సబ్సిడీలో సైతం కోత పెట్టారని, బీమారంగాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రాన్ని గద్దెదించాలన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని, రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తేలేని అసమర్ధులన్నారు. ఇక్కడినుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీ, బండి సంజయ్ కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైనాడన్నారు. తక్షణమే నిధులు తెస్తారా లేక రాజీనామ చేస్తారా ఆలోచించుకోవాల్సిన అవసరముందన్నారు. కార్మిక, రైతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. తెలంగాణలో ఉన్న వనరులను, ఖనిజ సంపదను కేంద్రానికి అప్పజెప్పాలని ఇక్కడున్న బీజేపీ ఎంపీలు చూస్తున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేవలం 40శాతం మందికి అనుకూలంగా ఉందన్నారు. జిల్లాకు ట్రిబుల్ ఐటీ ఐఐఎం నవోదయ సైనిక్ స్కూల్ లాంటి సంస్థలు ప్రకటిస్తారని ఆశించినప్పటికీ నిరాశ ఎదురయింది అన్నారు. జిల్లా ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న కొత్తపల్లి- మనోహరాబాద్, కరీంనగర్-కాజీపేట రైల్వే లైన్ల ఊసే లేదన్నారు.ఈ దేశ సామాన్యులను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈబడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్‌కు పూర్తిగా నిధులను తగ్గించారన్నారు. అంతేకాకుండా మౌలిక అంశాలు విద్యా, వైద్యం, తాగునీరు, రోడ్లుతోపాటు తదితర అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించిన నిధుల కోత విధించారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీలు బయ్యారం ఉక్కఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీల నిర్మాణం, విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రబడ్జెట్‌లో మన వాటా మనం సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. జిల్లా ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని గప్పాలు కొట్టే బండి సంజయ్ జిల్లాకు కొన్ని నిధులైనా సాధించ లేనప్పుడు కేంద్ర మంత్రిగా ఉండి ఏం లాభమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులను రాబట్టాని సూచించారు. వ్యవసాయ రంగంలో, కార్మిక రంగంలో ఉత్పత్తులను పెంచేవిధంగా బడ్జెట్ ఉండాలన్నారు. మహిళలకు ఆహార భద్రత కొరవడిందన్నారు. మహిళలకు భద్రత కల్పించే విధంగాను, ఆత్మహత్యలు, వలసలను నిరోదించే పద్దతిలో బడ్జెట్ ఉండాలన్నారు. బడ్జెట్‌లో మా నిధులు మేము రాబట్టుకునే విధంగా ప్రజలందరిని సమాయత్తం చేసి పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యూ. శ్రీనివాస్,ఎస్.సంపత్,ఎడ్ల రమేష్,కోనేటి నాగమణి, జి రాజేశం,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, కటికనపల్లి బుచ్చన్న యాదవ్, న్యాలపట్ల రాజు, బ్రాహ్మణులపల్లి యుగేందర్, మచ్చ రమేష్ అంజలి, మురళి, సిపిఐ (ఎంఎల్) జిల్లానాయకులు జిందం ప్రసాద్, ఎం మారుతి జి మల్లేష్, అజయ్, సిపిఎం నాయకులు రాయికంటి శ్రీనివాస్, పున్నం రవి, గజ్జల శ్రీకాంత్, కాంపెల్లిఅరవింద్, కాల్వ సురేష్ యాదవ్ ,వినయ్, నవీన్, రఘుపతి, సురేష్ ,రోహిత్ , బోగేష్, సన్నీ,మహేందర్, తదితరులు పాల్గన్నారు.

# పైసలు ఇచ్చినా పాత పాస్ పుస్తకమే

## వర్షానికి తడిచిన పాత పాస్ బుక్స్ నియోగదారులకు అంట కడుతున్న హుజూర్ నగర్ పోస్టాఫీస్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 18:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పోస్టాఫీసులో కొత్త డూప్లికెట్ పాస్ బుక్ కొరకు వెళితే పేజీలన్నీ వర్షానికి తడిచి చిరిగి పోయి పాత వనలకు తడిచిన పాస్ బుక్స్ కస్టమర్లకు పోస్ట్ మాస్టర్ అంటకడుతున్నారు. పోస్టాఫీసులో డూప్లికెట్ సేవింగ్స్ పాస్ బుక్ కావాలంటే రూ.50 చార్జీ వసూల్ చేసి మరీ వర్షానికి తడిచి పేజీలన్ని పాతపడి చిరిగి పోయిన పుస్తకాలు అందజేయడంతో కష్టమర్లు నిరాశ చెందుతున్నారు.

రూ.50 రుసుము వసూల్ చేసి కొత్త పాస్ బుక్ ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం జారీ చేసిన కొత్త పాస్ పుస్తకాలను సరిగా జాగ్రత్త పరచలేక నిర్లక్ష్య నిర్వహణతో వాటిని వర్షంలో తడిపి బాధ్యతారహితంగా కొత్త పాస్‌బుక్ బదులు వర్షానికి తడిసి చిరిగిపోయిన పాస్ బుక్స్ సరఫరా చేయడం సరైన పద్ధతి కాదని దీనిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డికి మహాశివరాత్రికి ఆహ్వానం

## రాజన్న ప్రసాదం, ఆశీర్వచనం అందజేసిన అర్చకులు

## ఎములాడకు రావాలని కోరినం ప్రభుత్వ విప్ అది



కరీంనగర్, ఫిబ్రవరి 18(భారత శక్తి):తెలంగాణ రాష్ట్రంలోనే ధక్షణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు వైభవోపేతంగా జరిగే మహా శివరాత్రి జాతర వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి , మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.

# రాములోరి కళ్యాణానికి సిద్ధం చేస్తున్న గోటి తలంబ్రాలు.



మణుగూరు, ఫిబ్రవరి 18 (భారతశక్తి): ఏప్రిల్ 06న జరిగే శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణానికి భక్తులు ముందే గోటి తలంబ్రాలు సిద్ధం చేసేందుకు కార్యాచరణ చేపట్టారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ వైకుంఠ సీతారామ చంద్రస్వామి దేవాలయము ప్రాంగణంలో భక్తులు రాముల వారి కళ్యాణానికి గోటితో తలంబ్రాలు సిద్ధం చేస్తున్నారు.

ముందుగా వడ్లతో ఆలయ అర్చకులు బాలాజీ శర్మ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వడ్లను గోటితో ఈ రోజు నుండి 11 రోజుల పాటు తొలిచి తలంబ్రాలు సిద్ధం చేసేందుకు మహిళలు, భక్తులు తరలి రావాలని కోరారు.

# విద్యా వ్యవస్థ బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుంది: ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 18:విద్యా వ్యవస్థ బాగుపడితేనే ఆ రాష్ట్రం బాగుపడుతుందని, తరగతి గదిలో విద్యార్థిని తీర్చిదిద్ది ఈ దేశ ఉత్తమ పౌరులును చేసే ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడే ఉద్యమ స్ఫూర్తిగల వ్యక్తులను ఎన్నుకోవాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యకర్త స్థాయి నుండి టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశానన్నారు.

విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ.. ప్రొఫెసర్ హరగోపాల్ తో కలసి అఖిలభారత విద్యా పోరాట యాత్ర చేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యావంతుల వేదిక ఉపాధ్యాయ జేఏసీలో పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాల్లో కొనసాగుతున్ననన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ ఉద్యమంలో అన్ని సమస్యల పట్ల అవగాహన ఉన్నవాడిగా, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసేందుకు, స్పెషల్ టీచర్స్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరి చేయించేందుకు, అన్ని యాజమాన్యాలలో ఉన్న పాఠశాలలను ఒకే ఎడ్యుకేషన్ బోర్డు కిందికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత పది సంవత్సరాలుగా విద్యావ్యవస్థ కుంటుపడిందని, కస్తూరిబా, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని, అందులో పని చేసే సిబ్బందికి బేసిక్ జీతాలు లేవని, హెల్త్ కార్డులు లేవని, వారి జీతం 10వ తారీకు తర్వాతనే పడటం బాధాకరం అన్నారు. వాటన్నింటి సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పనిచేస్తానన్నారు.

ప్రొఫెసర్ కోదండరాం చొరవతో ప్రభుత్వంచే 25వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ కల్పించారు. భవిష్యత్తులో ప్రొఫెసర్ కోదండరాం సహకారంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ఎన్నికల్లో నిలబడుతున్నారని, ఓటుకు నోటు, దావత్ లు ఇచ్చి ప్రలోభాలకు గురి చేస్తున్నారని, లక్షలు ఖర్చు చేసి మంది మార్బలంతో నామినేషన్లు వేస్తున్నారు అటువంటి వారిని నమ్మొద్దని బుద్ధిజీవులైన ఉపాధ్యాయులు, ఆచార్యులు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫిబ్రవరి 27న జరగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఆశీర్వదించాలని పనాల గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ వి. బాబు, ఖమ్మం జిల్లా నాయకులు జంగిపల్లి రవి, బి ప్రసాద్, లేళ్ల నరసింహారావు, సర్దార్, దేవదాస్, రాజేందర్, నాగేశ్వరావు, నల్గొండ జిల్లా నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సౌర విద్యుత్ ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి:వైరా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 18:బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ బోనకల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క ఇంటికి, వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు కరెంట్ బిల్లు వ్యవసాయ మోటార్ బిల్లు వ్యవసాయం భూమి యొక్క సర్వే నెంబరు విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ బోనకల్ విద్యుత్ శాఖ ఏఐ టి మనోహర్ లైన్స్పెక్టర్ లు జి.నరసింహారెడ్డి,పుట్టా. రవి కిరణ్ అక్కిసెట్టి వెంకటేశ్వర్లు లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కే నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అనిమల్స్ పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్, గ్రామ ప్రజలు వట్టికొండ రామకృష్ణ,కొమ్మినేని ఉపేంద్ర, బోయినపల్లి రామయ్య, ఎస్ కే జానీ, ఎర్రగాన్ నాగేశ్వరరావు, మరిది పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలతో జీవనోపాధి

భద్రాచలం, ఫిబ్రవరి 18 (భారతశక్తి): సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి క్రమశిక్షణతో పరిశ్రమలు నడుపుకుంటే సంబంధిత యూనిట్లు లాభాల బాటలో నడవడమే కాక మీరు ఉపాధి పొంది పదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వై టి సి లో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ టూల్స్ డిజైన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ సంస్థలో వివిధ శాఖలతో పాటు నిరుద్యోగులైన గిరిజన యువతి యువకుల సౌలభ్యం కొరకు ఎం ఎస్ ఎం ఈ పథకము ద్వారా వివిధ రకాల చిన్న తరహా పరిశ్రమలు సబ్సిడీ ద్వారా నెలకొల్పి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడం జరిగిందని అన్నారు. యూనిట్ సభ్యులు అందరూ కలిసి కష్టపడి పనిచేసి చిన్న తరహా పరిశ్రమను బాధ్యతగా నడిపించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవాలని, ముడి సరుకులు అధిక ధరలకు కొనకుండా సీజనల్ ప్రకారము కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలన్నారు. మూడి సరుకులు కొనుగోలు చేసిన దగ్గర నుండి తయారుచేసిన వస్తువులు అమ్ముకునే వరకు ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేసుకోవాలన్నారు. త్వరలో ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభిస్తున్నామని, చిన్న తరహా



పరిశ్రమల ద్వారా వివిధ రకాల వస్తువులు తయారు చేసుకొని అమ్మకాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని అలాగే ఈ పరిశ్రమల ద్వారా తయారు చేసే ప్రతి వస్తువు ఇతర రాష్ట్రాలలో మార్కెటింగ్ చేసే విధంగా ప్రణాళికల రూపొందిస్తున్నామని, తయారు చేసే వస్తువు మంచి డిజైన్ గా తయారు చేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు.

సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ సంస్థ వారు అందించే శిక్షణను సభ్యులు శ్రద్ధ పెట్టి విని అర్థం కాకపోతే మరలా అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేసుకోని మీ పరిశ్రమలను లాభాల బాటలో నడుచుకునే విధంగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈఓటిడి సంస్థ డైరెక్టర్ ఉదయ్ కుమార్, శిక్షకుడు విజయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితున్ని పరామర్శించిన జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 18:ఇటీవలి కాలంలో బోనకల్ మండల కేంద్రాలు బైకును కారు ఢీ కొట్టిన సందర్భంలో బైక్ పై వెళ్తున్న గుగులోతు వసంత్రావుకు తీవ్ర గాయాలు అయ్యి ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుగులోతు వసంతరావు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరావు కు సోదరుడు కావడంతో మంగళవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్గిరి లోక్సభ సభ్యుడు ఈటల రాజేందర్ ఆసుపత్రికి వెళ్లి గుగులోతు నాగేశ్వరరావు అన్నయ్య వసంత రావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కొంతమంది నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎదురుగా వస్తున్న వారికి నష్టం జరుగుతుందని, ప్రతి ఒక్కరు రోడ్డు మార్గంలో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సృజన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రసాద్ తో మాట్లాడి గుగులోతు వసంతరావుకు సంబంధించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఆసుపత్రిలో పలు ఇబ్బందులతో బాధపడుతున్న మరి కొంతమంది రోగులను ఈటెల పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెత్తి శుభాస్ రెడ్డి ,శనంపూడి సేది రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి చడా శ్రీనివాసరెడ్డి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, డాక్టర్ శీలం పాపారావు, సేలిందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక అంజయ్య ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,ఛావా కిరణ్ చంద్రశేఖర్, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అసమర్థ ఎంపీల లిస్టులో బండి సంజయ్ అగ్రస్థానం

**సీఎం రేవంత్ రెడ్డి భజన చేయక పోతే బండికి పూట గడవదు**

**ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో డబ్బు దండుకోవడం వల్లే రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడింది**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ పై తీవ్రంగా విరుచుకుపడ్డ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**



కరీంనగర్, ఫిబ్రవరి 18(భారత శక్తి):కూట్లో రాయి తీయనోడు, ఏట్లో రాయితీసినట్టుగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీరు ఉందని, ఓటేసిన కరీంనగర్ ప్రజలకు ఏమి చేయకుండా కాంగ్రెస్ పార్టీని ఏమొహం పెట్టుకొని విమర్శిస్తాడని, నిత్యం వార్తల్లో నిలవడం కోసం కేంద్ర మంత్రి, ప్రతిరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం, మంత్రులపై ఆరోపణలు చేయకపోతే రోజు పూట గడవని పరిస్థితికి చేరుకున్నడని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బండిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. నగరంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బండి సంజయ్ వందలాది మందిని బ్లాక్మెయిల్ చేసి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని జబర్దస్తీ గా కొందరిని టార్గెట్ చేసి డబ్బులు దండుకోవడం వల్లనే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడిపోయిందని, బిజెపి పార్టీలో జరిగిన ప్రచారం వాస్తవం కాదాని ప్రశ్నించారు. వెన్నుపోటు కుట్రలకు కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ బిజెపి పార్టీ అని, నాడు బ్రిటిష్ వారి అడుగులకు మడుగుల పాలసీని అనుసరిస్తూ దేశంలో కులమతాల పేరుతో ప్రజల మధ్య వైశామ్యాలను రగిలించి విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని రాష్ట్ర ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు 8 మంది బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఏ ఒక్కరికి ఒకరిపై ఒకరికి భరోసా లేదని వారి మధ్య సఖ్యత కోల్పోయినట్టు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఉనికి కోసమే బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై గోబెల్స్ విషయ ప్రచారానికి తెగబడుతున్నాడని దుయ్యబెట్టారు. నైతికతలేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఎమ్మెల్యేలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలోని అసమర్థ ఎంపీలలో బండి సంజయ్ అగ్రస్థానంలో నిలబడి రికార్డు సృష్టించబోతున్నాడని ఆరోపించారు.. నాడు కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేస్తే నేడు రాష్ట్రంపై నరేంద్ర మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఓట్లు అడుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దేశంలో లక్షలాది మంది ఉద్యోగాలను తొలగించి నేడు పట్టభద్రులను ఓట్లు అడగడం బిజెపి పార్టీకి తగదన్నారు కేవలం ముస్లిం మైనారిటీల మీద ఏదో ఒకటి మాట్లాడి శాంతి సామరస్యాలతో ఉన్నటువంటి తెలంగాణలో మత వైశాల్యాలను రగిలించి ప్రజల మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ పబ్బం గడుపుకోవాలని బండి సంజయ్ నిత్యం వార్తల్లో ఉండేందుకు అనవసరమైన వ్యాఖ్యలకు తెర లేపుతున్నాడని ఆరోపించారు.

ముస్లిం మైనారిటీల మీద విమర్శలు మాని మెజార్టీగా నిన్ను గెలిపించిన సమాజానికి నువ్వు ఏ విధమైనటువంటి న్యాయం చేశావు చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు నీ పార్లమెంటరీ ఆఫీసులో దొంగ దీక్ష చేసి ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకపోయినా దీక్ష మొదలుపెట్టిన 8 గంటలకే ఆకాశం వుడి పడ్డట్లు గ్యాస్ కట్టర్లతో హంగామా చేయించుకున్న అంశం పరిశీలిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు నీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ బయటపడింది అన్నారు. సర్వే సంస్థలు స్పష్టంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవబోతున్నాడని చెబుతున్నాయని ఈ అంశాన్ని పసిగట్టిన బండి సంజయ్ తన తొండి ప్రయత్నాలతో కాంగ్రెస్ పార్టీపై ముస్లిం మైనార్టీలపై అనవసరమైన విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు. రాబోయే 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి పరిపాలిస్తుందన్నారు. ఈ సమావేశం లో తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్యా,జి డి రమేష్,దన్న సింగ్,అర్ష మల్లేశం, భూమా గౌడ్, గంట శ్రీనివాస్,దండి రవి,అస్తపురం రమేష్,నగేష్ ముదిరాజ్,మసుమ్ ఖాన్,మెరాజ్,సిరాజ్,ఖలీల్, బషీర్,రాజకుమార్,సుదర్శన్,ఊరడి లత, ముల్కల కవిత,అస్తపురం తిరుమల,షబానా మహమ్మద్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్.



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 18(భారత శక్తి):మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో మంగళవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్, ఉద్యానవన అధికారి కల్యాణి,వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసరు రాజేష్ లతో హాజరైనారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ,వివిధ కేంద్ర ప్రభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై రైతులందరికీ అవగాహన ఉండాలని,విధి విధానాలు తెలుసుకోవాలని ,తద్వారా పథకాల వినియోగం జరిగి లబ్ది చేకూరుతుందని తెలిపారు. అదే విదంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన,నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ వంటి పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానవన అధికారి కల్యాణి,ఆయిల్ పామ్ సాగు,సబ్సిడీ వివరాలు,సూక్ష్మ సేద్య పరికారాలపై సబ్సిడీ,పందిరి కూరగాయల సాగు,ఆయిల్ పాములో అంతర పంటగా కొకోవా సాగు,తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,ఎస్ బీ ఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాలపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అధికారి రాజేష్ రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన,పశు సంవర్ధక శాఖ,ఉద్యానవన శాఖ,మత్స్య శాఖ, పట్టు పురుగుల పెంపకం,తేనెటీగల పెంపకం వంటి అంశాలపై రైతులకు కావలసిన సమాచారం కోసం సంబంధిత శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి వ్యవసాయ శాఖ తోడ్పడుతుందని తెలిపారు. సమావేశంలో పంచాయతి కార్యదర్శి సవ్య,రైతులు కమల మనోహర్,ఫిరోజ్,రాయమల్లు,ఆసంపెల్లి రాజయ్య,గౌస్ ఖలీమ్ ,ముజఫర్,మహేందర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,కారొబార్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులు పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### -మట్టి పరీక్షలను సామర్థ్యం మేరకు నిర్వహించాలి

### -ఉపాధి హామీ ద్వారా రైతుల పొలాల్లో నీటి గుంటలు ఏర్పాటు

### -సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 18:ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను, శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట, ఆయిల్ పామ్ సాగు, విద్యుత్, ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు.ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని, అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి18:భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులు, మట్టి తరలింపు, తదితర విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులలో భాగంగా తీసిన మట్టిని ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తరలింపు జరగాలన్నారు. మట్టి తరలింపునకు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్గత రోడ్డు( అప్రోచ్ రోడ్డు)ను నిర్మించాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న చోట్ల రాత్రి వేళలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలించే వాహనాల నమోదు కోసం జంక్షన్, చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి రెవెన్యూ, పోలీస్, సాగునీటి పారుదల, మున్సిపల్ శాఖల సిబ్బందితో 24 గంటల పాటు పర్యవేక్షణ, తనిఖీ ఉండేటట్టు చూసుకోవాలన్నారు. పూడికతీత మట్టి కావాలనుకునేవారు క్యూబిక్ మీటర్ కు రూ. 72 చెల్లించి తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, మున్సిపల్, కుడా, సాగునీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 2023 ప్రపంచకప్ తర్వాత 9 వన్డేలే.. ఈ సన్నద్ధత సరిపోతుందా..?

: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి మరికొన్ని గంటలే సమయం ఉంది. భారత బృందం ఇప్పటికే దుబాయ్ చేరుకొంది. ఈసారి టీమ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్ డెప్త్ ఎక్కువగా ఉందని విశ్లేషకులు అంగీకరిస్తున్నారు. కాకపోతే వన్డే ఫార్మాట్‌కు సన్నద్ధతే కొంత ఆందోళనకరంగా ఉంది. 2017 నుంచి ఐసీసీ వన్డే టోర్నమెంట్ల సమయంలో సన్నద్ధతతో పోలిస్తే ఈసారి పరిస్థితి అంత గొప్పగా ఏమీలేదు. ప్రతి ఫార్మాట్‌కు ఓ వ్యూహం ఉంటుంది. దానికి అలవాటు పడాలంటే కనీస సన్నద్ధత అవసరం. టీమ్ ఇండియా 2023 ప్రపంచకప్ తర్వాత నుంచి ఎలా సిద్ధమైందో చూద్దాం..

భారత్ 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్స్‌లో ఓటమి తర్వాత ఈ ఫార్మాట్లో ఆడిన మ్యాచ్‌లు చాలా తక్కువగా ఉన్నాయి. మనకంటే తక్కువ ఆడిన జట్టు కేవలం ఐర్లాండ్ మాత్రమే.

చివరివరకు గందరగోళం..

ఇంగ్లండ్‌లో సిరీస్ నాటికి కూడా టీమ్ ఇండియా జట్టు పూర్తిగా సన్నద్ధం కాకపోవడం గమనార్హం. ఈ సిరీస్ సమయానికి జట్టులో స్థానంపై అయ్యర్‌కే అనుమానం ఉంది. ఈ విషయాన్ని నాడు తొలి మ్యాచ్ అనంతరం అయ్యర్ మాట్లాడుతూ.. కోహ్లీ లేకపోవడం వల్లే తనకు అవకాశం వచ్చిందన్నాడు. అర్ష్‌దీప్, హర్షిత్‌రాణా విషయంలోనూ ఇదే గందరగోళం. ఓపెనర్‌గా రోహిత్ భాగస్వామి ఎవరనేదానిపై గిల్, యశస్వీల మధ్య దోబూచులాట. వరుణ్ చక్రవర్తి పరిస్థితి కూడా ఇదే.

గతంతో పోల్చుకొంటే సన్నద్ధత తక్కువే..

2017లో ఛాంపియన్స్ ట్రోఫీకి ఏడాది ముందు భారత్ 11 వన్డేలు ఆడగా.. 26 మంది ఆటగాళ్లకు అవకాశం లభించింది.

2019 ప్రపంచకప్‌నకు ముందు 27 మ్యాచ్‌లు ఆడగా.. 26 మంది ఆటగాళ్లతో ప్రయోగాలు చేసింది.

# ఆ బంతితో నా కాలు విరగ్గొడతావా..? బౌలర్‌ను మెచ్చుకున్న రోహిత్



ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ లో తొలి మ్యాచ్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. ఇప్పటికే దుబాయ్ చేరుకుని ప్రాక్టీస్‌లో నిమగ్నమైన భారత ఆటగాళ్లు నెట్స్‌లో తీవ్ర సాధన చేస్తున్నారు. ఇక ఇటీవలే ఫామ్ అందుకుని జోరు మీదున్న కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడు పెంచాడు. నెట్స్‌లో అన్ని రకాల షాట్లు ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. అయితే.. అతడిని ఓ లోకల్ బౌలర్ తన బంతులతో ఇబ్బంది పెట్టాడు. ఈ విషయాన్ని స్వయంగా హిట్‌మ్యానే వెల్లడించాడు.

నెట్స్‌లో స్థానిక లోకల్ పాస్ట్ బౌలర్ అవాయిస్ అహ్మద్ తన పదునైన బంతులతో రోహిత్‌ను పరీక్షించాడు. ఇన్‌స్వింగింగ్ యార్కర్లు సంధించి ఇబ్బంది పెట్టాడు. ట్రైనింగ్ సెషన్ పూర్తయిన తర్వాత ఆ బౌలర్‌ను రోహిత్ ప్రశంసించాడు. 'క్లాస్ బౌలర్' అంటూ అతడిని మెచ్చుకున్నాడు. "నువ్వు ఇన్‌స్వింగింగ్ యార్కర్లతో నా కాలు విరగ్గొట్టేందుకు ప్రయత్నించావు. గొప్ప బౌలింగ్. మా ట్రైనింగ్ సెషన్‌లో మీరంతా సహాయం చేసినందుకు కృతజ్ఞతలు'' అంటూ అతడి బౌలింగ్‌ను కొనియాడాడు.

ఇక గత కొంతకాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న రోహిత్ శర్మ ఇటీవల ఇంగ్లాండ్‌తో రెండో వన్డేలో సెంచరీతో చెలరేగిన విషయం తెలిసిందే. 119 పరుగులు చేసి తిరిగి తన మునుపటి ఫామ్‌ను అందుకున్నాడు. తనదైన షాట్లను అలవోకగా కొడుతూ పాత రోహిత్‌ను గుర్తు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్‌తో పాటు మరో స్టార్ బ్యాటర్ కోహ్లీ కూడా తిరిగి ఫామ్‌లోకి రావడం టీమ్‌ఇండియాకు శుభపరిణామం. ఈ టోర్నీయే వీరికి చివరిదని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. గొప్పగా రాణించి, టీమ్‌ఇండియాకు మరో ఐసీసీ ట్రోఫీ ని అందించాలని అభిమానులు కోరుతున్నారు.

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఈ నెల 20న దుబాయ్ వేదికగా బంగ్లా తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న మ్యాచ్‌లో.. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ()తో 23న తలప

# అతడితో జాగ్రత్త.. మన గేమ్‌ను దెబ్బతీయొచ్చు : రోహిత్ సేనకు హర్భజన్ హెచ్చరిక



పాకిస్థాన్ ఆతిథ్యంలో జరిగే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ )కి అంతా సిద్ధమైంది. పాకిస్థాన్‌లో ఆడేది లేదని టీమ్‌ఇండియా తేల్చి చెప్పడంతో.. ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌కు మార్చిన విషయం తెలిసిందే. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాక్ మ్యాచ్ ఈనెల 23న దుబాయ్ వేదికగా జరగనుంది. దీనిపై రోహిత్ సేనను టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ హెచ్చరించాడు. పాక్ క్రికెటర్ ఫకర్ జమాన్ ఉద్దేశించి వ్యాఖ్యలు చేశాడు. "భారత్ నుంచి గెలుపును దూరం చేసిన అనుభవం ఫకర్‌కు ఉంది. అతడితో జాగ్రత్త.. మన విజయావకాశాలను దెబ్బతీయొచ్చు'' అని తన యూట్యూబ్ ఛానల్ వేదికగా వెల్లడించాడు.

వన్డేల్లో భారత్‌పై ఫకర్‌కు మంచి రికార్డు ఉంది. టీమ్‌ఇండియాపై ఆడిన ఆరు మ్యాచుల్లో 46.80 సగటుతో 234 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ 82.39గా ఉంది. ఇదిలా ఉంటే.. ఈనెల 23న దుబాయ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ గురించి పలువురు మాజీలు తమ అంచనాలు ఇప్పటికే వెల్లడిస్తున్నారు. దాయాదుల మధ్య జరిగే పోరులో గొప్ప ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఎవరో ఇటీవల టీమ్ఇండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్‌సింగ్ ( , పాక్ మాజీ కెప్టెన్లు ఇంజమామ్ , షాహిద్ అఫ్రిదీ అంచనా వేశారు. మ్యాచ్ విజయంలో కీలకంగా ఏ ఆటగాళ్లు మారుతారన్న ప్రశ్నకు.. టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య పేరును యువరాజ్ చెప్పాడు. రిజ్వాన్ పేరును అఫ్రిదీ పేర్కొనగా.. ఇంజమామ్.. ఫకర్ జమాన్ పేరు సూచించిన సంగతి తెలిసిందే.

FONT SIZE




# ఆ స్టార్లు లేరు.. ఈ బౌలర్ల పైన ఓ కన్నేయండి

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి స్టార్ పేసర్లు వైదొలిగారు. గాయాలు, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అందులో భారత్ నుంచి జస్‌ప్రీత్ బుమ్రా ఉండగా.. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ కూడా ఆ జాబితాలో చేరిపోయారు. అయితే, వీరు లేరని అభిమానులు బాధపడాల్సిన అవసరం లేదు. ఈసారి ట్రోఫీలోనూ అందరి దృష్టిని ఆకర్షించే స్టార్లూ లేకపోలేదు. మరి ఆ జాబితాలో టాప్ బౌలర్లు ఎవరో ఓసారి చూద్దాం..

షమీ.. ఐసీసీ ట్రోఫీలంటే చాలు

టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడంతో ఆ బాధ్యత ఇప్పుడు సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీపై పడింది. దాదాపు 400కి రోజులకు పైగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న షమీ.. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో ఆడి బౌలింగ్ లయను అందుకొన్నాడు. ఎక్కువగా వికెట్లేమీ తీయకపోయినప్పటికీ మునుపటిలా ఉత్సాహంగా ఉండటం అభిమానులను ఖుషీ చేస్తోంది. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఓ మాదిరిగా ప్రదర్శన చేస్తే షమీ.. ఐసీసీ టోర్నీల్లో మాత్రం విజృంభించేస్తాడు. అందుకు చక్కటి ఉదాహరణ గత వన్డే ప్రపంచకప్. ఆ టోర్నీలో కేవలం 7 మ్యాచుల్లోనే 24 వికెట్లు తీసి టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. బుమ్రా కూడా 20 వికెట్లు తీసినప్పటికీ.. అన్ని మ్యాచులూ ఆడాడు. మరోసారి అతడి నుంచి అలాంటి ప్రదర్శననే అభిమానులు ఆశించడం సహజమే.

పాక్ తురుపుముక్కగా షహీన్ షా

పాకిస్థాన్ ఆతిథ్యంలోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది.

# నెట్టింట ఇనయ సుల్తానా ఆమె ప్రియుడు ఫొటోలు వైరల్ రోమాంటిక్ ఫొటోలు షేక్ చేసిన ఇనయ

తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి. బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్ల వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి. తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఇనయాతో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నీ డిలీట్ చేసి పారేశాడు. నా లైఫ్, నా ఛాయిస్, నా ప్రాబ్లమ్స్, నా తప్పులు, నా పాఠాలు. మీరు నా గురించి మాట్లాడే ముందు మీ సొంత సమస్యలపై దృష్టిపెట్టండి. నా జీవితం గురించి చెప్పడానికి ఇది నీ కథ కాదు' అంటూ కొటేషన్లు రాస్తుంది ఇనయా. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండింగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హోటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్దిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు (గౌతమ్)



కనిపించడం లేదు.. బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే' అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్. పెళ్లా.. అబబ్బే.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్నపిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి' అని అన్నాడు గౌతమ్. మా రిలేషన్ గురించి చాలామంది కామెంట్లు పెడుతున్నారు. వీళు ఎంత కాలం కలిసి ఉంటారులే అని అంటున్నారు. వాటిని నేను కేర్ చేయను. అయినా మా రొమాంటిక్ ఫొటోలు బాగున్నాయి కదా చూసి ఆనందించాలి.. కానీ ఇలా బ్యాడ్ కామెంట్స్ పెట్టడం ఏంటి?





# శంభాజీ గురించి స్కూల్లో ఎందుకు చెప్పలేదు..: 'ఛావా'పై మాజీ క్రికెటర్ ప్రశ్నలు వైరల్

శంభాజీ మహారాజ్ జీవిత కథను 'ఛావా'తో ( ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చూపించారు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్. మరాఠా సామ్రాజ్యాన్ని పరిపాలించిన రెండో పాలకుడి పాత్రలో విక్కీ కౌశల్ జీవించేశారు. ఫిబ్రవరి 14న విడుదలైన ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా దీనిపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించిన ఆయన కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు.

"ఈరోజే 'ఛావా' చూశాను. ధైర్యం, నిస్వార్థం, తన పనిపై అంకితభావం.. ఇలా ఎన్నో విషయాలు కలిసిన గొప్ప కథ. నిజయతీగా ఒక ప్రశ్న వేయాలనుకుంటున్నా.. మనకు ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి పాఠశాలలో ఎందుకు నేర్పించలేదు? ఆయన గురించి పుస్తకాల్లో ఎక్కడా ప్రస్తావించలేదు!. కానీ అక్బర్ గొప్ప నాయకుడని.. న్యాయంగా పాలించిన చక్రవర్తి అని నేర్పించారు. అంతే కాదు.. దిల్లీలో ఓ పెద్ద రహదారికి ఔరంగజేబు రోడ్డు అని పేరు కూడా పెట్టారు. అలా ఎందుకు చేశారు ?" అని తన పోస్ట్‌లో ప్రశ్నించారు.

ఆకాశ్ చోప్రా పోస్ట్‌పై నెటిజన్లు వారి అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఓ యూజర్ మీరు చరిత్ర నేర్చుకోలేదా అని అడగ్గా ఆకాశ్ చోప్రా అతడికి సమాధానమిచ్చారు. 'నేను టాపర్‌ని. చరిత్రలో నాకు 80 శాతం మార్కులు వచ్చాయి' అని రిప్లై పెట్టారు. కొందరు ఈ మాజీ క్రికెటర్ ప్రశ్నలను సమర్థిస్తుండగా.. మరికొందరు మాత్రం దీన్ని వివాదాస్పదం చేయొద్దని అంటున్నారు.

మరోవైపు దేశవ్యాప్తంగా 'ఛావా' అదరగొడుతోంది. తొలిరోజే రూ.31 కోట్లు వసూళ్లు చేసిన ఈ సినిమా ఇప్పటివరకు రూ.121 కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి (%జష్ట్రఘ్ఘుబఘు ఞఫవర్ జశీశ్రీశ్రీవఱశీఅం%). బాలీవుడ్ చరిత్రలో ఏ హిస్టారికల్ మూవీకి ఈ స్థాయిలో ఓపెనింగ్స్, కలెక్షన్లు రాలేదని తెలిపాయి. విడుదలైన తర్వాత సినిమాకు వచ్చిన ఆదరణతో మరికొన్ని షోలను పెంచారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,670 షోలను ప్రదర్శిస్తున్నారు. విక్కీ కౌశల్ శంభాజీగా కనిపించిన 'ఛావా'లో ఆయన భార్య యేసుబాయిగా రష్మిక ఆకట్టుకుంటున్నారు. ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా నటించారు.

# బ్యూటీ ఫైటింగ్ ఏ ఓటీటీ

ఆకర్షించే అందం, మెప్పించే నటనతో ఓ వైపు తెరపై సందడి చేస్తూనే.. ఓటీటీ వేదికగా వైవిధ్యమైన కథలతో మురిపిస్తున్నారు మన అందాల తారలు. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించే సినిమాల్లో నటించినా.. ఏడాదిలో ఒక్క ప్రాజెక్టుతోనైనా ఓటీటీలో అడుగుపెడుతున్నారీ అగ్రతారలు. ఇప్పుడు ఆ బాటలోనే ప్రస్తుతం కొంత మంది భామలు అధికారం చెలాయించే 'అక్క'గా, ప్రతీకారం తీర్చుకునే తల్లిగా.. ఇలా భిన్నమైన వెబ్‌సిరీస్‌లు, చిత్రాలలో శక్తిమంతమైన పాత్రలతో సందడి చేయడానికి ముస్తాబవుతున్నారు. మరి ప్రేక్షకులు సైతం బ్రహ్మరథం పడుతున్న ఈ ఓటీటీ బొమ్మలో పోరాటాలు చేస్తున్న ఆ తారలెవరూ? వారి సినిమాల విశేషాలేంటో తెలుసుకుందాం.

చైన్నైలో జరిగిన ఒక అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ ముగ్గురు వ్యక్తుల జీవితాలను ఎలా ప్రభావితం చేసిందనే కథాంశంతో రూపొందిన చిత్రమే 'టెస్ట్' అగ్ర కథానాయిక నయనతార ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఎస్.శశికాంత్ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదల పలుసార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవలే దీన్ని ఓటీటీలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలుపుతూ.. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నట్లు వెల్లడించింది చిత్రబృందం. ఇందులో నయన కొన్ని పోరాట ఘట్టాల్లో భాగమైనట్లు సమాచారం.

ఓటీటీ వేదికగా సందడి చేయడానికి సిద్ధమైన మరో కథానాయిక కీర్తి సురేశ్ (%ఖవవతీష్ట్రం ూబతీవంష్ట్ర%). ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న సిరీస్ 'అక్క' (%ూనిఎఖ%). భారీ బడ్జెట్‌తో యశ్ రాజ్ ఫిల్మ్స్ దీన్ని నిర్మిస్తోంది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. "పెర్నూరు అనే కల్పిత నగరానికి చెందిన ఓ అమ్మాయి 'అక్క'లపై ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. కానీ..అక్కడ అధికారానికి మారు పేరు 'అక్క' అంటూ



ఇటీవలే ఈ సిరీస్ టీజర్‌ను నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. ఇందులో కీర్తి శక్తిమంతమైన లేడీ డాన్ పాత్రలో కనిపించనుంది. రాధికా ఆప్టే మరో నాయికగా నటిస్తున్న ఈ సిరీస్ చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.

'రక్త్‌బ్రహ్మాండ్'తో మరోసారి యాక్షన్..

'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్' లాంటి వెబ్‌సిరీస్‌లతో ఓటీటీ వేదికగా ఇప్పటికే ప్రేక్షకుల్ని పలకరించింది అగ్రతార సమంత( ఇప్పుడు 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' అనే సిరీస్‌తో ముచ్చటగా మూడోసారి సందడి చేయడానికి సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ వెబ్‌సిరీస్‌ను అనిల్ బార్వే రూపొందిస్తున్నారు. రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్న మొదటి యాక్షన్ సిరీస్ ఇదే కావడం విశేషం. ఇప్పటి వరకూ భారతీయ సినిమా తెరపై రాని సరికొత్త కథాంశంతో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో సమంత భారీ ఫైటింగ్ సన్నివేశాలు చేయనుందట. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ సిరీస్‌లో ఆదిత్య రాయ్ కపూర్, వామికా గబ్బీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మరి 'రక్త్ బ్రహ్మాండ్'తో మరోసారి యాక్షన్ బాట పట్టిన సమంత.. ఈసారి ప్రేక్షకులను ఎలా అలరించనుందో చూడాలి.


"తల్లి ఆశీర్వాదం ఎప్పుడూ తోడుంటుందంటారు.. కానీ ఆమె బిడ్డ విషయంలో మాత్రం అది శాపంగా మారింది" అంటూ ఇటీవలే కథానాయిక తాప్సి తన రాబోయే 'గాంధారి' చిత్రాన్ని ప్రకటించింది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో తాప్సి ప్రతీకారం తీర్చుకునే తల్లిగా ఓ శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనుంది.

# నా కెరీర్‌లో ఏదీ ప్లాన్ చేసుకోలేదు: విజయ్ సేతుపతి

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి స్టార్‌గా ఎదిగారు విజయ్ సేతుపతి (%ఎఱయిఖఎ రావ్ష్ట్రబజుూఫ్ష్ట్రఋ%). భిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రయోగాత్మక చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఆయన ఓ కాలేజీ ఈవెంట్లో విద్యార్థులతో మాట్లాడారు. వారికి కొన్ని సలహాలిచ్చారు. అలాగే తాను అజిత్‌తో కలిసి స్క్రీన్ పంచుకోకపోవడం గురించి స్పందించారు.

సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని విజయ్ సేతుపతి సూచించారు. "సోషల్ మీడియాలో మీరు చూసే ప్రతిదాన్ని నమ్మొద్దు. ఎందుకంటే మీ మనసును లక్ష్యంగా చేసుకొనే అనవసరమైన కంటెంట్ అందులో చాలా ఉంటుంది. తెలివిగా ఆలోచించి ముందడుగు వేయాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయం ఎంతో విలువైనది. అది గడిచిన తర్వాత మాత్రమే దాని విలువను గ్రహిస్తారు. సంతోషంగా జీవితాన్ని గడపండి" అని విద్యార్థులకు వివరించారు.

విజయ్ సేతుపతి, అజిత్ కుమార్ (%ూఌయిత్ష్ట్ర ఖబఎుతీ%) కలిసి స్క్రీన్‌పై కనిపించాలని చాలామంది అభిమానులు కోరుకుంటున్నారు. ఈవిషయంపై విజయ్ మాట్లాడుతూ.. "గతంలో అజిత్‌తో కలిసి వర్క్ చేసే అవకాశం వచ్చింది. కానీ, కొన్ని కారణాల వల్ల ఆ సినిమాలు పట్టాలెక్కలేదు. అజిత్ గొప్ప నటుడు, మంచి వ్యక్తి. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను. నా కెరీర్‌లో ఏదీ ప్లాన్ చేసుకోలేదు. వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకుసాగుతున్నా" అని తెలిపారు. గతేడాది 'మహారాజ' సినిమాతో చక్కటి విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు విజయ్ సేతుపతి. ప్రస్తుతం ఆయన 'ఏస్', 'ట్రైన్' చిత్రాల్లో నటిస్తున్నారు. మిస్కిన్ దర్శకత్వంలో రానున్న 'ట్రైన్'లో శ్రుతిహాసన్, నాజర్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. అరుముగ కుమార్ స్వీయదర్శకత్వంలో




'ఏస్' రూపొందుతోంది.

# దర్శకుడు బైక్ మీద వస్తున్నాడని కారు బహుమతి

ఏదో ఒకటి సాధించాలని ప్రయత్నించే ప్రతి ఒక్కరి గుండెల్లో మా చిత్రం నిలిచిపోతుందన్నారు ప్రదీప్ రంగనాథన్ ( ఆయన కథానాయకుడిగా... అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ). అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ కథానాయికలు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేశ్, కల్పాతి ఎస్.సురేశ్ నిర్మించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 21న మైత్రీ సంస్థ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. దర్శకులు హరీశ్ శంకర్ సాయిరాజేశ్, కిశోర్ తిరుమల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకని ఉద్దేశించి ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ "జీవితంలో ముందుకు వెళ్లాలనుకున్న ఒక మామూలు కుర్రాడి కథ ఇది. ప్రయత్నిస్తూ ఉంటే, ఏదో ఒక రోజు అనుకున్నది తప్పకుండా సాధిస్తామని ఈ చిత్రంతో చెబుతున్నాం" అన్నారు.

# విశాల్ మెగామార్ట్, మొబిక్విక్, సాయి లైఫ్ సెన్సెన్స్.. ఒకేరోజు మూడు పబ్లిక్ ఇష్యూలు

హ్యుందాయ్, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ వంటి పేరు మోసిన కంపెనీలు ఇప్పటికే పబ్లిక్ ఇష్యూకు రాగా.. వచ్చే వారమూ అదే తరహా సందడి నెలకొనబోతోంది. ఈ జాబితాలో విశాల్ మెగామార్ట్, మొబిక్విక్, సాయి లైఫ్ సెన్సెన్ కంపెనీలు ఉన్నాయి. ఈ మూడు ఐపీఓలు




ఒకేరోజు (డిసెంబర్ 11న) సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. మూడు కంపెనీల ఇష్యూ పరిమాణం, ధరల శ్రేణి, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం..

గురుగ్రామ్ ప్రధాన కార్యాలయంగా దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌లను నిర్వహిస్తున్న విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 11 నుంచి 13 వరకు జరగనుంది. మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.74-78గా నిర్ణయించారు. 190 షేర్లు లాట్‌గా నిర్ణయించారు. ఒక్కో లాట్‌కు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820 వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఐపీఓ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జరగనుంది. కొత్తగా షేర్లు జారీ చేయడం లేదు. అంటే మార్కెట్ నుంచి సమీకరించిన నిధులు మొత్తం వాటాదారులకే చేరనున్నాయి.

బ్యాంకులకు ఆర్బీఐ గుడ్‌న్యూస్.. రైతులకు రిలీఫ్

గురుగ్రామ్‌కు చెందిన ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్ (వన్ మొబిక్విక్ సిస్టమ్స్) ఐపీఓ డిసెంబర్ 11న ప్రారంభం కానుంది. 13న ముగియనుంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.265-279గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు 53 ఈక్విటీ షేర్లు కలిగిన లాట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం గరిష్ఠ ధర వద్ద రూ.14,787 వెచ్చించాల్సి ఉంటుంది. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. ఐపీఓ ద్వారా రూ.572 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఈ నిధులను ఫైనాన్షియల్, పేమెంట్ సర్వీసెస్ వృద్ధికి, మెషిన్ లెర్నింగ్, ఏఐ అందిపుచ్చుకోవడంతో పాటు టెక్నాలజీ మెరుగునకు వినియోగించనుంది. కొంత మొత్తం సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.

సాయి లైఫ్ సైన్సెస్

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సాయి లైఫ్‌సైన్సెస్ తొలి పబ్లిక్ ఆఫర్ సైతం డిసెంబర్ 11న ప్రారంభమై 13న ముగియనుంది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.950 కోట్ల విలువైన షేర్లను జారీ చేయనున్నారు. అలాగే 3.81 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. గరిష్ఠ ధర వద్ద మొత్తం రూ.3043 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఇష్యూలో ధరల శ్రేణిని రూ.522-రూ.549గా నిర్ణయించింది. కనీసం 27 షేర్లకు (లాట్) దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.14,823 అవసరం అవుతాయి. ఐపీఓ ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది.

# మారుతీ కార్ల ధరలు పెరగనున్నాయ్..

: దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ వాహన ధరలను పెంచనుంది. ఈమేరకు కంపెనీ ఎక్స్ఛేంజీ ఫైలింగ్ వెల్లడించింది. ఈ పెంపు కారు మోడల్, వేరియంట్ ఆధారంగా అత్యధికంగా 4శాతం వరకు ఉండొచ్చని అంచనా. "వ్యయాలను నియంత్రించి వినియోగదారులపై భారం తగ్గించడానికి కంపెనీ నిరంతరం ప్రయత్నిస్తోంది. కానీ, కొన్ని భాగాల్లో ధరల పెరుగుదలను మార్కెట్ పైకి బదలాయించక తప్పడం లేదు" అని ఫైలింగ్‌లో కంపెనీ వెల్లడించింది.



మరోవైపు ప్రధాన పోటీదారు అయిన హ్యుందాయ్ మోటార్స్ కూడా నిన్ననే కార్ల ధరల పెంపును ప్రకటించిన విషయం తెలిసిందే. జనవరి 1 నుంచి తమ వాహన మోడళ్లపై కొంత మొత్తం పెంచుతున్నట్లు వెల్లడించింది. ముడిసరుకులు, ఇతర వ్యయాలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినట్లు పేర్కొంది. ప్రస్తుతం గ్రాండ్ ఐ10 నియోస్ నుంచి అయానిక్ వరకు ఈ సంస్థ వాహనాల ధరల శ్రేణి రూ.5.92 లక్షల నుంచి రూ.46.05 లక్షల వరకు ఉంది.

మరోవైపు మహీంద్రా కూడా తన స్కార్పియో ఎన్ మోడల్‌పై వేరియంట్లను బట్టి రూ.25 వేల వరకు ధర పెంచింది. దీంతోపాటు ఎక్స్‌యూవీ 300 రేట్లను కూడా పెంచింది. నిస్సాన్, ఆడి, బీఎండబ్ల్యూ, బెంజ్ సంస్థలు కూడా ఈ బాటలోనే పయనించాయి.

# బ్యాంకులకు ఆర్బీఐ గుడ్‌న్యూస్.. రైతులకు రిలీఫ్

ముంబయి: కీలక వడ్డీరేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా ఉంచిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు మాత్రం కాస్త ఊరట కల్పించింది. బ్యాంకుల్లో నగదు లభ్యత సమస్యలను పరిష్కరించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. నగదు నిల్వల నిష్పత్తి




()ని 4.5శాతం నుంచి 4శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరుచేసేందుకు వీలు కల్పించినట్లయ్యింది.

ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష (నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ ( శుక్రవారం ప్రకటించారు. ఈసందర్భంగా సీఆర్ఆర్ ను తగ్గించినట్లు తెలిపారు. ఆర్బీఐ నిర్ణయంతో అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నిధులను బ్యాంకింగ్ వ్యవస్థలోకి పంపించినట్లవుతుందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. ఈ ప్రకటనతో స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. బ్యాంకింగ్ షేర్లు రాణిస్తుండటంతో నిఫ్టీ బ్యాంక్ సూచీ 1శాతం మేర పెరిగింది.

ఏంటీ నగదు నిల్వల నిష్పత్తి..?

ప్రతి వాణిజ్య బ్యాంకు తాను ప్రజల నుండి వసూలు చేసే డిపాజిట్లలో కొంత భాగాన్ని రిజర్వ్ బ్యాంకు వద్ద జమ చేయాలి. అలా ఆర్బీఐ వద్ద వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ చేయాల్సిన నగదునే నగదు నిల్వల నిష్పత్తిగా పరిగణిస్తారు. డిపాజిటర్ల రక్షణ కోసం ఈ చర్య తీసుకున్నారు. సీఆర్ఆర్‌ను తగ్గిస్తే మరిన్ని నిధులు బ్యాంకులకు అందుబాటులోకి వస్తాయి. దీంతో వివిధ కంపెనీలకు, వ్యక్తులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులకు అవకాశం వస్తుంది. బ్యాంకులు జమ చేసే మొత్తంపై ఆర్బీఐ ఎటువంటి వడ్డీ చెల్లించదు.

రైతులకు రుణ పరిమితి పెంపు

ఈసందర్భంగా చిన్న, సన్నకారు రైతులకు ఆర్బీఐ ఊరట కల్పించింది. అన్నదాతలకు తనఖా రహిత వ్యవసాయ రుణాల ) పరిమితిని పెంచింది. ప్రస్తుతం రైతులు ఎలాంటి తనఖా చూపించకుండా రూ.1.6లక్షల వరకు రుణం తీసుకునే వెసులుబాటు ఉండగా.. తాజాగా దాన్ని రూ. 2లక్షలకు పెంచుతున్నట్లు శక్తికాంతదాస్ వెల్లడించారు. పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ రుణపరిమితిని సవరించినట్లు పేర్కొన్నారు. దీనిపై త్వరలోనే ఆర్బీఐ సర్క్యులర్ జారీ చేయనుంది. ఈ రుణాలపై పరిమితిని చివరిసారిగా 2019లో రూ.లక్ష నుంచి రూ.1.6లక్షలకు పెంచారు.

చిన్న బ్యాంకులకూ యూపీఐ క్రెడిట్‌లైన్..

డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ఆర్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై చిన్న బ్యాంకులు కూడా యూపీఐ ద్వారా క్రెడిట్ లైన్‌ను ఆఫర్ చేసేందుకు అనుమతి కల్పించింది. యూపీఐ వినియోగాన్ని ముందస్తుగా మంజూరు చేసిన 'క్రెడిట్ లైన్'కు కూడా విస్తరిస్తున్నట్లు గతేడాది ఆర్బీఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. బ్యాంకులు ఇచ్చే క్రెడిట్ లైన్ల ద్వారా కూడా లావాదేవీలు జరపడానికి యూపీఐ ( నెట్‌వర్క్ వీలు కల్పించింది. తాజాగా చిన్న బ్యాంకులకూ ఆ అవకాశం కల్పించింది.

ఆర్బీఐ పాడ్‌కాస్ట్‌లు..

ఇక, కేంద్ర బ్యాంకు నుంచి కమ్యూనికేషన్‌ను మరింత విస్తరించేలా సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. పాడ్‌కాస్ట్‌లు ప్రారంభిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు. పారదర్శకత, సమాచారాన్ని విస్తృత మార్గాల్లో అందించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## భారత బిలియనీర్ల సంపద @ రూ.76 లక్షల కోట్లు

మహమ్మారి, యుద్ధాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల సంపద మాత్రం నానాటికీ పెరుగుతూనే ఉంది. గత పదేళ్లలో వీరి సంపద ఏకంగా 121శాతం పెరిగి 14 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఈమేరకు స్విట్జర్లాండ్ కు చెందిన అతిపెద్ద బ్యాంక్ యూబీసీ.. బిలియనీర్ల సంపదపై వార్షిక నివేదిక విడుదల చేసింది. దీనిప్రకారం.. భారత్‌లో బిలియనీర్ల ( సంఖ్య ఈ ఏడాది 185కు పెరిగింది. వీరి మొత్తం సంపద విలువ రూ.76 లక్షల కోట్ల పైమాటే..!

బంగారంపై కేంద్ర బ్యాంకుల మోజు!2015లో ప్రపంచవ్యాప్తంగా 1,757 మంది అపర కుబేరులు ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 2,682కు పెరిగింది. 2021లో అత్యధికంగా 2,686గా ఉంది. ఈ పదేళ్లలో వీరి మొత్తం సంపద (విలువ 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది.టెక్ బిలియనీర్ల సంపద శరవేగంగా పెరిగింది. 2015లో వీరి సంపద 788.9 బిలియన్ డాలర్లు ఉండగా.. ఈ ఏడాది 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఆ తర్వాత ఈ జాబితాలో పారిశ్రామికవేత్తలు ఉన్నారు.

2015-2020 మధ్య చైనా బిలియనీర్ల సంపద 887.3 బిలియన్ డాలర్ల నుంచి 2.1 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. అయితే, ఆ తర్వాత నుంచి వీరి ఆస్తి తరుగుతూ వస్తోంది. ప్రస్తుతం వీరి సంపద విలువ 1.8 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.ఈ ఏడాది కొత్తగా 268 మంది బిలియనీర్ల జాబితాలో చేరారు. వీరిలో 60శాతం మంది వ్యాపార వ్యవస్థాపకులే. ఈ ఏడాది అమెరికా కుబేరుల సంపద విలువ 27.6శాతం పెరిగి 5.8 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.2024లో చైనా, హాంకాంగ్‌లో బిలియనీర్ల సంఖ్య 588 నుంచి 501కి తగ్గింది.అదే సమయంలో భారత్‌లో బిలియనీర్ల సంఖ్య 153 నుంచి 185కు పెరిగింది. మన దేశ కుబేరుల మొత్తం సంపద ఈ ఏడాది 42.1శాతం పెరిగి 905.6 బిలియన్ డాలర్లకు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.76లక్షల కోట్లకు పైమాటే) చేరింది.

# ద్వితీయ శ్రేణి నగరాల్లో పెరిగిన ఇళ్ల ధరలు

, హైదరాబాద్: దేశ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నగరాల్లో ఇళ్ల ధరలు గణనీయంగా పెరిగినట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సేవల సంస్థ ప్రాప్‌ఈక్విటీ ఒక తాజా నివేదికలో వెల్లడించింది. దీని కోసం 30 ద్వితీయ శ్రేణి నగరాల్లోని రియల్ ఎస్టేట్ ధరలను ఈ సంస్థ పరిశీలించింది. ఈ నివేదిక ప్రకారం గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది అక్టోబరు మధ్య కాలంలో 25 ద్వితీయ శ్రేణి నగరాల్లో ఇళ్ల ధరలు 65 శాతం వరకూ పెరిగాయి. అదే సమయంలో అయిదు నగరాల్లో మాత్రం ధరలు తగ్గాయి. ఇళ్ల ధరలు బాగా పెరిగిన ద్వితీయ శ్రేణి నగరాల్లో జైపూర్ (65 శాతం), ఆగ్రా (59 శాతం), గుంటూరు (51 శాతం), మంగుళూరు (41 శాతం), చండీఘఢ్ (34 శాతం) ఉన్నాయి. అదే సమయంలో భోపాల్, మొహాలి, సోనేపట్, త్రివేండ్రమ్, మైసూర్ నగరాల్లో 26 శాతం వరకూ ధరల పతనం కనిపిస్తోంది.



ఈ నివేదిక ప్రకారం గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో ఇళ్ల ధరలు ఆకర్షణీయంగా పెరిగాయి. ఒక చదరపు అడుగు నిర్మాణ స్థలం సగటు ధర గుంటూరులో రూ.3,429 నుంచి రూ.5,169 కి పెరిగింది. అదేవిధంగా విశాఖపట్నంలో రూ.5,821 నుంచి రూ.7,519కి, విజయవాడలో రూ.3,932 నుంచి రూ.4,743కు పెరిగినట్లు వివరించింది. ఉత్తర భారతదేశంలోని నగరాలైన జైపూర్, ఆగ్రా, చండీఘఢ్, భివాడి, ఇండోర్ నగరాల్లో ఇళ్ల ధరలు 20 శాతం నుంచి 65 శాతం వరకూ పెరిగినట్లు పేర్కొంది.

ద్వితీయ శ్రేణి నగరాల్లో ఇళ్ల కొనుగోలుకు వినియోగదార్ల నుంచి ఆసక్తి ఎంతో అధికంగా ఉన్నట్లు ప్రాప్‌ఈక్విటీ సీఈఓ సమీర్ జసుజా వివరించారు. అదేవిధంగా ఆర్థిక సంస్థలు, పెట్టుబడిదార్లు ఈ నగరాల్లోని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు నిధులు అధికంగా సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు. అగ్రశ్రేణి నగరాలతో పోల్చితే స్థలం ధరలు తక్కువగా ఉండటం, మౌలిక సదుపాయాలు మెరుగుపడటం, ప్రధాన నగరాలతో రాకపోకల సదుపాయాలు అభివృద్ధి చెందటం దీనికి ప్రధాన కారణాలుగా తెలిపారు. అందుకే ఈ నగరాల్లో ప్రీమియం, లగ్జరీ ఇళ్ల నిర్మాణం కూడా అధికంగా జరుగుతున్నట్లు వెల్లడించారు.

# బంగారంపై కేంద్ర బ్యాంకుల మోజు

, హైదరాబాద్: వివిధ దేశాల్లోని కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలు పెంచుకుంటున్నాయి. దీని కోసం సాధ్యమైనంత అధికంగా బంగారం కొనుగోలు చేస్తున్నాయి. ఈ విషయంలో



ఇతర కేంద్ర బ్యాంకులతో పోలిస్తే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అగ్రస్థానంలో ఉండటం ప్రత్యేకత. తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత నెలలో కేంద్ర బ్యాంకులు రికార్డు స్థాయిలో నికరంగా 60 టన్నుల బంగారం కొనుగోలు చేసినట్లు ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) ఒక నివేదికలో వెల్లడించింది. ఈ ఏడాదిలో ఒక నెలలో ఇంత అధిక మొత్తంలో కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేయడం ఇదే తొలిసారి. కేవలం భారత రిజర్వు బ్యాంకు ఒక్కటే 27 టన్నుల బంగారం కొనుగోలు చేయడం మరొక ప్రత్యేకత. తదుపరి స్థానాల్లో టర్కీ (17 టన్నులు), పోలెండ్ (8 టన్నులు) దేశాల కేంద్ర బ్యాంకులు ఉన్నాయి. మరోపక్క గత అయిదు నెలలుగా బంగారాన్ని విక్రయిస్తూ వచ్చిన కజకస్థాన్ నేషనల్ బ్యాంకు గత నెలలో నికర కొనుగోళ్లు నమోదు చేసింది.

కేంద్ర బ్యాంకులు ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 694 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. ఆర్బీఐ ఒక్కటే 77 టన్నులు సొంతం చేసుకోవడం విశేషం. టర్కీ 72 టన్నులు, పోలెండ్ 69 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి.

బంగారాన్ని కేంద్ర బ్యాంకులు అధికంగా కొనుగోలు చేయడం 2022లో కనిపించింది. అప్పట్లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి దిగడం దీనికి ప్రధాన కారణం. కానీ ఆ తర్వాత కొద్దికాలానికి బంగారం కొనుగోళ్లు మందగించాయి. ఈ ఏడాదిలో మరీ క్షీణించాయి. కానీ అనూహ్యంగా అక్టోబరు నెలలో పరిస్థితి మారింది. బంగారం కొనుగోళ్లకు కేంద్ర బ్యాంకులు ముందుకు వచ్చాయి. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను పరిగణనలోకి తీసుకొని రిస్కును తగ్గించుకునే ఉద్దేశంతో కేంద్ర బ్యాంకులు వ్యూహాత్మకంగా బంగారం నిల్వలు పెంచుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2650 డాలర్ల దరిదాపుల్లో ఉంది. వచ్చే ఏడాదిలో ఇది 3000 డాలర్లకు పెరిగే అవకాశం ఉందనే అంచనాలున్నాయి. వినియోగదార్ల నుంచి ఉన్న డిమాండుకు తోడు కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తున్నందున ధర తగ్గకపోవచ్చని అంచనా. వచ్చే ఏడాది జూన్, జులైకి ఔన్సు ధర 3000 డాలర్లకు చేరుతుందని ఆర్థిక సేవల సంస్థ 'సిటీ' ఇటీవలి నివేదికలో పేర్కొంది.

# ఇవీ కుంగుబాటు లక్షణాలే..

ఎప్పుడో అప్పుడు ఆందోళన, దిగులు పడటం మామూలే. కానీ ఇలాంటి భావనలు వారాల కొద్దీ విడవకుండా వేధిస్తుంటే కుంగుబాటు (డిప్రెషన్) కావొచ్చని అనుమానించాలి. ఇది మానసిక సమస్యే అయినా శరీరం మీదా ప్రభావం చూపుతుంది. గుండె, కిడ్నీలు, నాడులు, రోగనిరోధక వ్యవస్థ.. ఇలా అన్నింటినీ విపరీతంగా ప్రభావితం చేయొచ్చు. ఇవి



వివిధ లక్షణాల రూపంలోనూ కనిపిస్తుంటాయి.

నిద్ర సమస్యలు

మనసు ప్రశాంతంగా ఉండకపోవటం వల్ల కుంగుబాటు బాధితుల్లో చాలామంది రాత్రిపూట సరిగా నిద్ర పట్టక సతమతమవుతుంటారు. అయితే కొందరు మరీ ఎక్కువగా నిద్రపోతుండొచ్చు కూడా.

కండరాలు, కీళ్ల నొప్పులు

దీర్ఘకాలంగా నొప్పులతో బాధపడేవారికి కుంగుబాటు ముప్పు ఎక్కువ. అలాగే కుంగుబాటు మూలంగానూ కండరాలు, కీళ్ల నొప్పులు బయలుదేరొచ్చు. ఎందుకంటే ఇవి రెండూ మెదడులోని ఒకేరకం సమాచార వాహకాలతో ముడిపడి ఉంటాయి. కుంగుబాటు గలవారికి తరచూ నొప్పులు వేధించే ముప్పు మూడు రెట్లు ఎక్కువ. వీరికి వెన్నునొప్పి వచ్చే అవకాశం నాలుగు రెట్లు అధికంగా ఉంటుంది.

తలనొప్పి

తీవ్ర కుంగుబాటు గలవారికి పార్శ్వనొప్పి వచ్చే అవకాశం మూడు రెట్లు ఎక్కువని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే పార్శ్వనొప్పి గలవారికి కుంగుబాటు ముప్పు ఐదు రెట్లు అధికం. డిప్రెషన్ మూలంగా కండరాలు బిగుసుకుపోతుంటాయి. ముఖ్యంగా మెడ, భుజం కండరాలు బిగుసుకోవటం వల్ల తలనొప్పి తలెత్తుతుంది. మెదడులో సెరటోనిన్, డొపమిన్, నార్ఎపినెఫ్రిన్ వంటి నాడీ సమాచార వాహక రసాయనాల మోతాదులు అస్తవ్యస్తం కావటం వల్ల మూడ్ కూడా మారుతుంది. నొప్పి భావన తీవ్రమవుతుంది. ఇదీ తలనొప్పికి దారితీయొచ్చు. ఒత్తిడిని నియంత్రించే హార్మోన్ల మార్పులు.. కుంగుబాటు కారణంగా మారిపోయే జీవనశైలి.. కొన్నిరకాల కుంగుబాటు మందులతోనూ తలనొప్పి రావొచ్చు.

వ్యాయామంతో కళ్లెం

క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం ద్వారా కుంగుబాటు లక్షణాలు తగ్గుముఖం పట్టేలా చూసుకోవచ్చు. వ్యాయామంతో మెదడులో హాయి భావన కలిగించే రసాయనాలు విడుదలవుతాయి. నొప్పిని సహించే సామర్థ్యమూ పెరుగుతుంది. కుంగుబాటు మూలంగా కొన్నిసార్లు వ్యాయామం చేయటానికి తగినంత ఉత్సాహం ఉండకపోవచ్చు. అయినా గానీ ప్రయత్నించటం మంచిది. ఇది నిస్సత్తువ తగ్గటానికి, నిద్ర బాగా పట్టటానికీ తోడ్పడుతుందని గుర్తుంచుకోవాలి.

ోయే అవకాశమూ ఉంది.

ఛాతీనొప్పి

గుండె, ఊపిరితిత్తులు, పొట్ట సమస్యల్లో ఛాతీ నొప్పి రావటం చూస్తుంటాం. కొన్నిసార్లు ఇది కుంగుబాటు లక్షణమూ కావొచ్చు. కుంగుబాటుతో గుండె జబ్బు ముప్పూ పెరుగుతుంది. అంతేకాదు.. గుండెపోటు బారినపడ్డవారు కుంగుబాటులోకి జారి పోయే అవకాశమూ ఉంది.

నిస్సత్తువ, అలసట

రాత్రిపూట కంటి నిండా నిద్రపోయినా కూడా అదేపనిగా అలసట, నిస్సత్తువకు గురవుతుంటే తప్పకుండా అనుమానించాల్సిందే. అలసటతో రోజువారీ పనులు చేసుకోవటమూ కష్టమైపోతుంటే కుంగుబాటు కారణం కావొచ్చు. డిప్రెషన్, నిస్సత్తువ రెండూ ఒకదాంతో మరోటి ముడిపడి ఉంటాయి. ఒకటి తీవ్రమైతే మరోటీ తీవ్రమవుతుంది.

జీర్ణ సమస్యలు

మన మెదడు, జీర్ణకోశ వ్యవస్థలు రెండూ అనుసంధానమై ఉంటాయి. అందుకేనేమో ఒత్తిడికి గురైనప్పుడు, విచారం కలిగినప్పుడు చాలామందికి కడుపునొప్పి, వికారం తలెత్తుతుంటాయి. మరోవైపు కుంగుబాటు మూలంగానూ తిన్నది జీర్ణం కాకపోవటం, వికారం, విరేచనాలు, మలబద్ధకం వంటివి వేధిస్తుంటాయి

ఆకలి తగ్గటం, బరువు పెరగటం

కుంగుబాటు గలవారిలో కొందరిలో ఆకలి తగ్గుతుంది. దీంతో ఏదీ తినాలనిపించదు. ఫలితంగా బరువూ తగ్గుతారు. బలహీనమవుతారు. అయితే కొందరు అదేపనిగా ఏదో ఒకటి నోట్లో వేసుకొని నములుతుంటారు. ఏం తిన్నా ఆకలి తీరదు. అందువల్ల బరువూ పెరుగుతుంది.

# పొగాకుతో మధుమేహం



టైప్2 మధుమేహాన్ని బద్ధకం, పిండి పదార్థాలు ఎక్కువగా తినటంతో ముడిపడిందనే భావిస్తుంటాం. పొగాకు, పొగాకు ఉత్పత్తులూ దీనికి దోహదం చేస్తున్నట్టు తాజాగా బయటపడింది. తల్లి కడుపులో ఉండగా పొగాకు ప్రభావానికి గురైనవారికి.. బాల్యంలో లేదా యుక్తవయసులో సిగరెట్లు తాగటం మొదలెట్టిన వారికి పెద్దయ్యాక మధుమేహం వచ్చే అవకాశమున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధుమేహం వచ్చే జన్యు స్వభావం గలవారికి దీని ముప్పు మరింత స్పష్టంగా ఉంటుండటం గమనార్హం. నిజానికి పెద్దవారిలో పొగాకు ప్రభావానికీ మధుమేహానికీ సంబంధం ఉంటున్నట్టు ఇంతకుముందే వెల్లడైంది. సిగరెట్లు తాగేవారికి మధుమేహం ముప్పు 30-40% వరకూ ఎక్కువని తేలింది. అయితే చిన్న వయసులో పొగాకు ప్రభావం గురించి స్పష్టంగా తెలియదు. దీన్ని దృష్టిలో పెట్టుకునే చైనాకు చెందిన షాంఘై జియావో టాంగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు అధ్యయనం నిర్వహించారు. బ్రిటన్ బయోబ్యాంకులో ఉన్న 4.76 లక్షల మంది ఆరోగ్య సమాచారాన్ని సేకరించి.. పుట్టటానికి ముందు పొగాకు ప్రభావాన్ని పరిశీలించారు.

అలాగే బాల్యంలో, యుక్తవయసులో సిగరెట్లు కాల్చటం ఆరంభించినవారి సమాచారాన్నీ విశ్లేషించారు. మధుమేహానికి కారణమయ్యే జన్యు స్వభావాన్నీ పరిగణనలోకి తీసుకున్నారు. పుట్టకముందు పొగాకు ప్రభావానికి గురైతే టైప్ 2 మధుమేహం వచ్చే అవకాశం 22% ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తించారు. పొగతాగే అలవాటు లేనివారితో పోలిస్తే యుక్తవయసులో సిగరెట్లు కాల్చటం మొదలెట్టినవారికి 57% ముప్పు అధికంగా ఉంటున్నట్టూ తేల్చారు. జన్యు స్వభావం కూడా ఉన్నవారిలోనైతే ఇది గణనీయంగా పెరగటం గమనార్హం. జన్యు స్వభావం ఉండి, పుట్టకముందు పొగాకు ప్రభావానికి గురైనవారికి మధుమేహం ముప్పు 330% ఎక్కువగా ఉంటోంది. బాల్యంలో పొగ అలవాటు ఆరంభించినవారికైతే 639%, యుక్తవయసులో మొదలెడితే 427% ముప్పు అధికంగా పొంచి ఉండటం ఆందోళనకరం. అయితే దీన్ని తగ్గించుకునే మార్గం లేకపోలేదని పరిశోధకులు భరోసా ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించినవారిలో మధుమేహం ముప్పు గణనీయంగా తగ్గుతోందనీ వివరిస్తున్నారు.

# ఎముక పటుత్వానికీ మలేరియా మందు

ఏయే ఔషధ మూలకాలు ఎలాంటి జబ్బులను నయం చేస్తాయి? ఇప్పుడున్న మందులను ఇతర జబ్బుల చికిత్సకు వాడుకోవచ్చా? ఇలాంటి విషయాలను శోధించటానికి శాస్త్రవేత్తలు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. ఇప్పుడు వీరికి కృత్రిమ మేధ (ఏఐ) కూడా ఎంతగానో ఉపయోగపడుతోంది. తాజాగా బయటపడ్డ విషయమే దీనికి నిదర్శనం. మలేరియాను నయం చేసే డైహైడ్రోఆర్టెమిసినిన్ (డీహెచ్ఏ) మందు ఎముకలు గుల్లబారటాన్నీ తగ్గించగలదని తేలింది మరి. మన ఎముకలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. కొన్ని కణాలు కొత్త ఎముక ఏర్పడేలా, వృద్ధి చెందేలా చేస్తుంటాయి (ఆస్టియోబ్లాస్ట్స్). మరికొన్ని కణాలేమో ఎముకను విచ్ఛిన్నం చేస్తుంటాయి (ఆస్టియోక్లాస్ట్స్). ఆరోగ్యవంతుల్లో ఈ ప్రక్రియ సమతులంగా కొనసాగుతూ వస్తుంది. కానీ విచ్ఛిన్నం చేసే కణాలు అతిగా పనిచేస్తే ఎముక క్షీణిస్తుంది, గుల్లబారుతుంది. ఈ సమస్యను ఎక్కువగా వయసు మీరినవారిలో గమనిస్తుంటాం.



ఇలాంటివారికి ప్రస్తుతం ప్రధానంగా ఎముక క్షీణతకు కారణమయ్యే కణాల పనితీరును తగ్గించే మందులతో చికిత్స చేస్తున్నారు. అయితే ఎముకలు గుల్లబారినవారిలో కొత్త ఎముకను పుట్టించే మూలకణాలు కొవ్వును సృష్టించే కణాలుగా మారుతుండటం గమనార్హం. దీన్ని మార్చగలిగితే కొత్త చికిత్సలకు వీలవుతుంది కదా. ఇదే శాస్త్రవేత్తలను ఆలోచింపజేసింది. జబ్బుతో ముడిపడిన జన్యు వ్యక్తీకరణను చిన్న మూలక ఔషధాలతో ఎలా మార్చొచ్చో అనేది అంచనా వేయటానికి డీప్ లెర్నింగ్ ఆల్గారిథమ్‌ను సృష్టించారు. దీని సాయంతోనే డీహెచ్ఏ సామర్థ్యాన్ని గుర్తించారు. ఎలుకల్లో ఎముక క్షీణించేలా చేసి ఈ మందును ఇచ్చి పరిశీలించారు. ఆరు వారాల్లోనే వీటి తుంటి ఎముకలో ఎముక క్షీణత తగ్గినట్టు, దాదాపుగా మునుపటి స్థితికి చేరుకున్నట్టు గుర్తించారు. డీహెచ్ఏతో కూడిన నానోపార్టికల్స్‌ను ఇంజెక్షన్ రూపంలో ఇస్తే మరింత సమర్థంగా పనిచేస్తున్నట్టూ కనుగొన్నారు. ఎలాంటి దుష్ప్రభావాలు కనిపించకపోవటం విశేషం.

# క్షయను పోషించొద్దు



%అసలే క్షయ. ఆపై పోషణ లోపం (మాల్‌న్యూట్రిషన్). రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. పోషణ లోపంతో క్షయ ముప్పు, తీవ్రత పెరుగుతాయి. మరో వైపు క్షయ పోషణ లోపానికీ దారితీస్తుంది. దీంతో జబ్బు నయం కావటం ఆలస్యమవుతుంది. మరణాల ముప్పూ పెరుగుతుంది. అంటే ఒకరకంగా మన పోషణ లోపమే క్షయను బలోపేతం చేస్తోందన్న మాట. దీన్ని అరికట్టటం మనందరి విధి. క్షయ నివారణలోనే కాదు.. చికిత్సలోనూ పోషకాహారానికి అత్యంత ప్రాధాన్యముందనే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదు. వీలైనంత త్వరగా క్షయను పూర్తిగా కట్టడి చేయాలని మనదేశం నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకోవటానికిది తప్పనిసరి.

ఎందుకొస్తుందో తెలుసు. సమర్థమైన చికిత్సా అందుబాటులో ఉంది. నిర్ధరణ దగ్గరి నుంచి మందుల వరకూ అన్నీ ఉచితమే. అయినా క్షయ నివారణ గానీ అదుపు గానీ ఇప్పటికీ సాధ్యం కావటం లేదు. దీని బారినపడుతున్నవారి సంఖ్య అంతగా తగ్గకపోవటమే దీనికి నిదర్శనం. ఇది ఒకరకంగా మానవ వైఫల్యమే. ప్రపంచవ్యాప్తంగా ఏటా 28 లక్షల మంది క్షయ బారిన పడుతుండగా.. వీరిలో దాదాపు 10 లక్షల మంది మనదేశానికి చెందినవారే! దీని మూలంగా ఏటా 5 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. ఆలస్యంగా జబ్బును గుర్తించటం, జబ్బు నిర్ధరణ అయినా సరిగా మందులు వాడకపోవటం, మొండి రకం క్షయలో మందులు కూడా అంత బాగా పనిచేయకపోవటం వంటి అంశాలెన్నో దీనికి కారణమవుతున్నాయి. వీటికి తోడు పోషణలేమి.. ఇది తినకూడదు, అది తినకూడదనే అపోహలు.. పథ్యాలూ తక్కువేమీ కాదు. క్షయ బాధితులు మంచి పోషకాహారం తింటే మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. త్వరగా తగినంత బరువు పెరుగుతారు. మందులు సమర్థంగా పనిచేస్తాయి. క్షయ కారక బ్యాక్టీరియా చాలా వేగంగా నిర్వీర్యమవుతుంది. అధ్యయనాలూ ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నాయి. మంచి పోషకాహారం తీసుకునేవారికి క్షయ ముప్పు గణనీయంగా తగ్గటమే కాకుండా.. క్షయతో బాధపడేవారిలోనూ తొలి రెండు నెలల్లో బరువు పెరిగితే మరణించే ముప్పు 60 శాతం వరకూ తగ్గుతున్నట్టు తేలటం విశేషం. కాబట్టి క్షయ విషయంలో పోషణలేమి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టటం మంచిది.


ఎంటీ సంబంధం?

శరీరానికి తగినంత పోషణ లభించకపోతే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గుతుంది. హానికారక క్రిములను నిలువరించే యాంటీబాడీలు అంతగా ఉత్పత్తి కావు. టి కణాలతో ముడిపడిన రోగనిరోధకతా క్షీణిస్తుంది. దీంతో చిన్న చిన్న ఇన్‌ఫెక్షన్లు తగ్గాలన్నా చాలా సమయం పడుతుంది. ఇక క్షయ గురించి చెప్పేదేముంది? మనదేశంలో కొత్తగా క్షయ బారినపడుతున్నవారిలో 55% మంది పోషణలేమి గలవారే కావటం గమనార్హం. నిజానికి క్షయ కారక మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ సోకినా అందరికీ జబ్బు రావాలనేమీ లేదు. మన రోగనిరోధక శక్తి దాన్ని అణచి వేయటానికే ప్రయత్నిస్తుంది. కానీ పోషణలేమి గలవారిలో ఈ రక్షణ కొరవడుతుంది. దీంతో త్వరగా క్షయ వచ్చే ప్రమాదముంది. క్షయ బారినపడ్డవారిలోనూ సమర్థమైన చికిత్స తీసుకుంటున్నా పోషణలేమి పెద్ద ప్రమాదంగా పరిణమిస్తోంది. ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ) తక్కువ గల క్షయ బాధితుల్లో మరణాల శాతం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటోంది. సాధారణంగా మందులు ఆరంభించిన 15 రోజుల్లోనే క్షయ కారక బ్యాక్టీరియా ఇతరులకు వ్యాపించని స్థితికి చేరుకుంటుంది. ఆరు వారాల్లో కళ్లెలోనూ క్రిములు కనిపించవు. కానీ పోషణలేమి గలవారిలో ఇవి ఆలస్యమవుతాయి. కళ్లెలో క్రిములు కనుమరుగు కావటానికీ 10-12 వారాలు పట్టొచ్చు. అంటే వీరి ద్వారా ఎక్కువమందికి క్షయ వ్యాపించే ప్రమాదముందన్నమాట. పిల్లల విషయంలోనూ- పుట్టినప్పుడు 2.5 కిలోల కన్నా తక్కువ బరువు గల పిల్లలకు క్షయ ముప్పు ఎక్కువ. వీరికి బీసీజీ టీకా కూడా అంతగా రక్షణ కల్పించటం లేదు. తక్కువ బరువు గల ఏడాదిలోపు వయసు పిల్లల్లో 22.5% మంది, పెద్దపిల్లల్లో 6-8% మంది క్షయ బారినపడుతున్నారని అంచనా. అమ్మాయిలకు యుక్తవయసులో మంచి పోషకాహారం ఇస్తే పెద్దయ్యాక వారికి పుట్టే పిల్లలూ మంచి బరువుతో పుడతారు.

# మెదడు.. అద్భుత ఫిల్టర్

మన మెదడు అద్భుతమైంది. రణగొణధ్వనులతో కూడిన వాతావరణంలో ఇతరులతో మాట్లాడుతున్నప్పుడూ ఏది ముఖ్యమో, ఏది కాదో నిర్ణయించుకునేలా చేస్తుంది. బ్రౌన్ యూనివర్సిటీకి చెందిన కార్నే ఇన్‌స్టిట్యూట్ ఫర్ బ్రెయిన్ సైన్స్ పరిశోధకుల అధ్యయనంలో ఇదే విషయం వెల్లడైంది. ఏకాగ్రత కుదరకపోవటమంటే విషయగ్రహణ లేకపోవటం కాదని, నిజానికిది మెదడు సూక్ష్మగ్రాహ్యతకు రుజువని సూచిస్తోంది.

ఏదో హోటల్‌లో కూర్చుంటాం. ఒకపక్క పాత్రల చప్పుడు, వెయిటర్ల కేకలు. మరోపక్క చుట్టుపక్కల కూర్చున్నవారూ బిగ్గరగా మాట్లాడుకుంటుంటారు. అయినా కూడా మనం ఎదుటివారితో బాగానే మాట్లాడుతుంటాం. వాళ్లు చెప్పేది వింటూనే ఉంటాం, అర్థం చేసుకుంటాం. ఇదెలా సాధ్యం? దేన్ని గ్రహించాలో, దేన్ని వదిలేయాలో ఎలా నిర్ణయించుకుంటాం? దీనికి కారణం గజిబిజి వాతావరణంలోనూ ఏకాగ్రతగా ఉంచే మెదడు యంత్రాంగమేనని పరిశోధకులు గుర్తించారు. దీని మూలంగానే మనం అవసరమైన విషయాన్ని గ్రహించటాన్ని, అవసరంలేని అంశాలను వదిలేయటాన్ని వేరు చేయగలుగుతున్నామని



నిరూపించారు. అవసరాలకు అనుగుణంగా మారగలిగే ఇలాంటి విషయగ్రహణ సామర్థ్యాలను, అలాగే వీటికి గల పరిమితులను అర్థం చేసుకోవటానికి తాజా

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy